తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 11.06.2025 | సంపుటి : 11 సంచిక : 323 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV



## హైకోర్టులో హరీశ్‌కు ఊరట

### ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.

మిగతా 2లో..



## నేడు కాళేశ్వరం విచారణ కమిషన్ ముందుకు కేసీఆర్

హైదరాబాద్(జనంసాక్షి):కాళేశ్వరం కమిషన్ విచారణల క్లైమాక్స్‌కు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి

మిగతా 2లో..

# ఇంకా తేలని శాఖల కూర్పు



## ఢిల్లీలోనే సీఎం రేవంత్ మకాం..

- మంత్రులకు శాఖల కేటాయింపుపై కసరత్తు
- మరికొందరి శాఖల మార్పుపైనా చర్చ

### కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో ముఖ్యమంత్రి మంతనాలు
### అధిష్టానం నుంచి పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి ఉత్తమ్

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు

మిగతా 2లో..



# మోడీ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## కాంగ్రెస్ పెద్దల దిశానిర్దేశం



- కర్నాటక, తెలంగాణ ముఖ్య నేతలతో ఖర్గే, రాహుల్ భేటీ
- భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘ సమాలోచనలు
- కులగణన విషయంలోనూ హైకమాండ్ కీలక సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 10 (జనంసాక్షి) : అచ్చేదిన్ పేరిట కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కారు ప్రజలను నిలువునా మోసగించిందని కాంగ్రెస్ హైకమాండ్ విమర్శించింది. అనేక అంశాల్లో మోడీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, ప్రజాసంక్షేమమూ పక్కదారి పట్టించిందని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో మోడీ 11 ఏళ్ల పాలనా వైఫల్యాలను క్షేత్రస్థాయిలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులను ఆదేశించింది. ఢిల్లీలో పలు అంశాలపై హైకమాండ్‌తో భేటీకి వెళ్లిన తెలంగాణ, కర్నాటక ముఖ్య నేతలకు ఖర్గే, రాహుల్ గాంధీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఆయా రాష్ట్రాల్లో చేపట్టాల్సిన కార్యకలాపాలు, ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలపై, కులగణనపైనా పలు సూచనలు చేశారు. ముఖ్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం గత దశాబ్దకాలంలో అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ఆ దిశగా పార్టీ క్యాడర్ మొత్తం ప్రజలకు దగ్గరగా పనిచేయాలని అధిష్టానం సూచించింది. పదకొండేళ్లలో దేశ ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ, సామాజిక వ్యవస్థను దెబ్బతీశారని ఖర్గే ఆరోపించారు. రాజ్యాంగంలోని ప్రతి పేజీలో నియంతృత్వ సిరాను మాత్రమే పూసిందన్నారు. 'దేశంలోని అన్ని రాజ్యాంగబద్ధమైన సంస్థలను బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు బలహీనపరిచి, వాటి స్వయంప్రతిపత్తిపై దాడి చేశాయి. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వెళ్లి ప్రభుత్వాలను కూల్చేసిన పార్టీ బీజేపీ. గత 11 ఏళ్లలో రాష్ట్రాల హక్కులను కాషాయ పార్టీ విస్మరించింది. సమాఖ్య నిర్మాణం బలహీనపడింది. ద్వేషం, బెదిరింపులు, భయానక వాతావరణాన్ని వ్యాప్తి చేయడానికి నిరంతరం ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటిని తిప్పికొట్టాలి' అని ఖర్గే పిలుపునిచ్చారు. గత 11 ఏళ్లలో దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, మైనార్టీలు, బలహీన

మిగతా 2లో..



## జాతీయ భద్రతా సలహా బోర్డు సభ్యుడిగా సతీశ్‌రెడ్డి నియామకం

రెండేళ్లపాటు ఎన్ఎస్ఏబీ సభ్యుడిగా కొనసాగనున్న డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్

వార్త 2లో

# సినీ సిటీకి హైదరాబాద్‌ను రాజధానిగా తీర్చిదిద్దాలి

- డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయండి
- 14న గద్దర్ సినిమా అవార్డులు అంగరంగ వైభవంగా నిర్వహించాలి
- సినిమా రంగ సమగ్ర అభివృద్ధి సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్(జనంసాక్షి):సినిమా సిటీకి హైదరాబాద్ నగరాన్ని రాజధానిగా మార్చేందుకు అవసరమైన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రుల సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క సమాచార శాఖ కమిషనర్, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. మంత్రులు, సబ్ కమిటీ సభ్యులైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. హైదరాబాదును సినిమా సిటీగా అభివృద్ధి చేసి, దేశ, విదేశాల నుంచి సినిమా రంగ ప్రముఖులను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సినిమా షూటింగ్ చేయాలంటే పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ, మున్సిపల్ శాఖ వంటి వివిధ శాఖల నుంచి విడివిడిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంది, ఫలితంగా సినీ పరిశ్రమ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు, ఈ సమస్యను పరిష్కరించాలని పెట్టాలని సబ్ కమిటీ నిర్ణయించింది. వివిధ శాఖల నుంచి

మిగతా 2లో..



# బయోసైన్స్, కృత్రిమమేధ రంగాలకు తెలంగాణ అనుకూలం

## రూ.2,125 కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చిన షైవా

### ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
### ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు : ఐటి మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ- శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ. 2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ. 3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు




అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని..

మిగతా 2లో..

# డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ప్రక్రియను వెంటనే చేపట్టాలి

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసిన మల్లికార్జున ఖర్గే



న్యూఢిల్లీ(జనంసాక్షి): లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగా ఉంటడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం లేఖ రాశారు. ఆలస్యం చేయకుండా వెంటనే ఈ పదవికి ఎన్నిక ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. 'లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని ఖాళీగా ఉండటం ప్రజాస్వామ్య సూత్రాలను విరుద్ధం. అలాగే రాజ్యాంగంలోని నిబంధనలను కూడా ఉల్లంఘించినట్లు అవుతుంది. మొదటి నుంచి 16వ వరకు అన్ని లోక్ సభల్లో డిప్యూటీ స్పీకర్ ఉన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 93 ప్రకారం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక తప్పనిసరి. స్పీకర్ తర్వాత

మిగతా 2లో..



## తెలంగాణలో భారీ వర్షాలు

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్(జనంసాక్షి): ద్రోణుల ప్రభావంతో తెలంగాణలో మూడ్రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇవాళ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, మెదక్, వరంగల్, హైదరాబాద్, రంగారెడ్డితో పాటు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. బుధవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గురువారం

మిగతా 2లో..

# ఉగ్రవాదంపై పాక్ వైఖరిని విదేశాల్లో ఎండగట్టాం

### అఖిలపక్ష పార్లమెంటరీ బృందాల విదేశీ పర్యటన పూర్తి • ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ

హైదరాబాద్(జనంసాక్షి): 'ఆపరేషన్ సిందూర్ ', ఉగ్రవాద నిర్మూలనపై భారత వైఖరిని వివిధ దేశాలకు వివరించి వచ్చిన అఖిలపక్ష పార్లమెంటరీ బృందాల ప్రతినిధులతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. దిల్లీలోని ప్రధాని అధికార నివాసంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు తమ పర్యటన విశేషాలను ప్రధానికి వివరించారు. భాజపా ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, బైజయంత్ పాండా, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, డీఎంకే ఎంపీ కనిమొళి, శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే, జేడీ(యూ) ఎంపీ సంజయ్ కుమార్ ఝా, ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే నేతృత్వంలోని అఖిలపక్ష పార్లమెంటరీ బృందాలు ఆయా దేశాల్లో పర్యటించి పాకిస్థాన్ తీరును ఎండగట్టిన విషయం తెలిసిందే.



ఇదిలా ఉండగా.. భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఇప్పటికే ప్రతినిధులను కలిశారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం వైఖరిని తెలియజేయడంలో వారి ప్రయత్నాలను ప్రధాని ప్రశంసించారు.



అఫ్గాన్ నుంచి యూఎస్ దళాలు

## వైదొలగడం వల్లే ఉగ్రవాదం వ్యాప్తి

అమెరికా పర్యటనలో పాకిస్థాన్ ఆరోపణలు

వార్త 9లో



## భారత్ జనాభా.. @146 కోట్లు

### తగ్గుతున్న సంతానోత్పత్తి ఐరాస వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఈ ఏడాది కూడా జనాభాపరంగా ప్రపంచంలోనే నంబర్ 1 స్థానంలో భారత్ కొనసాగుతోంది ఐరాస అనుబంధ సంస్థ ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ పేర్కొంది. ఈ ఏడాది చివరికల్లా జనాభా 146 కోట్లకు చేరుకుంటుదని అంచనా వేసింది. స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ పేరుతో విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు తెలిపింది. అయితే

మిగతా 2లో..

# ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ ప్రణాళికలు

### ఏర్పాట్లు షురూ!



హైదరాబాద్(జనంసాక్షి):అమెరికా ఇరాన్ అణుఒప్పందంపై చర్చించేందుకు మరోసారి సమావేశం కాబోతున్న తరుణంలో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమవ తున్నట్లు తెలుస్తోంది. కీలక ప్రదేశాలకు ఆయుధాల తరలింపు పనులు చురుగ్గా సాగుతున్నట్లు సమాచారం. ఈ మేరకు అక్కడి మీడియాలో ప్రచారం జరుగుతోంది. గత ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా విదేశీ వ్యవహారాల నిపుణులు మేరీల్యాండ్‌లోని క్యాంప్ డేవిడ్ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఇరాన్ అంశంలో అమెరికా వ్యూహం గురించి

మిగతా 2లో..

# అమెరికా అంతటా విస్తరిస్తున్న ఆందోళనలు



### లాస్‌ఏంజెలెస్‌లో మొదలై మిగతా ప్రాంతాలకు 'యాంటీ ఐస్' నిరసనలు

హైదరాబాద్(జనంసాక్షి):అమెరికాలో ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ అధికారుల చర్యలకు వ్యతిరేకంగా లాస్ ఏంజెలెస్‌లో మొదలైన ఆందోళనలు మెల్లగా

## జాతీయ భద్రతా సలహా బోర్డు సభ్యుడిగా సతీశ్‌రెడ్డి నియామకం

న్యూఢిల్లీ(జనంసాక్షి):

జాతీయ భద్రతా సలహా బో ర్డు(ఎన్‌ఎస్‌ఏబీ) సభ్యుడిగా డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి నియమితులయ్యారు. నేటి నుంచి రెండేళ్లపాటు ఆయన ఎన్‌ఎస్‌ఏబీ సభ్యుడిగా కొనసాగనున్నారు.'రా' చీఫ్ అలక్ జోషి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఈ జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేసింది. ప్రధాని నేతృత్వంలో ఉన్న జాతీయ భద్రతా కౌన్సిల్‌కి ఈ బోర్డు సూచనలు చేయనుంది. బోర్డులో ఏడుగురు సభ్యులకు ఆరుగురిని ఇప్పటికే నియమించింది. వారిలో మాజీ వెస్ట్రన్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, ఆర్మీ సథరన్ మాజీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మోంటీ ఖన్నా, విశ్రాంత ఐపీఎస్ అధికారులు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్‌సింగ్, మాజీ విదేశాంగ శాఖ అధికారి బి. వెంకటేశ్ వర్మ ఉన్నారు. తాజాగా రక్షణ రంగ నిపుణుడు సతీశ్‌రెడ్డికి బోర్డులో చోటు కల్పించారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుడిగా కూడా ఉన్నారు.

## తెలంగాణలో భారీ వర్షాలు..

ఉమ్మడి మహబూబ్ నగర్‌తో పాటు వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

## డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ప్రక్రియను వెంటనే చేపట్టాలి

లోక్‌సభలో రెండో అత్యున్నత స్థానం డిప్యూటీ స్పీకర్?దే. కొత్తగా ఏర్పడిన లోక్‌సభ రెండో లేదా మూడో సమావేశంలో డిప్యూటీ స్పీకర్?ను ఎన్నుకోవడం జరుగుతుంది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నుంచి డిప్యూటీ స్పీకర్‌ను నియమించడం సంప్రదాయం' అని లేఖలో ఖర్గే పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో వరుసగా రెండు పర్యాయాలు ఈ పదవి ఖాళీగా ఉండటం ఇదే మొదటిసారి మల్లికార్జున ఖర్గే అన్నారు. 17వ లోక్‌సభలో ఈ పదవికి ఎన్నిక జరగలేదని, ప్రస్తుతం కొనసాగుతున్న 18వ ?సభలోనూ ఇదే కొనసాగుతోందని పేర్కొన్నారు. ముందుగా చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని సభ సంప్రదాయాలకు, మన పార్లమెంట్ ప్రజాస్వామ్య సూత్రాలను అనుగుణంగా వెంటనే లోక్?సభ డిప్యూటీ స్పీకర్?ను ఎన్నిక ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

## కొనసాగుతున్న దాడులు

### ఉక్రెయిన్‌పై మరోసారి 315 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా



**కీవ్(జనంసాక్షి):** ఉక్రెయిన్‌పై రష్యా వరుస డ్రోన్ దాడులతో విరుచుకుపడుతోంది. ఇన్నాళ్లలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయిలో భీకర దాడులు చేస్తోంది. రాత్రి వేళ ఉక్రెయిన్‌పై 315 షాహెద్ డ్రోన్లను ప్రయోగించింది. ఈ దాడుల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. 34 మంది తీవ్రంగా గాయపడినట్లు కీవ్ వాయుసేనను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.315 డ్రోన్‌లతో పాటు ఉత్తర కొరియాకు చెందిన కేఎన్‌-23 బాలిస్టిక్ క్షిపణులు, ఐదు ఇస్కాండర్‌-కె క్రూయిజ్‌లను ప్రయోగించింది. ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్‌ను లక్ష్యంగా చేసుకొని దాడులు నిర్వహించింది. 213 డ్రోన్లు, ఏడు క్షిపణులను నేల కూల్చినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం వెల్లడించింది. రాడార్స్ నుంచి 64 డ్రోన్లు అదృశ్యం అయినట్లు మీడియా పేర్కొంది. రష్యా దాడులతో దక్షిణ నగరంలో ఉన్న ప్రసూతి ఆస్పత్రి, వైద్య పరికరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.కాగా.. 479 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా.. మరోసారి భీకర దాడులు నిర్వహించింది. ఇటీవల జరిగిన దాడిలో 20 క్షిపణులను ప్రయోగించిందని.. మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లో ప్రదేశాలను ఇవి లక్ష్యంగా చేసుకొన్నట్లు కీవ్ వాయుసేన వెల్లడించింది. మాస్కో ప్రయోగించిన వాటిల్లో 277 డ్రోన్లు, 19 క్షిపణులను మార్గమధ్యలోనే తమ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు కూల్చేసినట్లు ఉక్రెయిన్ పేర్కొంది. మొత్తంలో కేవలం 10 డ్రోన్లు లేదా క్షిపణులు మాత్రమే లక్ష్యాలను తాకినట్లు వెల్లడించింది.

## 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

### కేంద్రమంత్రికిషన్ రెడ్డి

**విజయవాడ(జనంసాక్షి):** మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళు తున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు.

## ఇంకా తేలని శాఖల కూర్పు..

సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయిం చాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయిం చాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసి నట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోం ది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కు తుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావ మెంత వారిని శాంతింపజే యడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రి వర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యం లో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగు తోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమా నలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

## మోడీ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

వర్గాలపై దోపిడీ పెరిగిందని ఖర్గే అన్నారు. వారి రిజర్వేషన్లు, సమాన హక్కులను హరించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. మణిపుర్‌లో కొనసా గుతున్న హింస బీజేపీ పరిపాలనా వైఫల్యానికి అతి పెద్ద సాక్ష్యమన్నారు. యూపీఏ హయాంలో సగటున 8 శాతంగా ఉన్న దేశ జీడీపీ వృద్ధి రేటును 5-6 శాతం వద్ద ఉంచడం బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు అలవా టుగా మార్చుకున్నాయని మండిపడ్డారు. 'ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీని నెరవేర్చడానికి బదులుగా, యువత నుంచి ఏటా కోట్లాది ఉద్యోగాలు లాక్కుం టున్నారు. ద్రవ్యోల్బణం కారణంగా ప్రజా పొదుపులు 50ఏళ్లలో అత్యల్ప స్థాయికి చేరుకున్నాయి. ఆర్థిక అసమానతలు గత 100 ఏళ్లలో అత్యధికంగా ఉన్నాయి. నోట్ల రద్దు, జీఎస్‌టీ, ప్రణాళిక లేని లాక్ డౌన్ అసంఘటిత రంగాన్ని దెబ్బతీశాయి. కోట్లాది మంది ప్రజల భవిష్యత్తును నాశనం చేశాయి. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా, నమామి గంగే, 100 స్మార్ట్ సిటీలు వంటి కార్యక్రమాలు విఫలమయ్యాయి. భారతీయ రైల్వే నాశనమైంది. కాంగ్రెస్ (యూపీఏ) శ్రమించి నిర్మించిన మౌలిక సదుపాయాల రిబ్బన్లను మాత్రమే మోదీ కత్తిరిస్తున్నారు' అని ఖర్గే విమర్శించారు. వర్తమానం వదిలేసి భవిష్యత్తు గురించి ఆలోచన చేస్తోందని రాహుల్ సైతం ఇప్పటికే విమర్శించారు.

## నేడు విచారణ కమిషన్ ముందుకు కేసీఆర్

కేసీఆర్‌ను విచారించనుంది కమిషన్. బుధవారం(జూన్ 11) ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరు కావాలని గతంలోనే ఆదేశాలందాయి. 5వ తేదీకి బదులు 11వ తేదీన విచారణకు కేసీఆర్ హాజరు అవుతానంటూ లేఖ రాశారు కేసీఆర్. కమిషన్‌కు సమాచారం ఇవ్వడంతో కేసీఆర్ విజ్ఞప్తిని కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది.కాళేశ్వరం కమిషన్ విచారణల క్లైమాక్స్‌కు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించనుంది కమిషన్. బుధవారం(జూన్ 11) ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరు కావాలని గతంలోనే ఆదేశాలందాయి. 5వ తేదీకి బదులు 11వ తేదీన విచారణకు కేసీఆర్ హాజరు అవుతానంటూ లేఖ రాశారు కేసీఆర్. కమిషన్‌కు సమాచారం ఇవ్వడంతో కేసీఆర్ విజ్ఞప్తిని కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది.కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరుపై మాజీ సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులపై 11వ తేదీన హాజరవుతానని కాళేశ్వరం కమిషన్‌కు కేసీఆర్ సమాచారం అందజేశారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని అంగీకరించిన కాళేశ్వరం కమిషన్ విచారణ తేదీని 11వ తేదీకి వాయిదా వేసింది. ఇక ఇప్పటివరకు 17 మందిని విచారించిన కమిషన్ తదుపరి కేసీఆర్‌ను విచారణ బుధవారం చేయనుంది. రాజకీయ ప్రముఖులుగా అప్పటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఈటెల రాజేందర్ ,హరీష్ రావును ఆర్థిక, టెక్నికల్ అంశాలపై విచారించింది.ఇప్పుడు కేసీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించనుంది కాళేశ్వరం కమిషన్. కమిషన్ ఇచ్చిన నోటీసులకు ఇవ్వాల్సిన సమాధానంపై కేసీఆర్ సుధీర్ఘ కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం. కాళేశ్వరంతో పాటు అనుబంధ ప్రాజెక్టుల నిర్మాణాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కాళేశ్వరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు , ఆర్థిక శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించిన ఈటెల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలంటూ కమిషన్ ఇటీవలే వారికి నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరయ్యారు.కమిషన్ చైర్మన్ గా ఉన్న జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటివరకు చేసిన విచారణకు సంబంధించి అనుమానాలను, ప్రశ్నలను కేసీఆర్‌కు సంధించనున్నారు. ఇప్పటివరకు విచారణ ఒక ఎత్తు ఇప్పటి నుంచి ఒక ఎత్తు అని పొలిటికల్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. కాళేశ్వరం అంతా తానే అను చాలాసార్లు కేసీఆర్ చెప్పుకున్నారు.మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కూడా విచారణను ఎదుర్కోవడానికి సిద్ధమవుతూనే.. దీన్ని బల ప్రదర్శనకు వేదికగా వాడుకుంటుంది. బుధవారం ఉదయం 9 గంటలకు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి కేసీఆర్ బయలుదేరి 11 గంటలకి బీఆర్‌కే భవన్‌లో ఉన్న కాళేశ్వరం కమిషన్ కార్యాలయానికి చేరుకుంటారు. దాదాపుగా రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ముఖ్య నేతలు అంతా ఇక్కడికి రానున్నారు. వేలాది మందితో బీఆర్‌కే భవన్ చుట్టుపక్కల ప్రాంతం నిండిపోయేలా ప్లాన్ చేసింది గులాబీ పార్టీ.

## ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ ప్రణాళికలు

గంటలపాటు చర్చించారు. ఈ క్రమంలోనే ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ఫోన్ చేసి దాదాపు 40 నిమిషాల పాటు మాట్లాడారు. ఆ తర్వాత నెతన్యాహు రక్షణశాఖ ఉన్నతాధికారులు, కీలక మంత్రులతో అత్యవసర భద్రత సమావేశం నిర్వహించారు. ఇరాన్‌లోని అణుకేంద్రాలు, అణుఆయుధాల ఉత్పత్తిలో ఇరాన్ వ్యవహరిస్తున్న తీరు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. మరోవైపు ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుకులకు సిద్ధమవుతున్నట్లు అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా పదేపదే చెబుతున్నాయి. అయితే, దాడుల తీవ్రత ఎలా ఉంటుంది? ఎప్పుడు దాడులు చేసే అవకాశం ఉంది దీనిపై ఇజ్రాయెల్ ప్రభుత్వం ఇప్పటికే తుది నిర్ణయం తీసుకుందా? అనే వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఒకవేళ ఇజ్రాయెల్ దాడికి పాల్పడితే దీటుగా బదులిచ్చేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ప్రతిచర్యగా ఇజ్రాయెల్‌పై అణు ఆయుధాలను ప్రయోగించే అవకాశముందని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ డైరెక్టర్ రఫేల్ గ్రోసీ ఇజ్రాయెల్ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. " ఇరాన్ అణుస్థావరాలపై దాడి జరిగితే ఇరానియన్లు చూస్తూ ఊరుకోరు. న్యూక్లియర్ ఆయుధాన్ని ఇజ్రాయెల్‌పై ప్రయోగించే అవకాశం ఉంది. దాని తీవ్రత ఊహకందని విధంగా ఉంటుంది. అంతేకాకుండా ఇరాన్ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ) నుంచి వైదొలగొచ్చు" అని గ్రోసీ పేర్కొన్నారు. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకోవడానికి అడుగులు వేస్తోంది. దీనిపై ఇటీవల ఒమన్‌లో ఉన్నతస్థాయి చర్చలు కూడా జరిగాయి. అయితే, అమెరికా ప్రతిపాదనను ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ విమర్శించారు.

## హైకోర్టులో హరీశ్‌కు ఊరట

2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడు తూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరించారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## విద్యార్థులపై తూటాల వర్షం

### ఆస్ట్రియాలోని స్కూల్‌లో విచక్షణారహితంగా విద్యార్థి కాల్పులు 11మంది మృతి!.. 30 మందికి గాయాలు

**వియాన్నా(జనంసాక్షి):** ఆస్ట్రియా లోని ఓ పాఠశాలలో కాల్పులు కలకలం సృష్టించాయి. పాఠశాలలోకి చొరబడిన ఓ విద్యార్థి జరిపిన కాల్పుల్లో దాదాపు 11మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆస్ట్రియా అంతర్గత వ్యవహారాలశాఖ పేర్కొన్న వివరాల ప్రకారం.. ఆస్ట్రియాలోని గ్రాజ్ నగరంలోని ఓ పాఠశా లలో మంగళవారం ఉదయం ఓ విద్యార్థి చొరబడి రెండు తరగతుల్లో విచక్షణా రహితంగా కాల్పులకు తెగబ డ్డాడు. దీంతో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 30కి పైగా విద్యార్థులు, ఉపాధ్యా యులు తీవ్రంగా గాయపడ్డారు.అతడిని వారించడానికి ప్రయత్నించిన మహిళా ఉపాధ్యాయురాలిపై పలుమార్లు కాల్పులు జరప డంతో ఆమె తీవ్రంగా గాయపడింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిసు_్తన్నామన్నారు. అనంతరం తనను తాను కాల్చుకొని మరణించా డని.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పాఠశాల వద్ద భద్రతా దళాలు మోహరించాయి. 2015 జూన్‌లో గ్రాజ్ ప్రాంతంలో ఇదే తరహాలో జరిగిన కాల్పుల ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అది జరిగి పదేళ్లు అవుతుండడంతో దానికి గుర్తుగా విద్యార్థి ఈ కాల్పులకు తెగబడి ఉంటాడని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## బయోసైన్స్, కృత్రిమ మేధ రంగాలకు తెలంగాణ అనుకూలం

ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టు బడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది. 13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు-, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది.లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిషత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.



## సినీ సిటీకి హైదరాబాద్‌ను రాజధానిగా తీర్చిదిద్దాలి

ఇవ్వాల్సిన అనుమతులను ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ లో ఒక అధికారిని నియమించి వారి ద్వారా అన్ని శాఖల నుంచి అనుమతులు త్వరితగతన ఇప్పించేలా సింగిల్ విండో పద్ధతిని ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాల్లో షూటింగులు జరగడం మూలంగా పర్యాటక రంగం అభివృద్ధికి అవకాశం ఉందని తెలిపారు. సినిమా థియేటర్లలో క్యాంటీన్ల ద్వారా విక్రయిస్తున్న తినుబండారాలు ఇతర వస్తువులు అత్యధిక రేట్లకు విక్రయిస్తున్నారు సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ నేపథ్యంలో ధరలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ కు గతంలో రాష్ట్ర ప్రభుత్వం 50 ఎకరాలు మంజూరు చేసింది, ప్రస్తుతం ఆ భూమి పరిస్థితి వాటి వివరాలను వచ్చే సమావేశం నాటికి తీసుకురావాలని సబ్ కమిటీ అధికారులను ఆదేశించారు. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీ పై ఏర్పాటుచేసిన కమిటీనీ వచ్చే సమావేశానికి పిలిపించాలని సూచించారు. ఈనెల 14న ఏర్పాటు చేస్తున్న తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ ఫంక్షన్ ను న భూతో.. న భవిష్యత్తు అన్నట్టుగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినీ రంగ ప్రముఖుల అందరిని ఆహ్వానిం చాలని, తెలుగు సినిమాతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సినీ నటులను గుర్తించి ఆహ్వానించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. సమావేశంలోచైర్మన్ దిల్ రాజు, హెూం శాఖ స్పెషల్ సిఎస్ రవి గుప్తా, సమాచార శాఖ కమిషనర్ హరీష్, ఎఫ్డిసి డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జనాభా.. 146 కోట్లు

జననాల రేటు నిర్దేశిత స్థాయి కంటే దిగువకు పడిపోయిందని వెల్లడించింది. భారత్‌లో సంతానోత్పత్తి ప్రధాన సమస్యగా ఉందని వివరించింది. ఐరాస నివేదిక ప్రకారం ప్రస్తుతం భారత్‌లో జననాల రేటు 1.9గా ఉంది. ఏ దేశంలోనైనా సగటు 'రీప్లేస్‌మెంట్ రేటు' కనీసం 2.1గా ఉండాలి. కానీ, భారత్?లో సంతానోత్పత్తి రేటు పడిపోయింది. జననాల రేటు తగ్గిపోయినప్పటికీ భారతదేశ జనాభా సంఖ్య నిలకడగా కొనసాగుతోందని ఐరాస కితాబిచ్చింది. ప్రస్తుతం భారతదేశ జనాభా 146 కోట్ల దరిదాపుల్లో ఉంది. రాబోయే 40 ఏళ్లలో భారత జనాభా 170 కోట్ల గరిష్ఠ స్థాయికి చేరొచ్చు. ఆ తర్వాతి నుంచి జనాభా తగ్గుదల మొదలయ్యే అవకాశం ఉందని ఐరాస విశ్లేషించింది.



## అమెరికా అంతటా విస్తరిస్తున్న ఆందోళనలు

ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి.శాన్ ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, సియాటెల్, డల్లాస్, లూయిస్‌విల్లే, శాన్ ఆంటోనియో, షికాగో తదితర ప్రదేశాల్లో ఆందోళనలు చోటుచేసుకొన్నట్లు సీఎన్ఎన్, టైమ్స్ మ్యాగ్జైన్ పేర్కొన్నాయి. శాన్ ఫ్రాన్సిస్కోలో 150 మందిని అరెస్టు చేయగా.. న్యూయార్క్‌లో కూడా పలువురిని అదుపులోకి తీసుకొన్నట్లు పేర్కొన్నాయి.శాన్ ఫ్రాన్సిస్కో సివిక్ సెంటర్ వద్ద సోమవారం రాత్రి వేల మంది ప్రదర్శన నిర్వహించారు. వారు ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రైడ్స్‌ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.రోజుకు కనీసం 3,000 మంది అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకోవాలంటూ ట్రంప్ కార్యవర్గం ఇటీవల ఆదేశాలు జారీ చేయడంతో ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం లాస్ ఏంజెలెస్ నగరంలో లాటిన్ ప్రజలు అత్యధికంగా ఉండే ప్రదేశాల్లో ఐసీఈ అధికారులు దాడులు మొదలుపెట్టారు. ఇక్కడ దక్షిణ లాస్ ఏంజెలెస్‌లో దాదాపు 82శాతం మంది హిస్పానిక్ ప్రజలే ఉంటారు. అక్కడ జరిగిన ఒక్క ఆపరేషన్‌లోనే 44 మంది అక్రమ వలసదారులను ఐసీఈ అధికారులు అరెస్టు చేశారు. ఇక గ్రేటర్ లాస్ ఏంజెలెస్‌లో జరిగిన కార్యక్రమంలో డజన్ల కొద్దీ అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకొన్నట్లు అధికారులు ఎక్స్‌లో పోస్టు చేశారు.నాటి నుంచి లాస్ ఏంజెలెస్, పారామౌంట్, కాంప్టన్ ప్రాంతాల్లో యాంటీ ఐస్ ఆందోళనలు మొదలయ్యాయి. అదే సమయంలో ట్రంప్ 2,000 మంది నేషనల్ గార్డ్‌లను మోహరిస్తానని ప్రకటించడం.. సమస్యను మరింత తీవ్రం చేసింది. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ నేషనల్ గార్డ్స్ అవసరం లేదని తేల్చిచెప్పారు. కానీ, ట్రంప్ వినలేదు. తాజాగా 700 మంది మెరైన్లు, అదనంగా మరో 2,000 మంది నేషనల్ గార్డ్‌లను కూడా మోహరించాలని నిర్ణయించారు.వాస్తవానికి అమెరికాలో నేషనల్ గార్డ్ అనేది ఓ హైబ్రీడ్ విభాగం. ఇది రాష్ట్ర, ఫెడరల్ ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుంది. గవర్నర్ ఆదేశాలతో రాష్ట్రాల్లో నేషనల్ గార్డ్స్‌ను రంగంలోకి దించుతారు. కానీ, ట్రంప్ తనకున్న అరుదైన అధికారాలను వినియోగించి వీరిని లాస్ ఏంజెలెస్‌లో మోహరించారు.

# మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై అప్పడే రాజకీయాలు
- సొంత కులం వారికే టిక్కెట్ వచ్చేలా యత్నాలు



**హైదరాబాద్, జూన్10 (జనంసాక్షి) :** గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కుల సమీకరణ ఆధారంగా బీజేపీ అభ్యర్థిని నిర్ణయించ బోతుందంటూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ఆయన వ్యాఖ్యానించారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ రెడ్డి సామాజిక వర్గానికేనంటూ పార్టీలో ఓ చర్చ ప్రారంభమైంది. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక ఆరు నెలల తర్వాత ఉంటుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ముస్లిం ఓట్ బ్యాంకును బీఆర్ఎస్‌కి ఎంఐఎంలు విక్రయించారని ఆయన విమర్శించారు. అయితే రానున్న ఉప ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు.. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముతారా? లేక కాంగ్రెస్ పార్టీకి విక్రయిస్తారా? అనేది చూడాలన్నారు. ఇక బీజేపీ విషయానికి వస్తే.. గతంలో కుల రాజకీయం జరిగిందన్నారు. మరి ప్రస్తుతం కూడా కుల రాజకీయం జరుగుతుందా? లేక పార్టీలోని సీనియర్లకు అవకాశం ఇస్తారా? అనేది చూడాల్సి ఉందని ఎమ్మెల్యే రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో సోమవారం మరణించారు. ఈ నేపథ్యంలో మరికొన్ని నెలల్లో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. మరోవైపు ఇటీవల హైదరాబాద్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు సైతం ఇదే కార్యక్రమానికి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే.. తెలంగాణ అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య అంతర్గతంగా కోల్డ్ వార్ నడుస్తుందంటూ పార్టీలో చర్చ నడుస్తోందనే ఓ ప్రచారం సాగుతోంది.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు

- గ్రామాన్ని సందర్శించడానికి అవకాశం ఇవ్వకపోతే చలో పెద్ద ధన్వాడ పిలుపునిస్తాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**గద్వాల (జనంసాక్షి) :** రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రాణాంతక ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని అన్ని రాజకీయ పార్టీలు సామాజిక ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీలు సామాజిక ప్రజా సంఘాలు పరిశ్రమ ప్రభావిత గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ పర్యావరణానికి ప్రజల ప్రాణాలకు సాగు భూములకు మూగ జీవాలకు తీవ్ర హాని చేసే ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు మొదటి నుంచి ప్రభుత్వం పోలీసులు ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు గురించి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు. పరిశ్రమ ఏర్పాటును అది నుండి ముక్త కంఠంతో రైతులు వ్యతిరేకించారని జిల్లా అధికార యంత్రాంగం సమక్షంలో యిదే విషయాన్ని రైతులు అనేక సందర్భాల్లో స్పష్టం చేశారని అన్నారు. రైతుల ప్రాణాలతో భవిష్యత్ తరాల జీవితాలను అంధకారంలో నెట్టే ప్రయత్నం చేయవద్దని అధికారులు పోలీసులను రైతులను వేడుకున్నారని, అయినా పాలకులకు అధికార యంత్రాంగానికి కనికరం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నదులను సాగు భూములను నాశనం చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం ఎందుకు ముందుకు వెళుతున్నారో అర్థం కావడం లేదన్నారు. జైలుకు వెళ్లిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు రాజకీయ పార్టీలను ప్రజా సంఘాల నాయకులను గ్రామానికి కూడా వెళ్ళనివ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. గ్రామాన్ని సందర్శించేందుకు అనుమతించకపోతే అఖిలపక్ష పార్టీలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలో పెద్ద ధన్వాడ కార్యక్రమానికి పిలుపునిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఇక్బాల్ పాషా మాట్లాడుతూ రైతులు ప్రజలు పనులన్నీ వదులుకొని తమ పిల్లల కోసం ఈ పోరాటంలో పాల్గొంటున్నారని తెలిపారు. రైతులు పరిశ్రమ ఏర్పాటు వల్ల వచ్చే నష్టాలను మిగతా ప్రాంతాలలో కూడా అధ్యయనం చేసిన తర్వాతే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు గ్రామలలో ఎప్పుడు ఏం జరుగుతుందో అని రైతులు ప్రాణాలను గుప్పెటలో పెట్టుకొని బ్రతుకుతున్నారని అన్నారు మొదటి నుంచి పరిశ్రమ యాజమాన్యం రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్న రైతులు శాంతియుతంగా ఉద్యమాన్ని నడిపారని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ రైతులపై ప్రైవేటు బౌన్సర్లతో దాడులు చేయించి వారినే జైలులో పెట్టిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. సంఘటన జరిగిన తర్వాత గ్రామంలో స్వేచ్ఛగా ఉండలేకపోతున్నామని పోలీసులు మఫ్టిలో వచ్చి వీధులలలో తిరుగుతుంటే కళ్ళలో నీళ్ళు వస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు ఆవాజ్ జిల్లా అధ్యక్షులు రహమతుల్ల మాట్లాడుతూ తాము రైతు ప్రభుత్వం అని చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ,స్థానిక నాయకులు సంపత్ కుమార్ చెరసాలలో ఉన్న రైతుల కుటుంబాలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. బహుజన రాజ్య సమితి నాయకులు వినోద్ మాట్లాడుతూ తప్పులు చేసి రైతులు జైలుకు వెళ్లలేదని భూమి కోసం పోరాడిన వీర యోధులు రైతులు అని కొనియాడారు వారికి అండగా అన్ని రాజకీయ పార్టీలు సామాజిక ప్రజా సంఘాలు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు టవర్ మబ్బుల్ మాట్లాడుతూ మన ప్రాంతం శ్రేయస్సే మనకు ముఖ్యమని మనవాడైన పరాయి వాడైన రైతులు ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చే ఏ వ్యక్తిని శక్తిని క్షమించబోరాదని అన్నారు. బాధిత గ్రామాల రైతులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా పోలీసులు వ్యవహరించడం మానుకోవాలని, గ్రామాలలో స్వేచ్ఛాయుత వాతావరణ నెలకొల్పాలని, అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. పరిశ్రమ నిర్మాణాన్ని చేపట్టకుండా 12 గ్రామాల ప్రజలు కలిసి ఐక్యంగా పోరాటం చేయడం అభినందనీయమని, పోలీసుల తీరుతో ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ధైర్యంగా ఉండి పోరాడాలని కంపెనీ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేసే వరకు మీ పోరాటానికి అఖిలపక్షం ప్రజా సంఘాలు మద్దతుగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి నరసింహ, ఉప్పేరు నరసింహ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి శంకర ప్రభాకర్, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతీక్ ఉర్ రహమాన్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుభాన్, హమాలి సంఘం అధ్యక్షులు రంగన్న భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు పాంటన్న బాధిత గ్రామాల రైతులు అలెగ్జాండర్, వీరన్న గౌడ్, శ్యాం ప్రసాద్, చిన్న రంగన్న, సామేలు, మోషన్న, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి క్వార్టర్స్ లో దొంగతనాలకు పాల్పడుతున్న

# ఏడుగురు అరెస్ట్

**రూ.37లక్షల 95వేల విలువైన సొత్తు స్వాధీనం..**
**సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పి..**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సింగరేణి క్వార్టర్స్ ను టార్గెట్ చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడిన ఏడుగురు నిందితులను మంగళవారం సాయంత్రం అరెస్టు చేసి రూ. 37,95,250ల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి సంపత్ రావు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డిఎస్పి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొంగతనాలకు పాల్పడిన నిందితుల వివరాలను డి.ఎస్.పి వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సింగరేణి క్వాటర్లలో తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసుకొని గత నెల 8 నుండి 30వ తేదీ వరకు భూపాలపల్లి, గణపురం, మణుగూరు తదితర ఏరియాల్లో ఉన్న సుమారు 20 సింగరేణి క్వార్టర్సులో గల ఇళ్ల తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి బీరువాలను పగులగొట్టి దొంగతనాలకు పాల్పడ్డారని చెప్పారు. ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకొని విచారణ చేపట్టామని, ఈ క్రమంలో దొంగిలించిన వస్తువులను వరంగల్, హైదరాబాద్ తదితర పట్టణాలకు తరలించి విక్రయించేందుకు భూపాలపల్లి నుండి బయలుదేరి వెళ్తున్న క్రమంలో గణపురం ఎస్ఐ అశోక్, తన సిబ్బందితో కలిసి నిందితులను పట్టుకున్నట్లు తెలియజేశారు. వారి వద్ద 37.15 తులాల బంగారం, రెండు కిలోల125 గ్రాముల వెండి, మూడు ద్విచక్ర వాహనాలు, రెండు టీవీలతోపాటు లాప్టాప్, హోమ్ థియేటర్, గ్యాస్ సిలిండర్, వంట సామాగ్రి సహా మొత్తం రూ. 37,95,260ల విలువైన సొత్తు స్వాధీనం పరుచుకున్నట్లు తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన నిందితులు దురిశెట్టి స్వామి, నిరంజన్, మ్యాన శివ, వాంకుడోతు సాయికుమార్, కురుమిళ్ళ రమేష్, షేక్ బాబావలి, నేరువట్ల అజయ్ లను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి చెప్పారు. ఈ సమావేశంలో భూపాలపల్లి ఎస్సైలు సాంబమూర్తి, రమేష్, సిసిఎస్ సిఐ వెంకటేశ్వర్లు, సిసిఎస్ ఎస్సైలు చల్ల రాజు, భాస్కరరావు, గణపురం ఎస్ఐ అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణిలో 204 దరఖాస్తులు

- దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 204 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 45, రెవెన్యూ శాఖకు సంబంధించి 45, ఇందిరమ్మ ఇండ్ల కోసం 41, విద్యుత్ శాఖకు 18, హోం శాఖకు 17 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 37 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారుసీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

### 2008 డీఎస్సీ అభ్యర్థులకు పోస్టింగ్స్ పట్ల హర్షం

2008 డీఎస్సీలో ఎంపికై ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న 1,382 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తూ పోస్టింగ్స్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అందుకు కృషి చేసిన ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ లకు ఆయన సంఘం ప్రతినిధులు ఉమా మహేశ్వర్ రెడ్డి, విజయలక్ష్మి, పుష్పలత, శారదా, తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

# బంద్రు నరసమ్మకు నివాళి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** బంద్రు నరసమ్మ 14వ వర్ధంతి సందర్భంగా బాగ్లింగంపల్లి లోని అరుణోదయ కేంద్ర కార్యాలయంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ను వెంటనే రద్దుచేయాలని, మధ్య భారతంలోని పోలీస్ సాయుధ బలగాలను వెనక్కి రప్పించాలని, బీజపూర్, నారాయణపూర్ అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అంబానీ, అదానీల క్షేమం తప్ప ప్రజల గోసలు ఈ పాలకులకు పట్టవన్నారు. ఆదివాసులను, విప్లవ కారులను కాపాడుకోవడానికి ఇంటికి ఒక్కరు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు జూన్ 14న అఖిలపక్ష పార్టీలు,సంస్థలు ఇందిరా పార్క్ దగ్గర నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్ సహాయ కార్యదర్శి రాకేష్ జంట నగరాల ప్రధాన కార్యదర్శి సురేష్ రైతు కూలీ సంఘం నాయకులు కొండు తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయి సౌదీ ఆస్పత్రిలో తెలంగాణ వాసి

- గుల్బార్గం కల్లుకు బానిసైన వ్యక్తి గల్ఫ్ లో ఇక్కట్లు
- స్పందించిన ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్



**కామారెడ్డి ఆర్డీఓ వీణ సూచన మేరకు ప్రవాసి ప్రజావాణికి చేరుకున్న రాము కుటుంబ సభ్యులు**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం భవానిపేట్ కు చెందిన గోస్వామి రాము మతిస్థిమితం కోల్పోయి సౌదీ అరేబియా లోని మదీనాలో ఒక ఆసుపత్రిలో చేరిన సంఘటన జరిగింది. తాటికల్లు, ఈతకల్లు లో డైజోఫాం, క్లోరోఫాం లను కలిపి తయారు చేసిన 'గుల్బారం కల్లు' కు బానిసైన రాము సౌదీకి చేరుకున్న రెండు మూడు రోజులకే మతిస్థిమితం లేక, తప్పిపోయి ఆసుపత్రిలో చేరిన సంఘటన జరిగింది. సౌదీ లోని మదీనా ఆసుపత్రి నుంచి రామును ఇండియాకు వాపస్ తెప్పించాలని అతని భార్య సవిత, కుమారుడు ఉమేష్ మంగళవారం హైదరాబాద్ లోని ప్రవాసి ప్రజావాణి లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ నియమిత స్టేట్ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్లు నంగి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి లకు గల్ఫ్ బాధితుని కుటుంబ సభ్యులు సమస్యను వివరించారు. సీనియర్ ఐఏఎస్ అధికారిణి, సీం ప్రజావాణి ఇంచార్జి దివ్యా దేవరాజన్ ను కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. వెంటనే స్పందించిన దివ్యా దేవరాజన్ జిద్దా లోని ఇండియన్ కాన్సులేట్ కు తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై విభాగం ద్వారా సమాచారం ఇచ్చారు.

# చిన్నారి సహస్రకు అండగా మంత్రి దామోదర రాజనర్సింహ

- ఉచితంగా వైద్యం అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించిన మంత్రి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఈ నెల 5న పెద్దపల్లి జిల్లాలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో, అదే జిల్లాలోని బసంత్‌నగర్‌కు చెందిన గుంటిపల్లి రాము, ఆయన భార్య అనూష మరణించారు. వీరి మూడున్నర సంవత్సరాల కూతురు సహస్ర తీవ్రంగా గాయపడింది. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఆమెను తొలుత కరీంనగర్‌కు, అక్కడి నుంచి మంగళవారం హైదరాబాద్‌లోని రెయిన్‌బో హాస్పిటల్‌కు తరలించారు. సహస్ర పరిస్థితిపై మీడియాలో వచ్చిన వార్తలు చూసి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు చలించిపోయారు. సహస్ర ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. చిన్నారి సహస్రకు పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. ఇందుకయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. మంత్రి ఆదేశాలతో హైదరాబాద్ డీఎంహెచ్‌వో, డాక్టర్ వెంకట్ రెయిన్‌బో హాస్పిటల్‌కు వెళ్లి సహస్ర ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారిని ఓదార్చారు. సహస్ర వెన్నుపూసకు తీవ్రగాయమైందని, ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని డాక్టర్లు వివరించారు. సహస్రకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు డీఎంహెచ్‌వో వెంకట్ సూచించారు. ఇందుకయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని హాస్పిటల్ యాజమాన్యానికి వివరించారు.

# భార్యపై అనుమానంతో హత్య

- పోలీసులకు లొంగిపోయిన హంతకుడు

**హైదరాబాద్, జూన్10 (జనంసాక్షి) :** కలకాలం తోడు నీడగా ఉండాల్సిన భర్త అనుమానంతో భార్యను కడతేర్చాడు. వివాహేతర సంబంధం ఉందనే కారణంతో భార్యను చున్నీతో ఉరివేసి చంపాడు. ఈ దారుణ ఘటన హైదరాబాద్ సరూర్‌నగర్‌లో చోటుచేసుకుంది. భార్యను చంపిన తర్వాత భర్త పోలీసులకు లొంగిపోయాడు. తన భార్యను తానే చంపినట్లు పోలీసులకు చెప్పాడు. కేసు నమోదు చేసుకున్న సరూర్‌నగర్ పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. తూర్పుగోదావరి కొమ్మనపల్లికి చెందిన భార్య భర్తలు మరియాదాస్, అమృత పొట్టకూటికోసం హైదరాబాద్ వచ్చారు. గత మూడేళ్లుగా సరూర్‌నగర్‌లో ఉంటున్నారు. వివాహేతర సంబంధాలపై దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. మంగళవారం అమృత ఫోన్ మాట్లాడుతుండగా.. మరియాదాస్ గొడవ పడ్డాడు. ఇద్దరి మధ్య గొడవ పెద్దది కావడంతో మరియాదాస్ కోపోద్రిక్తుడయ్యాడు. మెడకు చున్నీ బిగించి భార్య అమృతను చంపేశాడు. అమృతను చంపిన తర్వాత మరియాదాస్ నేరుగా సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి మరియాదాస్‌ను అరెస్ట్ చేశారు.

# సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం సోనమ్ తరలింపు

- ఘటనా స్థలికి తీసుకెళ్లిన మేఘాలయ పోలీసులు

**షిల్లాంగ్, జూన్10 (జనంసాక్షి) :** మధ్యప్రదేశ్ వ్యక్తి రాజా రఘువంశీ హనిమూన్‌లో ఉండగా హత్యకు గురైన ఘటనలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. షిల్లాంగ్‌లో హనీమూన్‌లో ఉండగా అతడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ హత్యకు కుట్ర పన్నిన మృతుడి భార్య సోనమ్‌ను షిల్లాంగ్ తరలించారు. సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసే క్రమంలో పోలీస్ బందోబస్తు మధ్య ఆమెను మేఘాల పోలీసులు తీసుకుని వెళ్లారు. ఆమె యూపీలో పోలీసులకు పట్టుబడింది. ఆమె ట్రాన్సిట్ రిమాండ్‌లో ఉంది. మరోవైపు, రఘువంశీని హత్య చేసిన సోనమ్ ప్రియుడు రాజ్ కుశ్వాహా, అతడి స్నేహితులను మేఘాలయ పోలీసులు విచారిస్తున్నారు. ఇక సోనమ్ తనకు ఎవరో మత్తుమందు ఇచ్చి యూపీకి తీసుకొచ్చారని విచారణలో తొలుత పేర్కొన్నట్టు- యూపీ అడిషనల్ జనరల్ అమితాబ్ యశ్ వెల్లడించారు. 'సోమవారం ఆమె ఘాజీపూర్‌లోని ధాబా వద్దకు చేరుకుంది. ఆ తరువాత తన కుటు-ంబానికి తాను ఎక్కడున్నదీ సమాచారం అందించింది. పోలీసులు తానున్న చోటకు వస్తారని తెలిసి ఇలా చేసింది. ఆమె కుటు-ంబసభ్యులు వెంటనే మధ్యప్రదేశ్ పోలీసులకు సమాచారం అందించారు. వారు యూపీలో స్థానిక పోలీసులను అలర్ట్ చేశారు. దీంతో, వారు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. తనకు ఎవరో డ్రగ్స్ ఇచ్చి అక్కడ వదిలిపెట్టారని ఆమె పేర్కొంది. ఆ తరువాత ఆమెను మెడికల్ చెకప్‌కు పంపించాము'సోనమ్‌కు పోలీసుల దర్యాప్తు తీరుతెన్నుల గురించి ఏమీ తెలియదు. బాధితురాలిగా నటించి తప్పించుకుందామని అనుకుంది. కానీ మేఘాలయ పోలీసుల అద్భుతంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసును వారే హ్యాండిల్ చేస్తున్నారు' అని యశ్ అన్నారు. రాజా హత్యలో అతడి భార్య సోనమ్ ప్రధాన సూత్రధారి అని మేఘాలయ పోలీసులు బలంగా విశ్వసిస్తున్నారు. ప్లాన్ ఆమెదే అని అనుమానిస్తున్నారు. భర్తను హత్య చేయించేందుకు కాంట్రాక్ట్ కిల్లర్‌లను రంగంలోకి దిపిందని చెబుతున్నారు. రాజాను నిందితులు హత్య చేసి ఓ లోయలో పడేశారు. దాదాపు రెండు వారాల తరువాత అతడి మృతదేహం పోలీసులకు లభించింది. అక్కడికి సమీపంలోనే రక్తపు మరకలు ఉన్న కొడవలిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటన జరిగిన ప్రాంతానికి సమీపంలో ఇతర నిందితులతో కలిసి సోనమ్ ఉన్నట్టు సీసీటీ-వీల్లో కనిపించింది. మరోవైపు, రాజా హత్యకు కారణమైన వారిని మరణ శిక్ష విధించాలని మృతుడి కుటుంబం డిమాండ్ చేస్తోంది.

# జల్సాల కోసం దొంగతనాలు

- జంట దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు

**మెదక్, జూన్10 (జనంసాక్షి) :** పనీపాటా లేకుండా జల్సాలు చేయడం కోసం దొంగతనాలను కొందరు ఎంచుకుంటున్నారు. చైన్ స్నాచింగ్స్, ఇళ్లలో చోరీలు చేస్తూ అందిన కాడికి దోచుకుంటు-న్నారు. పురుషులతో పాటు- కొందరు మహిళలు కూడా దొంగతనాలకు పాల్పడుతున్నారు. అయితే తాజాగా ఓ విచిత్ర దొంగల బండారం బయటపడింది. సహజీవనం చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ ప్రేమికులు దొరికి పోయారు. ఈజీ మనీకి అలవాటు- పడి దొంగతనాలను వృత్తిగా ఎంచుకుని చోరీలు చేస్తున్నారు. ఈ ఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. బెట్టింగ్ లకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న వీరిని మెదక్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. పెంట(30), వరలక్ష్మి(30) సహజీవనం చేస్తూ దొంగతనాలు చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం బయట తిరగడానికి కామారెడ్డి జిల్లాలో పల్సర్ బైక్ చోరీ చేసింది ఈ జంట. ఈ నెల 7న గజ్వేల్ బస్టాండ్ లో ఒంటరిగా ఉన్న మహిళను టార్గెట్ చేసి మాయమాటలు చెప్పి బైక్ పై ఎక్కించుకున్నారు ప్రియుడు, ప్రియురాలు. తర్వాత పరికిబండ వద్ద మహిళకు మద్యం తాగించి మత్తులో దించి ఒంటిపై నగలు ఎత్తుకెళ్లారు. ఈ క్రమంలో దండుపల్లి వద్ద పోలీసుల వాహన తనిఖీల్లో దొంగ ప్రేమికులు పట్టుబడ్డారు. నిందితుల నుంచి 1.25 తులాల బంగారం, 50 తులాల వెండి, పల్సర్ బైక్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.


# యుద్ధాలు- మారణహోమానికి చిహ్నాలు




రష్యాతో భారత్ తన సంబంధాలు తెంచుకోవాలని చెప్పడం ద్వారా అమెరికా దాదాపుగా భారత్ ను హెచ్చరించినట్లు గానే భావించాలి. అమెరికా వాణిజ్య కార్యదర్శి లుత్నిక్ మాటలు డోనాల్డ్ ట్రంప్ మాటలుగానే భావించాలి. రష్యా వద్ద ఆయుధాలు కొనుగోలు చేయడం వాషింగ్టన్ ను వ్యతిరేకించడమేనన్న అమెరికా వ్యాఖ్యలు అనుచితం. అమెరికా తన ఆర్థిక దివాళాకోరు తనాన్ని ట్రేడ్ డీల్స్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తూ ఇబ్బంది పెట్టాలని చూసిన ట్రంప్ కు భారత్ కూడా ప్రతీకార సుంకాలతోనే గుణపాఠం నేర్పడానికి సంసిద్ధమైనది. చిరకాల మిత్రులైన భారత్- రష్యాలను విడదీయాలనే దుర్మార్గమైన ఆలోచనకు అమెరికా స్వస్తి చెప్పాలి. ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పట్ల అమెరికా ఉదార స్వభావాన్ని ప్రదర్శించడం సిగ్గుచేటు. ఇటీవల పుతిన్- అజిత్ దోవల్ మధ్య జరిగిన సంభాషణలు అమెరికాకే కాకుండా చైనా,పాక్, బ్రిటన్ లకు వెన్నులో వణుకు పుట్టించాయి. భారత్‌లోని జమ్మూ కాశ్మీర్ ఇందుకు విరుద్ధం. కాశ్మీర్ ప్రజలు టూరిజం తో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. ఉగ్రవాదం వలన జీవితాలు ఎంత దుర్భరం గా మారతాయో అక్కడ ప్రజలకు అర్థమైనది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంత కాలం అలజడులు చెలరేగినా అక్కడ జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు కాశ్మీర్ ప్రజల్లో మార్పును తెచ్చిన మాట కాదనలేని సత్యం. ఎవరో కొద్ది మంది చేసే పనుల వలన కాశ్మీర్ లో ఏదో జరిగిపోతుందను కోవడం విడ్డూరం. జమ్మూకాశ్మీర్ లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన తరువాత పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రజలు కూడా భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. జై శంకర్, యోగి ఆదిత్యనాథ్, రాజ్‌నాథ్ సింగ్ వంటి వారు పిఓకె స్వాధీనం గురించి ఇదివరకే తమ అభిప్రాయాలను కుండ బద్దలు గొట్టినట్టు చెప్పారు. పిఓకెను భారత్ స్వాధీనం చేసుకుంటుందా? ఇందుకు చైనా, అమెరికాలు అభ్యంతరం చెప్పి, పాక్ కు ఆయుధాలు సరఫరా చేసి భారత్‌పై యుద్ధానికి ప్రేరేపిస్తాయా? అనే విషయం తేలాలి. రష్యా- ఉక్రెయిన్ల మధ్య గత మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపడం అమెరికాకు చేతకాలేదు. పైగా ట్రంప్ ను జెలెన్ స్కీ ప్రత్యక్షం గానే విమర్శించిన విషయం మరవలేం. తన మద్దతు లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం చేయలేదని డాంభికాలు పలికిన అమెరికాను సవాల్ చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా రష్యాపై ఉక్రెయిన్ స్పైడర్ వెబ్ ఆపరేషన్ ను చేపట్టి రష్యా ను భయపడేలా చేసింది. ఉక్రెయిన్ రష్యాపై ఆకస్మికంగా దాడిచేసి ఎయిర్ బేస్‌లను ధ్వంసం చేయడం అవాంఛనీయ పరిణామంగా భావించాలి. అహం దెబ్బతిన్న రష్యా ఉక్రెయిన్ పై భారీ స్థాయిలో విరుచుకు పడడానికి సిదంగా ఉంది. రష్యా రిటాలియేషన్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేం. ఈ పరిణామాల వలన అమెరికా,నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలబడి, భారీ యుద్ధానికి తెరతీసే అవకాశముంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అందరూ భావిస్తున్న తరుణంలో అనుకోని విధమైన మలుపులు తిరుగుతూ ప్రపంచాన్ని భయానకమైన వాతావరణం లోకి నెట్టింది. ఉక్రెయిన్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌కు స్పష్టం చేసారు. ఎక్స్ ద్వారా ట్రంప్ ఈ విషయాన్ని తేల్చి చెప్పారు. భారత్ -రష్యా సంబంధాలను అమెరికా జీర్ణించుకోలేక పోతున్నది. భారత దేశానికి అంతర్జాతీయంగా అన్ని విధాలుగా సహకరిస్తున్న ఏకైక విశ్వసనీయమైన దేశం రష్యా. అలాంటి రష్యాకు మన దేశం ఎంతో రుణపడి ఉంది. అప్పటి సోవియట్ యూనియన్ మాదిరిగా రష్యా కూడా ఒక అగ్రరాజ్యం. ప్రపంచంలోనే అత్యధిక విస్తీర్ణం గల దేశంగా మైదానాలతో,వ్యవసాయ భూములతో, సహజ వనరులతో తులతూగుతున్న రష్యా అంటే ఈనాటికీ కొన్ని దేశాలకు గిట్టదు. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు రష్యాకు బద్ధ శత్రువులు. ఇటీవల కాలంలో రష్యా పట్ల స్నేహ వైఖరిని ప్రదర్శించినట్లు నటించిన ట్రంప్ తన దుర్బుద్ధిని చాటుకున్నారు. రష్యాకు భారత్ మరింత సన్నిహితంగా మెలగడం అమెరికా కు నచ్చడం లేదు. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులు ట్రంప్ అధికారంలోకి రావడానికి కృషి చేసారు. ఎన్నికల తర్వాత అక్రమ వలస దారుల పేరుతో భారతీయులకు సంకెళ్ళు వేసి,యుద్ధ విమానాల్లో వారిని భారత్ కు పంపించి,ఘోరంగా అవమానించాడు. భారత్ ను ప్రశంసిస్తూ, మోడీ తన మిత్రుడంటూనే అమెరికా అధ్యక్షుడయ్యాక ట్రంప్ భారత్ కు వెన్నుపోటు పొడిచాడు. ట్రంప్ చేష్టలను తట్టుకోలేక అతని ఆప్తమిత్రుడైన ఎలాన్ మస్క్ కూడా ట్రంప్ ను అభిశంసించి,గద్దె దించాలని, జె డి వాన్స్ ను అధ్యక్ష స్థానంలో నిలబెట్టాలని ప్రయత్నించడం గమనార్హం. భారత్ విషయంలో కూడా ట్రంప్ ధోరణి సముచితంగా లేదు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా, భారత్ తన సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడు కోవడానికి ఎంతో కృషి చేస్తున్నది. ఈ క్రమంలో రష్యా భారత్ కు అన్ని విధాలా అండగా ఉంటున్నది. చైనా,పాకిస్తాన్, అజర్ బైజాన్, బంగ్లాదేశ్,టర్కీ వంటి దేశాలు భారత్ పట్ల అకారణ విద్వేషాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఒకప్పుడు ఇండో- చీనీ భాయ్ భాయ్ అంటూనే 1962 లో భారత్ తో యుద్ధానికి తలపడి,భారత్ భూభాగాలను ఆక్రమించి చైనా నమ్మక ద్రోహం చేసింది. టిబెట్ బౌద్ధ గురువు దలైలామా కు భారత్ ఆశ్రయమివ్వడమనే అంశంతో చైనా భారత్ తో యుద్ధానికి దిగిందనే వాదనలో పసలేదు. భారత్ లోని ఈశాన్య ప్రాంతాన్ని తమ అధీనంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా నాడు చైనా యుద్ధం చేసింది. చికెన్ నెక్ గా పిలవబడుతున్న సిలిగురి కారిడార్ ను వివాదాస్పదం చేసి ఈశాన్య భారతాన్ని మింగేయడానికి డ్రాగన్ దేశం విస్తృతంగా ప్రయత్నిస్తున్నది. భారత భూభాగా లను తమవిగా పేర్లు మార్చుకుంటూ భౌగోళిక పటాలను సృష్టిస్తున్నది. పాక్ తో అంటకాగుతూ భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తున్నది. ఇక పాకిస్తాన్ విషయం వేరే చెప్పాల్సిన అవసరం లేదు.పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పటికీ, భారత్‌ను ఇంకా ఉగ్రవాదంతో ఇబ్బందులకు గురిచేస్తున్నది. భారత్‌లో కాశ్మీర్ విలీనం రాజా హరిసింగ్ నేతృత్వంలో చట్ట బద్ధంగా జరిగినా కాశ్మీర్‌లోని కొంత భూభాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. అదే పాక్ ఆక్రమిత కాశ్మీర్. పాక్ ఆక్రమిత కాశ్మీర్ కేవలం ఉగ్రవాదులకు నిలయం. ఇక్కడ నుండే ఉగ్రవాద కార్యకలాపాలను పాక్ కొనసాగిస్తూ, ఎల్ ఓసి వద్ద కాల్పులు జరుపుతూ, కవ్వింపు చర్యలకు పాల్పడుతూ, ఉగ్రవాదులను కాశ్మీర్‌లోకి ప్రవేశపెట్టి, భారత్‌లో అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నది. పహల్గాం దారుణ మారణ కాండకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పింది. భారత్ ఆయుధ శక్తికి బెంబేలెత్తిన పాక్ కాల్పుల విరమణకు ప్రతిపాదన చేయడంతో భారత్ తాత్కాలికంగా శాంతించింది. అయినప్పటికీ పాక్ మరియు పాక్ కు వత్తాసు పలుకుతున్న శత్రుదేశాల కుయుక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవడానికి భారత్ తన మిత్ర దేశమైన రష్యాతో ఆయుధాల విషయంలో సంప్రదింపులు జరుపుతున్నది. అమెరికా కు భారత్ వైఖరి నచ్చడం లేదు. రష్యా- ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని ఆపలేని అమెరికా తానేదో భారత్ ను ట్రేడ్ డీల్ ద్వారా బెదిరించి,దారికి తెచ్చానని చెప్పడం విడ్డూరం.ఏది ఏమైనప్పటికీ వర్తమాన ప్రపంచం యుద్ధాల రూపంలో ఒక పెను సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న మాట వాస్తవం. ప్రపంచానికి పెద్దన్నలా వ్యవహరించే అమెరికా సమస్యను మరింత జటిలం చేస్తున్నది. డోనాల్డ్ ట్రంప్ మాటలు చేష్టలు యుద్ధాలను ఆపక పోగా, ఆయుధ వ్యాపారానికి యుద్ధాలను వాడుకుంటున్న దాఖలాలు కనబడుతు న్నాయి. ఐక్యరాజ్య సమితితో పాటు, బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన కొన్ని దేశాలు ప్రస్తుత యుద్ధ సంక్షోభాన్ని నివారించడానికి ఎలాంటి కృషి చేయడం లేదు. ఇజ్రాయిల్- పాలస్తీనా, రష్యా- ఉక్రెయిన్, ఇండో- పాక్ ల మధ్య ఏర్పడిన తీవ్రమైన సంఘర్షణను తేలిగ్గా తీసుకోవడం ఆక్షేపణీయం. యుద్ధాలు- మారణహోమానికి చిహ్నాలని గుర్తించే విజ్ఞత కలగాలి.

-సుంకవల్లి సత్తిరాజు.
(సామాజిక విశ్లేషకులు,మోటివేషనల్ స్పీకర్)
మొ:9704903463.

# మానవ సంబంధాలు




సాంకేతికత సౌలభ్యంలో హద్దుల హద్దులు

ఒకప్పుడు మనిషి మనిషి కోసం హద్దులు దాటి, ఎంత దూరమైనా ప్రయాణించి కలుసుకునే సంస్కృతి ఉండేది. బంధాల బలం, ఆప్యాయత, సాన్నిహిత్యం కోసం గంటల తరబడి నడిచి, ఊర్లు దాటి, కలవడం ఒక ఆనందంగా ఉండేది. ఆ రోజుల్లో మనసులు కలిసేందుకు శారీరక దూరాలు అడ్డంకి కాదు. కానీ, ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత సౌలభ్యం మన ముందు అనేక తలుపులు తెరిచినా, మానవ సంబంధాల్లో కొత్త హద్దులు ఏర్పడుతున్నాయి. ఒకరినొకరు కలవడానికి సులభమైన మార్గాలు ఉన్నప్పటికీ, ఆర్థిక తారతమ్యాలు, సామాజిక అంతరాలు, వ్యక్తిగత ఆకాంక్షలు కొత్త అడ్డంకులుగా మారుతున్నాయి. ఈ సందర్భంలో, సాంకేతికత మనిషిని దగ్గర చేసిందా లేక దూరం చేసిందా అన్న ప్రశ్న ఆలోచింపజేస్తోంది.

**సాంకేతికత సౌలభ్యం: వరమా శాపమా?**

స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్, వీడియో కాల్స్, సోషల్ మీడియా వంటి సాంకేతిక ఆవిష్కరణలు భౌగోళిక దూరాలను అధిగమించాయి. ఒకప్పుడు లేఖల ద్వారా, టెలిఫోన్ బూత్‌లలో గంటల తరబడి వేచి ఉండి కలుసుకునే సందర్భాలు ఇప్పుడు కేవలం ఒక క్లిక్‌తో సాధ్యమవుతున్నాయి. జూమ్, వాట్సాప్, గూగుల్ మీట్ వంటి సాధనాలు వ్యక్తులను ఎప్పుడైనా, ఎక్కడైనా కలవడానికి వీలు కల్పించాయి. కానీ, ఈ సౌలభ్యం ఉన్నప్పటికీ, మనుషుల మధ్య భావోద్వేగ అనుబంధం తగ్గుతోంది. స్క్రీన్‌పై కనిపించే ముఖాలు, టెక్స్ట్ సందేశాలు ఆ ఆత్మీయ స్పర్శను ఇవ్వలేకపోతున్నాయి. సాంకేతికత సమయాన్ని ఆదా చేసినా, మనసుల మధ్య అంతరాన్ని పెంచుతోంది.

**ఆర్థిక తారతమ్యాలు: కొత్త హద్దులు**

ఈ డిజిటల్ యుగంలో ఆర్థిక స్థితిగతులు మానవ సంబంధాలను బలంగా ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతికత సౌలభ్యం అందరికీ సమానంగా అందుబాటు లో లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీ, స్మార్ట్ ఫోన్లు, డిజిటల్ నైపుణ్యాలు లేని వారు ఈ ఆధునిక సౌకర్యాల నుంచి వెనుకబడుతున్నారు. ఉదాహరణకు, నీతి ఆయోగ్ నివేదిక (2023) ప్రకారం, భారతదేశంలో 40% గ్రామీణ జనాభా ఇప్పటికీ నమ్మదగిన ఇంటర్నెట్ సౌకర్యం లేకుండా ఉంది. ఇది సామాజిక, ఆర్థిక అసమానతలను మరింత పెంచుతోంది. ధనిక వర్గాలు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ సంబంధాలను నిర్వహిస్తుంటే, పేద వర్గాలు ఈ డిజిటల్ గ్యాప్‌లో చిక్కుకుని, సంబంధాలను కొనసాగించడంలో వెనుకబడుతున్నారు.

అంతేకాదు, ఆర్థిక తారతమ్యాలు సామాజిక హోదాను ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక స్థితి బాగున్నవారు తమ సామాజిక వర్గంలోని వారితోనే సంబంధాలు కొనసాగించడానికి ఇష్టపడుతున్నారు. ఈ పోకడలో, పేదలు, మధ్యతరగతి వారు తమ ఆర్థిక స్థితిని పోల్చుకుంటూ, సంబంధాలను ఆర్థిక అవసరాల ఆధారంగా ఎంచుకుంటున్నారు. ఒకప్పుడు ఆత్మీయత, ఆప్యాయత ఆధారంగా ఏర్పడిన సంబంధాలు ఇప్పుడు లాభనష్టాల లెక్కలతో కొలవబడుతున్నాయి.

**సామాజిక హద్దులు: కొత్త అడ్డంకులు**

సాంకేతికత సౌలభ్యం పెరిగినా, సామాజిక హద్దులు మనుషుల మధ్య అంతరాన్ని పెంచుతున్నాయి. సోషల్ మీడియా వేదికలు వ్యక్తులను కలవడానికి సులభతరం చేసినప్పటికీ, అవే వేదికలు పోలికలను, అసూయను, ఆడంబరాలను పెంచుతున్నాయి. ఒకరి జీవన శైలి, ఆర్థిక స్థితి, విజయాలను పోల్చుకోవడం వల్ల సంబంధాలు ఉపరితలంగా మారుతున్నాయి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో చూపించే ఆడంబర జీవనశైలి వాస్తవ జీవితంలో అంతరాలను సృష్టిస్తోంది. ఈ కృత్రిమ హద్దులు మనుషుల మధ్య నిజమైన సంభాషణలను, ఆత్మీయతను తగ్గిస్తున్నాయి.

అంతేకాదు, ఆధునిక జీవనశైలిలో సమయం ఒక పెద్ద అడ్డంకిగా మారింది. ఉద్యోగాలు, వ్యాపారాలు, వ్యక్తిగత ఆకాంక్షలు వ్యక్తులను ఎంతగా బిజీగా ఉంచుతున్నాయో, సంబంధాలను నిర్వహించడానికి సమయం కేటాయించడం అంతే కష్టమవుతోంది. ఒకప్పుడు గంటల తరబడి కలిసి మాట్లాడుకునే సంప్రదాయం ఇప్పుడు వాట్సాప్‌లో ఒక "హాయ్" లేదా ఈమోజీతో ముగుస్తోంది. ఈ ఉపరితల సంబంధాలు నిజమైన ఆత్మీయతను భర్తీ చేయలేకపోతున్నాయి.

**పరిష్కార మార్గాలు: హద్దులను దాటడం**

సాంకేతికత సౌలభ్యం మనిషిని దగ్గర చేసేందుకు ఉద్దేశించబడినప్పటికీ, ఆర్థిక, సామాజిక హద్దులు కొత్త అడ్డంకులుగా మారాయి. ఈ సమస్యలను అధిగమించడానికి కొన్ని చర్యలు అవసరం. మొదట, డిజిటల్ సౌలభ్యం అందరికీ సమానంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీ, డిజిటల్ నైపుణ్యాల శిక్షణను పెంచడం ద్వారా ఈ గ్యాప్‌ను తగ్గించవచ్చు. రెండవది, సామాజిక మీడియా వేదికలను ఆత్మీయ సంబంధాలను పెంచడానికి ఉపయోగించాలి, పోలికలను పెంచడానికి కాదు. వ్యక్తిగతంగా కలవడానికి సమయం కేటాయించడం, నిజమైన సంభాషణలను ప్రోత్సహించడం ద్వారా సంబంధాలను బలోపేతం చేయవచ్చు.

అంతిమంగా, మనిషి మనిషి కోసం హద్దులు దాటడం ఒక సంస్కృతిగా కొనసాగాలంటే, ఆర్థిక, సామాజిక తారతమ్యాలను తగ్గించడం అవసరం. సాంకేతికత ఒక సాధనంగా మాత్రమే ఉండాలి, సంబంధాలను నిర్వచించే అడ్డంకిగా కాదు. ఒకరినొకరు కలవడం, ఆత్మీయతను పంచుకోవడం వంటి మానవీయ విలువలను మనం మరచిపోకూడదు. ఈ డిజిటల్ యుగంలో కూడా, మనసులు కలిసే సంస్కృతిని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉంది.

కలం : తన్వీ హైదరాబాద్, 7093938342

## భారత్- కెనడా సంబంధాలు
# తిరిగి చిగురించేనా!?





కెనడా రాజధాని ఒట్టావాలో చాలా రోజుల ఊహాగానాల తర్వాత, కెనడా ప్రధాని మార్క్ కార్నీ రాబోయే జీ7 సదస్సుకు మోదీని ఆహ్వానించారు. భారత్ ప్రపంచ సరఫరా గొలుసులో ...ఇతర ముఖ్యమైన భౌగోళిక రాజకీయ విషయాలలో కీలక పాత్ర పోషిస్తుందని కార్నీ చెప్పారు. ట్రూడో హయాంలో అస్తవ్యస్తంగా ఉన్న భారత - కెనడా సంబంధాలు ఇప్పుడైనా సరైన దారిలోకి వస్తాయని అనిపిస్తోంది. అయితే, ఒట్టావా సమావేశంలో సభ్య దేశాలు నిజాలు తెలుసుకోవాలి, ఖలిస్తానీ సమూహాలు భారత్‌కు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న విషయం తెలిసిందే. కనీసం ఈ సందర్భంలోనైనా వాస్తవాలు గ్రహించి తగిన చర్యలు తీసుకుంటేనే ఈ సంబంధాలు పూర్తిగా సుహృద్భావంగా మారతాయి.గతంలో భారత్ ఎన్ని వివరణలు ఇచ్చినా ట్రూడో ఈ సమస్యను గుర్తించడానికి నిరాకరించాడు. దీనికి ప్రధాన కారణం అతని కూటమి భాగస్వామి. ఖలిస్తాన్ అనుకూల జగ్‌మీత్ సింగ్. హర్దీప్ సింగ్ నిజ్జర్ మరణానికి భారత ప్రభుత్వ ఏజెంట్లు కారణం అంటూ కెనడా పార్లమెంటులో ఎలాంటి ఆధారం చూపకుండా ట్రూడో చేసిన అసంబద్ధ ఆరోపణలు భారత - కెనడా సంబంధాలను దిగజార్చాయి. అదృష్టవశాత్తూ, కార్నీ ఇప్పుడు రెండు దేశాల మధ్య సంభాషణలు తిరిగి ప్రారంభమయ్యాయని చెప్పారు. ఇది మంచి పరిణామం. కానీ, కెనడాలో ఖలిస్తానీలు రెండు ప్రధాన రాజకీయ పార్టీలపై ప్రభావం చూపుతున్నందున, భారత్ యొక్క న్యాయమైన ఆందోళనలపై సునిశితత లోపించే ప్రమాదం ఉంది.

పహల్గామ్ ఉగ్రదాడి అలాగే ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత్ ఉగ్రవాదంపై కఠినమైన వైఖరిని స్పష్టం చేసింది. ఇది చర్చకు తావులేని విషయం. ఖలిస్తానీ సమూహాలు పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చే ఉగ్రవాద సంస్థలతో సమన్వయం చేస్తున్నాయని తగిన ఆధారాలు ఉన్నాయి. 2021లో హడ్సన్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం, పాకిస్తాన్ నుండి నిధులు, మద్దతు, సైనిక శిక్షణ పొందే ఖలిస్తానీ - కాశ్మీరీ సమూహాల సంబంధాన్ని హైలైట్ చేసింది. కాబట్టి, భారత భద్రతకు సంబంధించిన తీవ్రమైన ఆందోళనలు ఇప్పటికీ తాజాగా అలాగే ఉన్నాయి.

కెనడాకు, ట్రూడో పరిపాలన వాషింగ్టన్-ఒట్టావా సంబంధాలను అస్తవ్యస్తం చేసిన నేపథ్యంలో, భారత్‌తో పరస్పర ప్రయోజనకరమైన సంబంధాలు ఇప్పుడు ముఖ్యం. ట్రంప్ సుంకాలను ఆయుధంగా ఉపయోగించే ధోరణి కూడా ఈ సహకారానికి కారణం. కెనడా సహజ వనరుల శక్తి కేంద్రం. భారత్‌కు ఆ వనరులు అవసరం. అలాగే, ఆర్కిటిక్‌లో వనరుల కోసం వ్యూహాత్మక పోటీ జరుగుతున్న నేపథ్యంలో రెండు దేశాలు కీలక పాత్ర పోషించగలవు. జీ7 అధ్యక్ష దేశంగా, కెనడా తన స్వప్రయోజనాల కోసం మోదీని 2019 నుండి ఆహ్వానిస్తోంది. భారతీయ దయాస్పోరా కారణంగా రెండు దేశాల మధ్య ప్రజల సంబంధం ఇప్పటికే బలంగా ఉంది. ఇప్పుడు వ్యూహాత్మక సంబంధాన్ని సరిచేయడానికి సమయం ఆసన్నమైంది.

భారత విద్యార్థులకు రక్షణ, ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలను కెనడా పునరుద్ధరణ చేయాలి.తిరిగి అపోహలు, అపార్థాలు తొలగి అన్ని విషయాలలోనూ పరస్పర నమ్మకం, సహకారం పునరుద్ధరణ పూర్తి స్థాయిలో జరగాలి.పూర్వం వలే ఇరుదేశాల మధ్య సంబంధాలు సజావుగా సాగేందుకు ప్రస్తుత కెనడా నూతన ప్రధాని మార్క్ కార్నీ అన్ని విధాలా చర్యలు తీసుకోవాలి. భారత్ ఖలిస్తానీ ఉగ్రవాద చర్యలను ఎప్పుడూ క్షమించదు. ఇంకా కెనడా వారితో సంబంధాలు తెగతెంపులు చేసుకోకపోతే... భారత ప్రభుత్వ ప్రతిస్పందన కఠువుగానే ఉంటుంది.

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.
9849328496.



## జవాబు చెప్పేదెవరు?

పాలకపక్షం ప్రతిపక్షం
ఒకసారివాళ్ళు ఒకసారి వీళ్ళు
రెండూ పాలక పక్షాలే!

వాళ్ళ దోపిడీని వాళ్ళే
నువ్వు దొంగంటే నువ్వుదొంగని
బయటపెడు తుంటారు!

వీళ్ళనుంచి నేర్చుకొనేది?
దొరికింది దొరికినట్టు నొక్కేద్దాం!
యధారాజా తధాప్రజా!

ఇంతేకదా సమాజం తీరు!
మంచిపనులు చేసేదెవరు?
చేసినా చెయ్యనిచ్చే దెవరు?

అందుకే వీళ్ళ పాలనకు
"దోపిడీరాజ్యం దొంగల రాజ్యం"
అన్న నానుడి నడుస్తోంది!

మార్చాలని ప్రగతిశీలురు
ప్రయత్నాలు చేస్తుంటారు!
ముందుకు పోనిచ్చేదెవరు?

ఆ దొంగలంతా కలిసి
'వీళ్ళను' దొగల్ని చేస్తారు!
ఎన్కౌంటర్లకుగురిచేస్తారు!

ఇదీ సమాజ జీవన దృశ్యం!
స్వాతంత్ర్య సాధన తర్వాత
ఒక్క'నోబెల్'సాధించారా?

కులాలు మతాలు దేవుళ్ళు
పుష్కరాలు, కుంభమేళాలు
వీటినిస్వాగతించేప్రభువులు!

ప్రభువులే మూఢవిశ్వాసులు!
నోబెల్స్ ఎలావస్తాయి?
నాప్రశ్నకుజవాబుచెప్పేదెవరు?

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

జనంసాక్షి

# లాస్ ఏంజిల్స్‌లో సంక్షోభం




లాస్ ఏంజిల్స్, హాలీవుడ్ గ్లామర్‌కు, సాంస్కృతిక శోభకు పేరుగాంచిన మహానగరం.2025 జూన్‌లో చెలరేగిన అడవి మంటలు, సామాజిక అశాంతి, రాజకీయ ఉద్రిక్తతలతో సంక్షోభంలో కూరుకుపోయింది. ఈ వ్యాసం లాస్ ఏంజిల్స్‌లోని ప్రస్తుత పరిస్థితిని, దాని కారణాలను, అమెరికాలోనూ, అలాగే ప్రపంచ మీడియా భిన్న దృక్పథాలను విమర్శనాత్మకంగా పరిశీలన చేస్తుంది. ప్రస్తుతం లాస్ ఏంజిల్స్‌ను వణికిస్తున్న ప్రధాన సమస్య 2025 ప్రారంభంలో సంభవించిన పాలిసేడ్స్, ఈటన్ అడవి మంటలు. ఈ మంటలు 12,000కి పైగా నిర్మాణాలను ధ్వంసం చేసింది. కనీసం 29 మంది ప్రాణాలు పోయాయి. దీర్ఘకాలంగా కొనసాగిన పొడి వాతావరణం, వాతావరణ మార్పులు ఈ మంటలకు ఆజ్యం పోశాయి. జనవరి చివరి వరకు గణనీయమైన వర్షం లేకపోవడం, గాలులతో కూడిన ఎరుపు జెండా హెచ్చరికలు మంటల వ్యాప్తికి దోహదపడ్డాయి. శాస్త్రవేత్తలు దీనిని "వాతావరణ ఊగిసలాటం"గా అభివర్ణించారు. ఇది వేడెక్కుతున్న వాతావరణంలో తడి నుండి పొడి పరిస్థితులకు వేగంగా మారడం. ఈ విపత్తు బీమా నష్టాలు బిలియన్ల డాలర్లకు చేరవచ్చని అంచనా, కాలిఫోర్నియా ఆస్తి బీమా మార్కెట్‌ను మరింత ఒత్తిడిలోకి నెట్టింది. ఈ పర్యావరణ విపత్తుతో పాటు, ట్రంప్ రెండో సారి అమెరికా అధ్యక్షుడుగా వచ్చిన తర్వాత ఫెడరల్ ప్రభుత్వ చర్యల వల్ల ఈ ప్రాంతంలో సామాజిక, రాజకీయ అశాంతి తలెత్తింది. 2025 జూన్‌లో, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆధ్వర్యంలో "నీడలో ఉన్న వలసదారులను" లక్ష్యంగా చేసికొని కఠినమైన వరుస దాడులు జరిగాయి. అందుకు వ్యతిరేకంగా శాంతి యుతంగా నిరసనలు పెరిగాయి. ఈ ఆందోళనా కారులను అణచివేసేందుకు 2,000 నేషనల్ గార్డ్ సైనికులు, 700 మెరైన్స్‌ను లాస్ ఏంజిల్స్‌కు పంపారు. ఈ దాడుల్లో డజన్ల మంది అరెస్టయ్యారు. ఫలితంగా నిరసనలు మరింతగా ఉద్ధృతమయ్యాయి. నిరసనకారులు హైవేలను అడ్డుకున్నారు. ఆటోనమస్ వాహనాలను తగలబెట్టారు. రక్షణ అధికారుల నుండి భాష్పవాయువు, మిరియాల స్ప్రేతో ఎదుర్కొన్నారు. కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ ఈ జాతీయ సైనిక దళాల మోహరింపును "చట్టవిరుద్ధం, అనైతికం" అని ఖండించారు. ఫెడరల్ ప్రభుత్వంపై దావా వేయనున్నట్లు ప్రకటించారు. ఇది రాష్ట్ర-ఫెడరల్ మధ్య విభేదాలను బయటపెట్టింది. ఈ అశాంతి వలస విధానాలు, అసమానత, సంస్థలపై అపనమ్మకం వంటి సమస్యలను ప్రతిబింబిస్తోంది.రాష్ట్ర గవర్నర్ నిర్ణయం లేకుండా ఫెడరల్ సైనిక దళాలు రాష్ట్రంలో కి ప్రవేశించి నేరుగా సైనిక చర్యలు తీసుకోవటం అమెరికా సంయుక్త రాష్ట్రాల హక్కులకు భంగకరం, రాజ్యాంగ ఉల్లంఘనగా భావిస్తున్నారు.ఇది అరుదైన సంఘటన.

**ట్రంప్ ఆదేశాలు:**

మాస్కుల్లో ఉన్న ఆందోళనకారులను అరెస్ట్ చేయాలని అమెరి కా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం జరిగిన ఆందోళనల్లో మాస్క్ వినియోగాన్ని ఆయన నిషేధించారు. గత కొన్నాళ్లుగా ట్రంప్ ను బద్ధవిరోధిలా ప్రవర్తిస్తున్న మస్క్ తాజాగా లాస్ ఏంజెల్స్ నేషనల్ గార్డులను రంగంలోకి దింపాలనే ట్రంప్ నిర్ణ యాన్ని సమర్థించడం విశేషం.గత రెండు, మూడు రోజులుగా ఎలాన్ మస్క్, డోనాల్డ్ ట్రంప్ పరస్పరం దూషించు కున్న వార్తలు దుమారం రేపాయి.

**రాజకీయంగా దుమారం..**

వలసదారుల అరెస్టు నేపథ్యంలో అధ్యక్షుడు ట్రంప్, లాస్ ఏంజెల్స్ స్థానిక నాయకత్వం మధ్య ఘర్షణ కూడా కూడా పెరుగుతోంది. శాంతియుతంగా ఆందోళనలు జరుతున్న వారిని అరెస్టు చేయడం, టియర్ గ్యాస్ బుల్లెట్స్ ఉపయోగించించటం, గవర్నర్ అనుమతి లేకుండా ఫెడరల్ రిజర్వ్ సైనిక బలగాలు దించటం... మొదలైన ట్రంప్ వ్యవహారశైలిని తప్పుబడుతున్నట్టు లాస్ ఏంజెల్స్ నగర మేయర్ కరెన్ బాస్ పేర్కొన్నారు. కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ కూడా ట్రంప్ చర్యలను ఖండిం చారు. ఇది ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే చర్యగా అభివర్ణించారు.

**ఆందోళనా ఉధృతి ఎందుకంటే?**

ఈ ఆందోళనలకు ప్రధాన కారణం ఫెడరల్ రక్షణ దళాలు చేస్తున్న అరెస్టులు. రోజుకు దాదాపు 2వేల మందిని అరెస్టు చేస్తున్నారు. అయితే వారి లక్ష్యం రోజుకు 3వేల మందిని అరెస్టు చేయడమే కారణమని తెలుస్తోంది. ఈ అరెస్టు లకు వ్యతిరేకంగా చాలా మంది ప్రజలు మెక్సికన్ జెండాలు పట్టుకొని, నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఆందోళన చేస్తున్నారు. ఈ సంక్షోభం వెనుక కారణాలు బహుముఖం. అడవి మంటలకు దీర్ఘకాల కరవు, భూమి నిర్వహణ లోపాలు, మంటలను అరికట్టడానికి తక్కువ నీటి ఒత్తిడి వంటి సాంఘిక, మానవ కారణాలు ఉన్నాయి. సామాజిక అశాంతికి ఫెడరల్ దురాక్రమణ, ఆదాయాల అసమానత, గృహ సంక్షోభం కారణం. లాస్ ఏంజిల్స్‌లో నిరాశ్రయుల సమస్య, పోలీసింగ్‌పై చర్చలు ఈ అసంతృప్తిని మరింత రాజుకొనేలా చేస్తున్నాయి.

మీడియా కవరేజ్‌లో భిన్న దృక్పథాలు కనిపిస్తాయి. లాస్ ఏంజిల్స్ టైమ్స్, ఏబీసీ న్యూస్ మీడియా వంటి సంస్థలు అమెరికా అగ్ని మంటల ప్రభావాల స్థాయి, మానవ నష్టాలను వివరంగా చూపాయి. లాస్ ఏంజిల్స్ టైమ్స్, భద్రత కారణంగా నిర్వాసితులను తిరిగి గ్రామాలకు అనుమతించని విషయాన్ని గుర్తించింది. ఏబీసీ న్యూస్ "సోక కల స్టాంగ్" నిధి సేకరణల ఆరోపణలుపై సమాజ స్పందనగా చూపింది. అయినా, "ది నేషన్" ప్రకారం, కొన్ని కవరేజ్ లలో వాతావరణ సంక్షోభంతో మంటల సంబంధాన్ని సరిగ్గా చూపలేదు. లాస్ ఏంజిల్స్ ,టైమ్స్‌లు రాసిన "ఫాసిల ఇంధన కంపెనీలు మంటలకు బీజం వేశాయి" అనే వ్యాఖ్య గుర్తింపు పొందింది.

అంతర్జాతీయంగా, గార్డియన్, రాయిటర్స్ మీడియా సంస్థలు మంటలు, నిరసనలను కవర్ చేశాయి. గార్డియన్ నేషనల్ గార్డ్ మోహరింపును సర్వాధికార (నియంతృత్వ) ధోరణిగా, రాయిటర్స్ హింసాత్మక ఘర్షణలను వివరించాయి. అయితే, బిలీ క్రిస్టల్, పారిస్ హిల్టన్‌ల గృహ నష్టాలపై సంచలన కవరేజ్ సేవ కార్మికుల, అణగారిన వర్గాల సమస్యలను కప్పిపుచ్చిందని న్యూయార్క్ టైమ్స్ గుర్తించింది. ఎలన్ మస్క్ లాంటి వారి తప్పుడు ప్రచారాలు కూడా గందరగోళం సృష్టించాయని పేర్కొంది . దీనిని బీబీసీ, గార్డియన్ ఖండించాయి.

విమర్శనాత్మక విశ్లేషణలో, కొన్ని మీడియా సంస్థలు లోతైన కవరేజ్ ఇచ్చినా, వాతావరణ నాశనం, సామాజిక అసమానత వంటి మూల కారణాలను తక్కువగా చూపించాయి. సెలబ్రిటీ కష్టాలు, రాజకీయ వివాదాలపై దృష్టి సమస్యల తీవ్రతను తగ్గిస్తోంది. నిరసనలను ధర్మపోరాటం లేదా గందరగోళంగా చిత్రీకరించడం రాజకీయ విభజనను ప్రతిబింబిస్తోంది.

చివరిగా, 2025 జూన్‌లో లాస్ ఏంజిల్స్ పర్యావరణ విపత్తు, సామాజిక అశాంతితో అల్లాడుతోంది. అమెరికా, అంతర్జాతీయ మీడియా దీని స్థాయిని చూపినప్పటికీ, మూల కారణాలు, అణగారిన గొంతులపై తక్కువ దృష్టి పెడుతుననాయి. వాతావరణ నరమేధం, సామాజిక న్యాయం, రాజకీయ వేర్పాటును పరిష్కరించే విశ్లేషణాత్మక చర్చ అవసరం, తద్వారా లాస్ ఏంజిల్స్ కష్టాలు కేవలం తాత్కాలిక వార్తలకే పరిమితం కాకుండా నిజమైన మార్పును తీసుకురాగలవు.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య




**శామీర్‌పేట్, జూన్ 10 (జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని బడిడు పిల్లలందరినీ ప్రభుత్వ పాటశాలలో చేర్పించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యాంజాల్‌లో ఐదవరోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి కరపత్రాల పంపిణీ చేసి ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు,ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనంలాంటి ఎన్నో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తల్లిదండ్రు లకు వివరించి తమ పిల్లలను పాఠశాలలోచేర్పించ వలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పెండం లక్ష్మీనారాయణ ,కళా మండలి అధ్యక్షులు యన్ వై అశోక్ ,అమ్మ ఆదర్శ పాటశాల చైర్మన్ కట్ట మీనా కుమారి ,జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు బాలేష్ ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయులు తిరుమల ప్రసాద్, శశిరేఖ, రమేష్ చంద్ర ,మంజులత ,ప్రశాంత్ నాయక్ ,నాగ లక్ష్మి ,జ్యోతి ,నిర్మల ,రవీంద్ర చారి ,శివలక్ష్మి ,లలిత ,మమత ,రాఖి ,తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి పెద్దపీట



**హయత్‌నగర్, జూన్ 10 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్, జడ్జస్ కాలనీ ఫేస్-1 లో 54,40,000 లక్షల నిధుల రూపాయ లతో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కార్యక్రమం లో పరిసర కాలనీల సంక్షేమ నాయకు లతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యటించి, జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందూ స్మశాన వాటిక లో అన్ని హంగులతో సీ.సీ రోడ్లు, గార్డెన్, గ్రానైట్ తో నిర్మాణం, పెయింటింగ్, ఎలక్ట్రికల్ వర్క్, కావాల్సిన ప్లంబింగ్ సామాగ్రి తదితర పనుల ఆధునికత తో స్మశాన వాటికను అందుబాటు లోకి తీసుకొస్తామని వారు తెలిపారు. జడ్జస్ కాలనీ ఫేస్-1, జడ్జస్ కాలనీ, శుభోదయ కాలనీ, విజయశ్రీ కాలనీ, చిత్రసీమ కాలనీ, హిమపురి కాలనీ, సహారా స్టేట్స్, చండీశ్వరి కాలనీ, కమలానగర్ తదితర కాలనీల సంక్షేమ నాయకులు కలిసి ఆటోనగర్ ప్రాంత మన్సూరాబాద్ హిందూ స్మశాన వాటిక కు కమిటీ వేసి, వాచ్ మ్యాన్ ను నియమించాలని వారు కార్పొరేటర్ కు సూచించారు. మన్సూరాబాద్ కాటి కాపరులు దహన సంస్కారాల కు అడ్డగోలుగా నగదు తీసుకోవద్దని, స్మశాన వాటికలో కాష్టం మాత్రమే చేయాలని, బొందలు అస్సలు పెట్టకూడదని లేదంటే చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ నాయకులు సయ్యద్ జానీ, దామోదర్ గౌడ్, మోహన్ రెడ్డి, బిక్షపతి, శ్రీశైలం యాదవ్, రాములు, బద్రీనాథ్, షణ్ముఖ చారి, వెంకటేశ్వర్ రెడ్డి, యాదయ్య, జనార్దన్ రావు, వెంకటేశం, సుకుమార్, శివ, అనిల్, బిజెపి నాయకులు ఆదినారాయణ రెడ్డి, మొరిశెట్టి సంతోష్ కుమార్, రాఘవేందర్, పాతూరి శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేసుకోవద్దు

- ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకోవాలి
- ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, జూన్ 10 (జనంసాక్షి) :** ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేసుకోవద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. చేవెళ్ళ మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక లో భాగంగా ప్రజా రోగ్య సిబ్బందికి మరియు మెప్మ సభ్యులకు నిర్వహించిన వైద్య శిబిరాన్ని రాష్ట్ర మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీమతి ఐఎఎస్ టికె శ్రీదేవి తో కలిసి ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీ సిబ్బంది ఆరోగ్యంగా ఉన్నపుడే వార్డు ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్గారి జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మర్పల్లి కృష్ణా రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, గుండాల రాములు, మాజీ ఉప సర్పంచ్ గంగి యాదయ్య, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి తల్లి, కొడుకుపై దాడి



**పరిగి, జూన్ 10 (జనం సాక్షి) :** పరిగి మండల పరిధిలోని రాపోలు గ్రామంలో దారుణ హత్య జరిగింది. గండు నర్సమ్మ (60) అనే మహిళ, ఆమె కొడుకు రాజేందర్ పై అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ దాడిలో మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, రాజేందర్ కు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అక్కడి నుండి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. దుండగులు కత్తులతో దాడి చేసినట్టు తెలుస్తోంది. దాడికి సంబంధించి నలుగురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. దాడిలో తీవ్రంగా గాయపడ్డ రాజేందర్ వృత్తి రిత్యా ప్రభుత్వ ఉపాధ్యాయుడు.గత కొన్నేళ్లుగా భార్యతో దూరంగా ఉంటున్నాడు.భార్య కు చెందిన బంధువులు దాడి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటాం

- టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**బోడుప్పల్, జూన్ 10 (జనంసాక్షి) :** ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన ధ్యేయమని టిపిసిసి ఉపాధ్యక్షులు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజలకిచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందన్నారు.బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్సీ బస్తీ, మాల బస్తీ, యాదవ బస్తీలలో పెంకుటిళ్లు లేకుండా స్లాబ్లతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థికస హాయాన్ని అందించేవిధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించడానికి తనవంతు కృషి చేస్తానని వజ్రేశ్ యాదవ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైనవారంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పేదల స్వంత ఇంటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చె స్తోందన్నారు. 28వ డివిజన్లో అర్హులైన పేదవారందరికి ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిపొందేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్ శైలజకు సూచించారు.అదేవి ధంగా కార్పొరేషన్ పరిధిలోని 13, 27 డివిజన్లలో కూడా వజ్రేశ్ యాదవ్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపనులకు భూమి పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి వజ్రేశ్ యాదవ్ ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు.బో డుప్పల్లో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కవి షనర్ ఏ. శైలజ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపోలు రాములు.బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్. మాజీ కార్పొరేటర్లు చీరాల నర్సింహ, దానగాళ్ల అనిత యాదగిరి. కొత్త చందర్ గౌడ్, ఎ. బొమ్మక్ కళ్యాణ్. సుమన్ నాయక్, పద్మా రెడ్డి, కీసర గుట్ట బోర్డు సభ్యులు రాపోలు పెద్దశంకరయ్య, సీనియర్ నాయకులునత్తిమైసయ్య, పులకండ్ల జంగా రెడ్డి, దానగల్ల యాదగిరి. పి.హరినాథ్ రెడ్డి. తోటకూర రజిత రాజుయాదవ్. లింగంపల్లి వెంకటేష్ గౌడ్, మున్సిపల్ డిఈఈ చిరంజీవి, జిల్లా హౌజింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణమూర్తి, ఏఈ అల్లాజీ. ఇందిరమ్మ ఇళ్ల కమిటి సభ్యులు మధుసూధన్ రెడ్డి, చీరాల జంగయ్య, చీరాల లక్ష్మి. రాపోలు అనురాధ, రాపోలు ఉపేందర్, రాపోలు రామస్వామి. సంజీవ, రాపోలు రమేశ్ లతో పాటు వివిధ కాలనీ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ముగిసిన టెక్నికల్ టీచర్స్ కోర్సు




**కరీంనగర్, జూన్ 10 (జనంసాక్షి) :** చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి అని, అప్పుడే ఎంచుకున్న రంగంలో విజయం సాధిస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో 42 రోజులుగా నిర్వహిస్తున్న టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్స్ ముగింపు కార్యక్రమం మంకమ్మ తోటలోని ప్రభుత్వ (ధన్గర్ వాడి) పాఠశాలలో మంగళవారం జరిగింది. టైలరింగ్, డ్రాయింగ్, ఎంబ్రాయిడరీ విభాగాల్లో శిక్షణ పొందిన 769 మంది సిద్ధం చేసిన పలు రకాల ఆర్ట్ క్రాఫ్ట్, డ్రెస్ మెటీరియల్, పెయింటింగ్స్‌తో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ తిలకించిన కలెక్టర్ శిక్షణ పొందిన వారి సృజనాత్మకతను అభినందించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లాలో కూడా ఉందని, 769 మంది శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న మెళకువలతో నైపుణ్యాన్ని కొనసాగించాలని అన్నారు. అంగన్వాడి, బాలసదన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావలసిన డ్రెస్ మెటీరియల్ కుట్టి ఇవ్వడం ద్వారా టైలరింగ్ లో నైపుణ్యం సాధించడంతో పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాయం చేసిన వాళ్లు కూడా అవుతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు కావలసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ శిక్షణ పొందిన వారు తయారు చేయవచ్చని సూచించారు. ఆర్ట్ క్రాఫ్ట్ లో నైపుణ్యం ఉన్నవారు జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. నేటి రోజుల్లో చదువు మాత్రమే కాకుండా జీవన నైపుణ్యం తప్పనిసరిగా మారిందని అన్నారు. టెక్నికల్ రంగానికి ఎంతో విలువ ఉందని తెలిపారు. అనంతరం కోర్సును విజయవంతంగా పూర్తి చేసి ప్రతిభ చాటిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డి.ఈ.ఓ ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, సూపరింటెండెంట్ నరసింహ స్వామి, ఏసీజీ సంధ్యారాణి, కోర్స్ డైరెక్టర్ రామస్వామి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, నాగేశ్వరరావు, ధన్గర్‌వాడి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ప్రమోద, కేఎస్.అనంతాచార్య, గాజుల రవీందర్ పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు



**మోమిన్‌పేట, జూన్ 10 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కొత్త ఆర్ఆర్ 2025 చట్టం అమలులో మంగళవారం భాగంగా మండలంలోని గోవిందపూర్ రామ్నాథ్ గుడిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సు లు మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి తహసిల్దార్ రవీందర్ ఆధ్వర్యంలో నిర్ణయించారు ఈ సందర్భంగా వై మహేందర్ రెడ్డి తహసిల్దార్ రవీందర్ మాట్లాడుతూ ఈ సదస్సులో రైతులు తమ భూ సమస్యలను దరఖాస్తుల రూపంలో తహసిల్దార్ కు నేరుగా రైతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు గోవర్ధన్ గౌడ్ సరిత మహేష్ గౌడ్ రాజు సునీత అలివేలు రాందాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సినీనటి



**రాజేంద్రనగర్, జూన్ 10 (జనం సాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలనతో స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గాడు పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మణికొండకు చెందిన సినీనటి మధుకృష్ణ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్ ఆమెకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి తాను పార్టీలో చేరుతున్నానని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారంటే, అది కేవలం ఆయన చేస్తున్న ప్రజాసేవ వల్లే సాధ్యమైందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ, ఏ బాధ్యత ఇచ్చినా నిర్వర్తిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.జితేంద్ర, మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ రెడ్డి, పురుషోత్తం, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## తీర్థయాత్రకు వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల

- బంగారు ఆభరణం నగదు చోరీ
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కుషాయిగూడ పోలీసులు



**కాప్రా, జూన్ 10 (జనం సాక్షి) :** తీర్థయాత్రలకు వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల చేసిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. కుషాయిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏపీఐఐసీ కాలనీ హెచ్.పీ కాలనీ నివసిస్తున్న పి రవీందర్ ఇంటికి తాళం వేసి ఈనెల ఐదున తన కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రలకు వెళ్లాడు. తీర్థయాత్రలు ముగించుకొని తిరిగి రాత్రి 10:20 గంటలకు పర్యటన ముగించుకుని ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి చేరుకున్నారు. తన ఇంటి ప్రధాన తలుపు తాళం పగిలిపోయి ఉండటం గమనించిన అతను ఇంట్లోకి ప్రవేశించినప్పుడు బీడ్ రూమ్ లో ఉన్న బీరువా విరిగిపోయి ఉండటం, బట్టలు, ఇతర వస్తువులు చెల్లాచెదురుగా ఉండటం గమనించాడు. బీరువా ను తనిఖీ చేయగా బంగారు వస్తువులు అనగా 1) 1.5 లక్షల రూపాయల నగదు, 2బి బంగారు నల్ల బీడ్ గొలుసు సుమారు 5 1/2 తులాలు 3) బంగారు వేలు ఉంగరాలు (వంకి) మరియు ఇతర వస్తువులు సుమారు 1 1/2 తులాలు, 4) బంగారు మెడ చైల్ సుమారు 1 తులాలు, 5) చెవి ఉంగరాలు 1/2 తులాలు, 6) బంగారు మెడలు సుమారు 2 1/2 తులాలు, 7) ముత్యం హారం 4 తులాలు, 8) బంగారు బంగాళాలు 3 1/2 తులాలు, 9) బంగారు బ్రాస్లెట్ 3 తులాలు 10) బంగారు బిస్కెట్ 5 తులాలు, 11) బంగారు రుద్రశక్ మాల 4 తులాలు, 12) బంగారు గొలుసు 1 తులం మరియు 13) సుమారు 2 కిలోల వెండి నగలు. గుర్తు తెలియని దొంగలు తన ఇంట్లోకి ప్రధాన తలుపు తాళం పగలగొట్టి లోపలికి నగలను దొంగిలించి ఉండడంతో పి శ్రీనివాస్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను నెరవేర్చాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శ పాలమాకుల జంగయ్య




**చేవెళ్ల, జూన్ 10 (జనంసాక్షి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల సిపిఐ మహాసభలు మండల పార్టీ కార్యదర్శి మల్గారి సత్తి రెడ్డి అధ్యక్షతనలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పైన మైనారిటీల పైన దాడులు పెరిగాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడా బాబులకు, బడా పారిశ్రామికవేత్తల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి పనిచేస్తుందన్నారు. ఎన్నికలకు రాకముందు విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి పౌరుడి అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తానన్న మోడీ 11 సంవత్సరాల ఆయన 11 రూపాయలు కూడా వేయలేని దుస్థితి నెలకొందని వాపోయారు. ఒకపక్క యువతీ యువకులకు ఉద్యోగాలు రాక చెడు విసరాలకు బానిసలై బలైపోవడం జరుగుతుందని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తారన్న మోడీ లక్ష ఉద్యోగాలు చేయలేదని తెలిపారు. అదే విధంగా రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, దానికి అనుగుణంగా ప్రజల యొక్క తరసరి ఆదాయం పెరగటం లేదని వాపోయారు. రోజురోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ప్రజల కొనుగోలు శక్తి పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రజలు చెల్లించే పన్నులు ఎక్కడ పోతున్నాయని ప్రశ్నించారు. చేవెళ్లలోని 75 వ సర్వే నెంబర్ లో సుమారు రెండున్నర సంవత్సరాల నుండి భూపోరాట చేస్తున్న మండల కేంద్రంలో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు మంచినీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం, మొబైల్ టాయిలెట్ సౌకర్యం కల్పించి పట్టాలు ఇవ్వాలని లేదా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. చేవెళ్ల మండల మహా సభలలో నూతన కమిటీని 27 మంది కౌన్సిల్ సభ్యులతో 11 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. రెండవసారి సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శిగా మల్గారి సత్తి రెడ్డిని, సహాయ కార్యదర్శులుగా ఎండి మక్బూల్, వడ్ల మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నుకోబడిన నూతన కమిటీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏమ్ ప్రభు లింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి సుభాన్ రెడ్డి, యం సుధాకర్ గౌడ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్, ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ, గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, నీలని ఎలీషా, కృష్ణ లలిత, మీనాక్షి, జయమ్మ, బాబురావు, పాపయ్య ,వినోద, ఒగ్గు సత్యనారాయణ, కృష్ణ చారి, పోచయ్య, అంజిరెడ్డి, మల్లారెడ్డి, వెంకటయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎస్సీ, ఎస్టీలకు అందాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**వనపర్తి బ్యూరో, జూన్ 10 (జనంసాక్షి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఎస్సీ, ఎస్టీలకు రావాల్సిన నిధులు, వాటాలు ఖచ్చితంగా వారికే అందే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.మంగళవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం సభ్యులు వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో చైర్మన్ సమీక్ష నిర్వహించారు.ఎస్సీ ఎస్టీ చైర్మన్ ఐడిఓసికి చేరుకోగానే జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అదనపు కలెక్టర్లు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ జిల్లాలోని ముఖ్యమైన శాఖల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఎస్సీ ఎస్టీలకు దక్కాల్సిన వాటా దక్కిందా లేదా అనే వివరాలు ఆరా తీసారు. ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం విధిగా నిర్వహించాలని దానికి సంబంధించిన ఒక సంవత్సరము ప్రణాళిక ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. పౌర హక్కుల సమావేశము మొక్కుబడిగా కాకుండా గ్రామము చావడిలో లేదా పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులకు, మీడియా వాళ్లకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. పౌర హక్కుల సమావేశంలో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు వాటిని ఏ విధంగా పొందవచ్చు అనే విషయాలపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.దీనితో పాటు ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం తప్పకుండా నిర్వహించాలని, లేని పక్షంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద వచ్చే నిధులను ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి మాత్రమే కేటాయించాలని, ఏదైనా శాఖ ద్వారా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళిస్తే సంబంధిత అధికారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సంఘం నాయకుడు గంధం నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో మూడు సంవత్సరాల నుండి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం లేదని, పౌర హక్కుల సమావేశం ఎస్సీ కాలనీల్లో కాకుండా గ్రామ చాకడిలో నిర్వహించే విధంగా జిల్లా యంత్రాంగానికి సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, కమిషన్ సభ్యులు కె. నీల దేవి, రాంబాబు నాయక్, కే. లక్ష్మీ నారాయణ, జె. శంకర్, ఆర్. ప్రవీణ్, ఈడిఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, జిల్లా అధికారులు, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సిఐలు, ఎస్సై లు, తహశీల్దార్లు , విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం



- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ ఆర్సీ, జూన్ 10 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ మండలానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల పథక లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పాలకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోలేదని. ఈ ప్రజా పాలనలో పేద ప్రజల సమస్యలే పరిష్కారం దిశగా ముందుకు వెళుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇల్లా పట్టాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇల్లు నిర్మించిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లలోనే మీ ఆహ్వానం మేరకు మన ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యంతో మీ ఇంట్లోనే భోజనం చేసి వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, మండల్ అధ్యక్షులు, నాయకులు తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కరించాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఆర్సీ, జూన్ 10 (జనంసాక్షి) :** భూభారతి రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తెల్కపల్లి మండలం రాకొండ గ్రామంలో జరుగుతున్న ఉంది భూభారతి రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి రెవెన్యూ సదస్సులలో ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేయాలన్నారు. విచారణ పూర్తయిన వెంటనే ఆన్ లైన్ లో నమోదు చెయ్యాలని, సమస్యల పరిష్కారానికే ప్రభుత్వంరెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపినారు. భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి భూసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు జూన్ 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు.

# ఆయిల్‌పామ్ పంటపై రైతులకు అవగాహన

**రాయికోడు, జూన్ 10 (జనం సాక్షి) :** మండల కేంద్రమైన రాయికోడ్ లోని రైతు వేదికలో ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంటలపై ఉద్యానవన శాఖ అధికారి మౌనిక రెడ్డి ఏవో సారిక రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ పంటకు గాను ఈ సంవత్సరం 3750 ఎకరాల సాగు లక్ష్యంగా ప్రభుత్వం ప్రోత్సాహకం అందించనుంది. ఇందుకుగాను గోద్రెజ్ ఆగ్రో వెట్ సంస్థను సంగారెడ్డి జిల్లాకు నియమిస్తూ ఎకరానికి 57 మొక్కల చొప్పున 90% రాయితీ పై అందిస్తూ, మొదటి 4 సంవత్సరాలకు నిర్వహణ ఖర్చు నిమిత్తం ఎకరానికి రూ. 4200 /- ప్రతి సంవత్సరానికి మరియు డ్రిప్ ఇరిగేషన్ రాయితీ పై ఇవ్వబడును. దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ప్రభుత్వం చే నియమించబడిన ఆయిల్ పామ్ కంపెనీ గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ఆయిల్ పామ్ పంటను కొనుగోలు చేస్తుందన్నారు. దాదాపు అన్ని రకాల నేలలు ఈ పంటలు పండించేందుకు అనుకూలం నీరు నిలువని లోతైన ఒండ్రు నేలలు అధిక సేంద్రీయ పదార్థం కలిగి నీరు తేలికగా ఇంకిపోయే గుణం కలిగి ఉండాలి ఉప్పు గల మురుగునీరు పోనటువంటి మరియు సముద్ర తీర ఇసుక నేలలు పనికిరావు ఈ పంటకు 22 నుండి 33 సెంటీగ్రేట్ ఉష్ణోగ్రత మిక్కిలి అనుకూలం సూర్య రష్మి రోజుకి ఐదు గంటలు ఉండాలి గాలిలో తేమ 60% కంటే ఎక్కువ ఉండాలి ఆయిల్ పామ్ ఎక్కువ దిగుబడి ఇచ్చుటకు సమృద్ధిగా సాగునీరు అవసరం వేసవికాలంలో కూడా పుష్కలంగా నీరు అందించే బోరు బావులు కింద సాగు చేయడం మేలు అన్నారు వర్షాకాలంలో సుమారు నుండి 150 లీటర నుండి 265 లీటర్లు నీరు ప్రతిరోజు అందించాలి వేస ఎండ తీవ్రత ఎక్ఆకు సరాసరి పొడవు 6 నుండి 8 మీటర్లు ఆయిల్ మొక్కలు నాటిన 14 నుండి 18 నెలల తర్వాత పుష్పించుట మొదలవుతుంది ఒకే చెట్టుపై ఆడ మరియు మగ పూల గుత్తులు వేరువేరుగా వస్తాయి మొక్క నాటిన 36 నెలల తర్వాత మొదటి కోత ప్రారంభమై 25 నుండి 30 సంవత్సరాల వరకు



దిగుబడిని ఇస్తుంది ఒక్కొక్క చెట్టుకి సంవత్సరానికి సరాసరి ఐదు నుండి 12 గలలు ఉత్పత్తి అవుతాయి సరాసరి గెల బరువు 25 కిలోలు. పంటకు సంబంధించిన సాంకేతిక సమాచారం ఈ అవగాహన సదస్సు ద్వారా ఉద్యాన శాఖ వారు మరియు గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ ఆగ్రోవేట్ ప్రతినిధులు ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

- లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 10 (జనం సాక్షి) :** రాజీ మార్గమే రాజ మార్గం అని ఈనెల 14వ తేదీన జరుగుతున్న "జాతీయ లోక్ అదాలత్"ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు.వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి.ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయా నికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల14 న నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్ల యితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుం దని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగ తనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ గారు అన్నారు.ఈ అవకాశాన్ని కేసులలో ఉన్న టువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు.దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 10 (జనం సాక్షి) :** నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కాలేజీలో కి ఇటీవలే మార్చబడిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంగళ వారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. కళాశాల భవ నంలో ఏర్పాటు చేసిన ఆస్పత్రికి చెందిన వివిధ విభాగాలను ఆమె పరిశీలిం చారు. ఆస్పత్రిలోని జనరల్ వార్డ్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డులకు వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నా యని అడిగి తెలుసుకున్నా రు. ల్యాబ్, ఐసిటిసి, ఫార్మసీ, రిజిస్ట్రేషన్ విభాగాలను చూశారు. రిజిస్ట్రేషన్ వద్ద పేర్ల నమోదు రోగులు అధికంగా ఉండడం చూసి రోజుకు ఎంతమంది ఓపి, ఐపి పేషెంట్లు ఉంటున్నారని అక్కడి కంప్యూటర్ ఆపరేటర్ల ను అడిగి తెలుసుకున్నారు.ఈ నెల 1 నుంచి జిల్లా ఆస్పత్రి కొత్త భవనంలోకి మార్చడం జరిగిందని ఆ రోజు నుంచి ఇప్పటి వరకు 2 వేలకు పైగా వైద్య సేవలు పొందినట్లు ఆపరేటర్లు కంప్యూటర్ ద్వారా రోజుల సంఖ్య వివరాలను కలెక్టర్ కు చూపించారు. రోగులు, వారి బంధువులు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలను ఏర్పాటు చేయించాలని అక్కడి సిబ్బందికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఎక్స్ రే, కొత్తగా ప్రారంభించిన సిటీ స్కాన్ విభాగాన్ని ఆమె పరిశీలించారు.వాటితో పాటు ప్రసూతి విభాగం, చిన్న పిల్లల విభాగాన్ని చూశారు.ఇంకా ఏమైనా అవసరమైతే ఇండెంట్ ఇవ్వాలన్నారు. మూడో అంతస్తులో ఉన్న నాలుగు ఆపరేషన్ థియేటర్లను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.చివరగా ఆస్పత్రి వెనుక భాగంలో ఎం సి హెచ్ (మదర్ అండ్ చైల్డ్ హెల్త్) సెంటర్ నిర్మాణం కోసం కొనసాగుతున్న భూమి చదును పనులను, అవతలి వైపు జరుగుతున్న నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.

## భూభారతిలో రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- రేబర్తి గ్రామ రైతు సదస్సులో తహశీల్దార్‌కు సిపిఐ వినతి



**చేర్యాల, జూన్ 10 (జనంసాక్షి) :** భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధికారులను కోరారు. ఈమేరకు మంగళవారం మండలంలోని రెబర్తి గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ మహమ్మద్ అబ్దుల్ గఫూర్ రహీం కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతీ రైతు సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, అందే పర్శరాములు, వంగపల్లి వెంకటయ్య, అందె కుమార్, వజ్జల మల్లయ్య, లింగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ వెంటనే రద్దు చేయాలి



**గద్వాల నడిగడ్డ, జూన్ 10 (జనం సాక్షి) :** గత పది నెలలుగా చుట్టుపక్కల 12 గ్రామాలు ఫ్యాక్టరీ వద్దంటే వద్దంటూ ఉద్యమిస్తున్నారు. ఈ సంవత్సరం జనవరిలో రిలేదీక్షలు కూడా చేపట్టారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు సందర్భాల్లో వినతులు కూడా అందించారు. చివరకు కాంగ్రెస్ నేతలు, అధికారుల హామీ మేరకు రిలే దీక్షలు విరమించిన ప్రజలు, ఇటీవల ఫ్యాక్టరీ యాజమాన్యం పనులు పూనుకోవడంతో తీవ్రంగా ప్రతిఘటించారు. మంగళవారం అర్ధరాత్రి తెల్లవారుజామున ప్రైవేటు సైన్యాన్ని రంగంలోకి దింపిన యాజమాన్యం, కంటైనర్లు, ఫ్యాక్టరీ కోసం సామాగ్రిని అక్కడకు తీసుకొచ్చింది. అదేరోజు విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్దఎత్తున మరోసారి ఆందోళనకు దిగారు. ఫ్యాక్టరీ పెట్టబోమని మాటిచ్చి తప్పారని రైతులంతా మండిపడ్డారు. రైతులంత పచ్చని పొలాలలో సాగు చేసుకోబోయే సందర్భాలలో ఇటువంటి ఫ్యాక్టరీ పెట్టడం వలన రైతుల కడుపులు మీద కొట్టినట్టు అని అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఆ ఫ్యాక్టరీని అక్కడ నిర్మించకుండా ఆపవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది అన్నారు, ఇత్తనల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాటం చేసే రైతులు పైన కేసులు నమోదు చేయడం చాలా అన్యాయమని, ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి వహిస్తే ఆ 12 గ్రామాల తరఫున బహుజన సమాజ్ పార్టీ వాళ్ల వెంట ఉండి పోరాటం చేస్తుందని బహుజన సమాజ పార్టీ అలంపూర్, గద్వాల అసెంబ్లీ అధ్యక్షులు పులికల్ శశి, బండారి రాజు హెచ్చరించారు.

# నిమ్జ్ భూసేకరణ లక్ష్యం 12630 ఎకరాలు

- 7300 ఎకరాలు భూసేకరణ పూర్తి
- నిమ్జ్ పూర్తయితే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు
- నిమ్జ్ భూములకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి
- తెలంగాణా రాష్ట్ర పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 10 (జనం సాక్షి) :** జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం, న్యాల్కల్ మండలాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ భూసేకరణ ఇప్పటివరకు 12630 ఎకరాలు లక్ష్యం ఉండగా ఇప్పటికే 7300 ఎకరాలు భూసేకరణ పూర్తయినట్లు తెలంగాణా రాష్ట్ర పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సంగారెడ్డి కలెక్టర్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి నిమ్జ్ అధికారులు రెవెన్యూ అధికారులతో భూసేకరణ సమీక్ష సమావేశం నిర్వహించారు. 12630 ఎకరాలు లక్ష్యానికి ఇప్పటికే 7300 ఎకరాలు భూసేకరణ పూర్తయినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ పూర్తయితే జిల్లాలో ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు మెరుగుపరతాయని ప్రత్యేక కార్యదర్శి పేర్కొన్నారు. భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లింపు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. జిల్లాలో నిమ్జ్ ఏర్పాటుకు సంబంధించి ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఇంకా సేకరించవలసిన భూ సేకరణ వివరాలు , తరతర అంశాలను కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. నిమ్జ్ భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి ప్రాజెక్టును సకాలంలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిహార పంపిణీ వేగవంతం చేయాలని,రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందన్నారు. టిజిఐఏసి వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డి, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శ్రీనివాస్ రావు అక్రమ అరెస్టుకు నిరసనగా జర్నలిస్టుల ధర్నా



**నర్సాపూర్, జూన్ 10 (జనం సాక్షి) :** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ రావు అక్రమ అరెస్టును నిరసనగా మంగళవారం నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించి ఆర్డీఓ మహిపాల్ కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు గుజ్జరి బిక్షపతి, జర్నలిస్టు సంఘాల నాయకులు జక్కుల శ్రీనివాస్, వల్దాస్ వెంకటేష్ గౌడ్, అశోక్ రెడ్డి, గాలి మహేష్, బబ్బూరి సుధాకర్, ప్రసాద్ గౌడ్, నిరుడి బిక్షపతి, కుద్రత్ అలీ(శబ్బు), వినోద్ కుమార్, ఆకుల సుధాకార్, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాకాలలో ఎకో టూరిజం

- అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..
- డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ తో కలిసి పాకాల సరస్సు, పరిసర ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

**ఖానాపురం/వరంగల్ ప్రతి నిధి, జూన్ 10(జనంసాక్షి) :** పాకాలను ఎకో టూరిజం గా మరింత అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అటవీ శాఖ అనూజ్ అగర్వాల్ తో కలిసి క్షేత్రస్థాయిలో నర్సంపేట రేంజ్ లోని పాఖాలలో గ్రీన్ హెరిటేజ్ క్రింద అభివృద్ధి చేసిన బయోడైవర్సిటీ పార్కును, బట్టర్, ట్రిక్కింగ్, సైక్లింగ్, పగోడాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ పాకాల సరస్సులో బోటింగ్ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ పర్యాటకులకు ఆకర్షించే విధంగా పాకాల సరస్సు పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయుటకు పటిష్టమైన ప్రణాళికలు రచించాలని డీఎఫ్ఓకు సూచించారు. అందులో భాగంగా బయోడైవర్శిటీ పార్క్ ను మరింత అభివృద్ధి పరచడం, పర్యావరణ పర్యాటక అభివృద్ధి చేయాలని, సఫారీ ట్రాక్ ఏర్పాటు, మూలికల తోట పునరుద్ధరణ, సందర్శకులకు రాత్రి బస సౌకర్యాల అభివృద్ధి, చెరకు ప్యాచ్ అభివృద్ధి, పర్యావరణ పర్యాటక సంబంధిత కార్యకలాపాలకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ రవి కిరణ్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## 'అమ్మ మాట - అంగన్వాడి బాట'పై సమీక్ష

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం 'అమ్మ మాట - అంగన్వాడి బాట'పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల నమోదు, కార్యక్రమ ప్రచార పద్ధతులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాదులని, వాటి ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ నెల10 నుండి 17 వరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమంపై విస్తృత ప్రచార ర్యాలీలు, గ్రామాలలో టాం టాం లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, మహదేవపూర్ సిడిపిఓ రాధిక, వివిధ మండలాల సూపర్వైజర్లు పాల్గొన్నారు.


## అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోండి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్, జూన్ 10 (జనం సాక్షి):** జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, అటవీ,విద్యుత్,ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల గిరిజన, అటవీ ప్రాంతాల్లో రహదారులు,వంతెనలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన కోసం శాఖలు అటవీశాఖకు ప్రపోజల్స్ పంపించాలని సూచించారు.అభివృద్ధి పనులకు అవసరమైన మార్గదర్శకాలను ఇతర శాఖలకు అటవీశాఖ వేగంగా పంపించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అటవీ అధికారి నాగిని భాను,ఆర్డీఓ రత్నాకళ్యాణి, సంబంధిత శాఖల ఇంజినీరింగ్, రెవెన్యూ,విద్యుత్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ ఫలితాల్లో సారంగాపూర్ విద్యార్థినికి మూడోర్యాంకు



**సారంగాపూర్, జూన్ 10(జనం సాక్షి) :** సోమవారం విడుదలైన ఓయు పిహెచ్‌డి ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాల్లో సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని కష్టె శ్రావిక రాష్ట్ర స్థాయిలో 3వ.ర్యాంక్ సాధించింది. తండ్రి మోహన్ కూతురు శ్రావిక చదువు పట్ల ఆసక్తి ని చూసి టైలరింగ్ పని చేస్తూ కుమార్తెను చదివించారు. సౌత్ సెంట్రల్ క్యాంపస్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఇటీవల నెట్ రాసింది జాతీయ స్థాయి లో 42 వ ర్యాంక్ సాధించింది. నిన్న సోమవారం ఓయు పిహెచ్.డి రాష్ట్ర స్థాయి ఎంట్రెన్స్ టెస్టు ఫలితాల్లో 3వ.ర్యాంక్ సాధించింది. చదువుకు పేదరికం అడ్డుకాదని తన తల్లిదండ్రులు శోభ - మోహన్ ల కష్టాన్ని అర్థం చేసుకొని పిహెచ్.డి చేసేందుకు అర్హత సాధించడం పట్ల పలువురు శ్రావిక కు అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమీషన్లకు కడియం అనుచరుల కమిట్మెంట్

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 10 (జనంసాక్షి) :** కడియం శ్రీహరి అంటే కమిట్మెంట్, కమిట్మెంట్ అంటే ఏ పనికైనా కమిషన్ కమిట్ అయితేనే ఆ పని జరుగుతుందని, ఆఖరికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కూడా వాళ్ళ అనుచరులకు కమిషన్ కమిట్ అయిన తర్వాతే ఇండ్లు ఇస్తున్నారని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యుడి లాంటి వారు అని,ఆయన పైన ఉమ్మివేయాలని చూస్తే తిరిగివాళ్లపైనే పడుతుందని,కాళేశ్వరం విషయం లో కేసిఆర్ కడిగిన ముత్యంలా వస్తారని అన్నా రు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పలు నిబంధన లు పెట్టడంతో ఇండ్లు కట్టుకునేవారు ముందుకు రావడంలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అక్క డ నిధులే లేవని చెప్తుంటే ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనవసర హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవకతవకలు జరి గాయి అని తనతో పాటు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని స్వయానా కాంగ్రె స్ పార్టీ వారే గాంధీభవన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఉచ్చ పోసుకోవాలి అని మాట్లాడిన కడియం శ్రీహరి, వాళ్ల అనుచరులే ఉచ్చ పోసుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను, సోషల్ మీడియా ఇన్చార్జిలను ఏదో రకంగా బెదిరించాల ని నానా ప్రయత్నాలు చేస్తున్నారని,వారి తాటకు చప్పులకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎన్నటికీ భయపడరని అన్నారు.ఇందిరమ్మఇండ్లు మంజూ రు అయినవారు కట్టుకోవడానికి భయపడే పరిస్థి తి ఉందని, కట్టుకున్న తర్వాత బిల్లు వస్తుందో రాదో అనే పరిస్థితిలో ప్రస్తుతం ప్రభుత్వ పాలన ఉందికాబట్టి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన కట్టుకో వడానికి భయపడుతున్నారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి మొత్తం గత పది సంవత్సరాలలో జరిగిందని, ఇరిగేషన్ రంగంలో ఏడు రిజర్వాయర్లతో గొప్పగా ఉంటే,రవాణా రంగంలో సుమారు 67 కిలోమీట ర్ల నేషనల్ హైవే, ఎడ్యుకేషన్ హబ్ గా స్టేషన్ ఘన్పూర్ అభివృద్ధి చెంది ప్రతి గ్రామంలో బీటీ రోడ్లు,కావలసిన సౌకర్యాలు అన్నింటితో గొప్పగా అభివృద్ధి చేసుకున్నమని అన్నారు. నియోజకవ ర్గంలోని ఏ గ్రామానికి అయినా వెళ్దాం కడియం శ్రీహరి అభివృద్ధి చేశారో,నేను ఏం అభివృద్ధి చేశా నో చూద్దాం ,నాకన్నా ఎక్కువ నువ్వు అభివృద్ధి చేసినట్లయితే నేను రాజకీయసన్యాసం తీసుకుం టానని అన్నారు. కాళేశ్వరం విషయంలో రేవంత్ రెడ్డి కోతికి కొబ్బరి చిప్ప దొరికి నట్టుగా వ్యవహరి స్తున్నాడని సుప్రీంకోర్టు కాళేశ్వరం ప్రాజెక్టుని గొప్ప ప్రాజెక్టుగా పొగిడితే ఇక్కడ మాత్రం కెసిఆర్ ని ఎలాగైనా బద్నాం చేయాలని కమిషన్ల పేరుతో విచారణకు ఆదేశించారు కానీ నిన్ననే హరీష్ రావు వారి ప్రశ్నలన్నిటికీ సమాధానంచెప్పి వారికే చెమటలు పట్టించిన పరిస్థితి ఉందని,రేపు కూడా కేసీఆర్ వెళ్లి వారి ప్రశ్నలు అన్నిటికి సమాధానం చెప్పి కడిగిన ముత్యంలా వస్తాడని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్, నాయకులు చింతకుంట్ల జగన్ రెడ్డి, తాటికొండ సురేష్ కుమార్, సోమిరెడ్డి, కనకం గణేష్, వై కుమార్, చల్లా చందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మారపల్లి ప్రసాద్, కుంభం కుమార్, లకావత్ చిరంజీవి, రంగారావు,పెసరు సారయ్య, గుండె మల్లేష్,చిట్టిబాబు,హీరాసింగ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు అత్యంత కీలకమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డికాలనీ పేస్ -1 లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్రే కీలకమని చెప్పారు. భూపాలపల్లి మున్సిపాలిటీలోని 30 వ వార్డు, రెడ్డికాలనీ వాసులను ఆదర్శంగా తీసుకుని అన్ని వార్డుల్లో దొంగతనాలు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

**మొగుళ్లపల్లి మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన..**

భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండలంలో మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సుడిగాలి పర్యటన చేశారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంతో పాటు ఇప్పలపల్లి, పోతుగల్, కొరికిశాల, గణేష్ పల్లి, పెద్దకొమటిపల్లి, పర్లపల్లి, మొట్లపల్లి, గుండ్లకర్తి, మెట్టుపల్లి, నర్సింగాపూర్, వేములపల్లి, బంగ్లాపల్లి, ఎల్లారెడ్డిపల్లి, పిడిసిల్ల, ములకలపల్లి, ఇస్సిపేట, పాత ఇస్సిపేట, వాగొడ్డుపల్లి, చింతలపల్లి, రంగాపురం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంజూరీ పత్రాలను అందజేశారు. కొరికిశాలలో భూభారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మొట్లపల్లి, పిడిసిల్ల, రంగాపురం గ్రామాల్లో పల్లె దవాఖానాలను ప్రారంభించారు. గుండ్లకర్తి గ్రామంలో జీపీ బిల్డింగ్ కు శంకుస్థాపన చేశారు. మొగుళ్ళపల్లిలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం జాబితాల్లో అనర్హుల పేర్లు ఉంటే తొలగిస్తామని అన్నారు. పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, లబ్దిదారులు ఉన్నారు.

## వ్యాధులు అరికట్టే పోషక విలువలు

- శాస్త్రవేత్త సంజన రెడ్డి



**ఖానాపురం, జూన్ 10(జనంసాక్షి):** కల్తీ ఆహార పదార్థాల బారిన పడకుండా చిరుధాన్యాలైన జొన్నలు రాగులు అరికలు సజ్జలు సామలు వంటి చిరుధాన్యాలను పండించి అధిక ఉత్పత్తి సాధించి లాభాలతో పాటు ఆరోగ్య పరిరక్షణ చేసుకోవచ్చని చిరుధాన్యాల పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి సంజనా రెడ్డి అన్నారు. మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలం మంగళవానిపేట, భద్రతండ నందు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ, హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.పి. సంజన రెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యా పంటలు అయినా జొన్నలు,రాగులు, సజ్జలు అరికెలు, సామలు, కొర్రలు వేసే ముందు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని తద్వారా ఎరువుల వినియోగ శాతాన్ని తగ్గించుకోవచ్చని, వాటిని ఆహారంలో భాగంగా వినియోగించుకోవడం వల్ల కలిగే పోషక విలువల గురించి రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా రైతులకు పత్తి, మొక్కజొన్న మరియు వరి పంటలలో విత్తన శుద్ధి చేయాలని తద్వారా వ్యాధులు వచ్చే అవకాశం కొంతమేర తగ్గించుకోవచ్చని తెలియజేయడం జరిగింది మరియు స్వల్పకాలిక విత్తనాలను వాడడం ద్వారా పంట దిగుబడి సమయం తగ్గించుకోవచ్చని మరియు జీలుగా, పిల్లి పెసర వంటి వాటిని పెంచడం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని రైతులకు సూచించడం జరిగింది మరియు అదేవిధంగా డాక్టర్.జి.గణేష్, మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ వ్యవసాయ, పశు పోషణ, చేపల పెంపకం కు సంబంధించిన వివిధ కేంద్ర ప్రభుత్వాలు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. పి సంజనా రెడ్డి,కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, మత్స్య శాస్త్రవేత్త, డాక్టర్.జి .గణేష్, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి అంకుశవాలి మరియు రాజకుమార్ పాల్గొన్నారు.



## కలానికి సంకెళ్లా?

- జనంసాక్షి ఎడిటర్ రహమాన్‌పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి
- పత్రికా స్వేచ్ఛను హరిస్తే సహించేది లేదు
- అరెస్టును నిరసిస్తూ నల్లబ్యాడ్జిలతో జర్నలిస్టుల నిరసన

**బచ్చన్నపేట, జూన్ 10 (జనంసాక్షి) :** జనం సాక్షి పత్రికా ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసు నమోదు చేయయడం పత్రికా స్వేచ్ఛకు సంకెళ్ళు వేయడమేనని జనగామ జిల్లా బచ్చన్నపేట మండల జర్నలిస్ట్ సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం రెహమాన్ అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడితే ఒక పత్రిక ఎడిటర్‌గా ప్రజా సమస్యలను పత్రికలో కవరేజీ చేస్తే సీనియర్ జర్నలిస్టు రెహమాన్‌ను ఏ2 గా చేర్చి అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులపై కేసులు పెట్టడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. ఘటనకు ఎలాంటి సంబంధం లేని రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు మల్యాల బాల్ నరసయ్య, మేకల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి బిక్షపతి, వనమైన వెంకటేష్ గౌడ్, తేలుకంటి శ్రీనివాస్, పంబాల మల్లేష్, సందెల బాల సిద్ధులు, చింతల మధుకృష్ణ, అల్వాల రాజు ఉన్నారు.

## నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలి

- ధన్వాడలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**కాటారం, జూన్ 10 (జనంసాక్షి) :** నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబు దారీతనం ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం కాటారం మండలం లోని గారెపల్లి, ధన్వాడ గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగాఅదనపు కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం, పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా మరియు సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలను ప్రోత్సహించాలి...

- యూనిసెఫ్ దక్షిణ భారతదేశ చీఫ్ డాక్టర్ జలలాం తపస్సే
- ఆత్మస్థైర్యం పెంపొందించడానికి స్నేహ సంఘాలు దోహదపడతాయి : వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద...




**చెన్నారావుపేట, జూన్ 10 (జనంసాక్షి) :** బాలికల పట్ల వివక్షత చూపకుండా వారిని ఎల్లప్పుడూ ప్రోత్సహించాలని యూనిసెఫ్ దక్షిణ భారతదేశ చీఫ్ డాక్టర్ జలలాం తపస్సే అన్నారు. మంగళవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమాఖ్య సౌజన్యంతో మండలంలోని జల్లి గ్రామంలో స్నేహ వేసవి సెలవుల సమావేశాల వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలికలకు పూర్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యలను అందించి ఆరోగ్యకరమైన వాతావరణంలో వారిని బాధ్యతయుక్తంగా సమాజంలో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. స్నేహ సంఘాల ద్వారా సాధించిన విజయాలను బాలికలు సభా వేదికగా తెలియజేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఇటువంటి అద్భుతమైన వేదికను జల్లి గ్రామంలో బాలికలు నడిపించడం చాలా గొప్ప విషయం అన్నారు. వీరిని తీర్చిదిద్దిన సెర్ఫ్ ప్రాజెక్టు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. 14 నుండి 18 సంవత్సరాల బాలికల కొరకు ఈ స్నేహ సంఘాలను ఏర్పాటు చేయడం ఇందులో వారు చురుకైన పాత్ర పోషించేటట్లు వారిని తయారు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. తదనంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ బాలికలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ వారిని ముందుకు నడిపించాలన్నారు. ప్రభుత్వం కూడా బాలికల విషయంలో వెనకాడకుండా పనిచేస్తుందని వారి ఆరోగ్యం, పోషణ, రక్షణ లాంటి విషయాలలో ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, సెర్ఫ్ జెండర్ సీనియర్ అడ్వైజర్ జమున, అడిషనల్ డిఆర్డిఓ రేణుక దేవి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ప్రాజెక్టు మేనేజర్ సరిత, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, చెన్నారావుపేట మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, మండల విద్యాశాఖ అధికారిని సరళ, యూనిసెఫ్ మురళి, మేరీ జోన్, డీపీఎంలు భవాని, దయాకర్, అనిత, ఏపిఎంలు అశోక్, ప్రేమ్ రాజ్, శ్రీనివాస్, సుధాకర్, సిసి మంజుల, వివో ఏలు అస్మా, పర్వీన్, స్నేహ సంఘాల లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో భారీగా నకిలీ పత్తి విత్తనాలు సీజ్

- సుమారు రూ.65 లక్షల విలువ చేసే 22 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం
- ఆరుగురు నిందితుల అరెస్ట్
- నకిలీ విత్తనాలు రైతులకు చేరకుండా పటిష్టంగా పని చేసిన జిల్లా పోలీసులు
- ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలు కొనుగోలు చేయాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 10 (జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నకిలీ విత్తనాలను సీజ్, ఆరుగురు నిందితుల అరెస్ట్ చేసిన కేసుల వివరాలు జిల్లా ఎస్పీ కె.నరసింహ వెల్లడించారు. రైతులకు నకిలీ విత్తనాలు చేరకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకుని, నిఘా ఉంచి నకిలీ విత్తనాలు అమ్ముతున్న నిందితులు ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని తెలిపారు. మోతె పోలీస్ స్టేషన్ కేసులో ఇద్దరు నిందితులను, ఆత్మకూర్(ఎస్) పోలీస్ స్టేషన్ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుండి సుమారు 65 లక్షల విలువగల 22 క్వింటాల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జిల్లా పోలీస్, వ్యవసాయ శాఖ అధ్వర్యంలో నిరంతరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నకిలీ విత్తనాల గురించి క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించి, అవి రైతులకు సరఫరా జరగకుండా పని చేస్తున్నామని అన్నారు. ఈ నెల 9న ఉదయం ఆత్మకూర్(ఎస్) పోలీస్ స్టేషన్ పరిధి పాతర్లపాడు బస్ స్టేజి వద్ద సిసిఎస్, ఆత్మకూర్(ఎస్) పోలీసులు సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానంగా ఉన్న వ్యక్తి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంకు చెందిన ఏ2 తండా నగేష్ అనే నిందితున్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఇతను 120 ప్యాకెట్లు కలిగిన నకిలీ విత్తనాల గోనెసంచిని బండిపై పెట్టుకొని వెళుతుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపే నగేష్ ను విచారించగా ఇతడు ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామానికి చెందిన ఏ3 నిందితుడు పంది రాముల వద్ద విత్తనాలు తెస్తున్నట్లు ఒప్పుకున్నాడని, ఈ విత్తనాలు గడ్డి మందు తట్టుకునేదని, అధిక దిగుబడిని ఇచ్చేవని రైతులను మోసం చేస్తున్నట్లు గుర్తించి ఏ2 తండా నగేష్ ఒప్పుకోలు ప్రకారం ఏ3 నిందితుడు పంది రాములను అతని గ్రామంలో అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఇతని వద్ద 120 ప్యాకెట్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని, ఏ3 నిందితునికి ఈ నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న ఏ4 బానోతు జయరాం అతని స్వగ్రామం ఎన్టీఆర్ కృష్ణా జిల్లా మైలవరంలో విత్తనాల దుకాణం షాప్ ఉన్నదన్నారు. ఈ దుకాణం వద్దకు గుంటూరు టౌన్ బాలాజీనగర్‌కు చెంది ఏ5 నిందితుడు తరిగొప్పల శ్రీనివాసరావు రాగా ఇద్దరిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. జయరాం షాపులో నిల్వచేసిన 37 బస్తాల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ బస్తాలో ఒక్కొక్క దానిలో 120 ప్యాకెట్లు నకిలీ విత్తనాలు ఉన్నాయని, ఈ కేసులో స్వాధీనం చేసుకున్న విత్తనాలు సుమారు 63లక్షలు రూపాయలు. ఈ విత్తనాలు జిల్లా మొత్తంలో అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని, వీరిని అదుపులోకి తీసుకుని విత్తనాలు రైతులకు చేరకుండా చేశామన్నారు. ఆత్మకూర్ ఎస్ పోలీస్ స్టేషన్ కేసులో బాపట్ల జిల్లా ఇంకోలు గ్రామానికి చెందిన ఏ1 మాగులూరి సాంబశివరావు, కర్నూలు జిల్లా పల్లిపాడుకు చెందిన ఏ6 చెవుల నరసింహులు పరారీలో ఉన్నారని, ఏ1 సాంబశివరావు ఎండీగా వ్యవహరిస్తూ అరుణోదయ అనే విత్తన కంపెనీ నిర్వహిస్తున్నాడని అన్నారు. ఈ కంపెనీ నిర్వహిస్తూ నకిలీ విత్తనాల ప్యాకెట్లు తయారు చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీరి ఇరువురిని కూడా త్వరలో అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలిస్తామని అన్నారు. మోతే పీఎస్ కేసులో... నమ్మదగిన సమాచారంపై సిసిఎస్, మోతె పోలీసులు సంయుక్తంగా రావిపాడు గ్రామంలో ఏ 1 వెలుగు శ్రీను ఇంట్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించగా అక్కడ అడ్వాన్స్ 333, అరుణోదయ అనే కంపెనీ పేర్లు గల 98 ప్యాకెట్ల నకిలీ పత్తి విత్తనాలు గుర్తించి వాటిని సీజ్ చేయడం జరిగిందన్నారు. మోతే పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితున్ని విచారించగా ఏ1కు బందువైన ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఏ 2 చర్లపల్లి శాతవాహన అనే నిందితునితో కలిసి మోతే మండల పరిసర గ్రామాలలో, జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ ఈ విత్తనాలు గడ్డి మందును తట్టుకునేవని, అధిక దిగుబడిన ఇచ్చే మంచి రకమని నమ్మించి రైతులకు ఈ నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. ఇతని ఒప్పుకోలు ప్రకారం ఏ 2 నిందితున్ని అతని స్వగ్రామంలో అరెస్టు చేసి 30 ప్యాకెట్ల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరికి ఈ విత్తనాలు సరఫరా చేస్తున్న ఏ3 నిందితుడు తిరుమల్ కర్ణాటక రాష్ట్రం నలుగునూర్ కు చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇతనిని పట్టుకోవడానికి పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కేసులో రూ.2 లక్షల విలువ 58 కేజీల నకిలీ విత్తాలు సీజ్ చేశామన్నారు. నకిలీ విత్తనాలను గుర్తించాలని, అప్రమత్తంగా ఉండాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. విడి విత్తనాలతో అధిక ప్రమాదమనేది గమనించాలని, ఎవరైనా మధ్యవర్తులు గ్రామాలలోకి వచ్చి విత్తనాలు అమ్ముతున్నామంటే నమ్మి వారి దగ్గర విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. నమ్మకమైన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయడం మేలు అని అన్నారు. నమ్మకమైన కంపెనీ విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి, అవసరమైతే స్థానికంగా ఉన్న వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎవరైనా గ్రామాలలో వచ్చిన నకిలీ విత్తనాలు అమ్మితే, అలాంటి వారి సమాచారాన్ని పోలీసువారికి ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు సీజ్ చేసిన కేసులలో బాగా పని చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 10 (జనంసాక్షి) :** వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని కుడకుడ బస్తీ దావఖానను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఓపి రిజిస్టర్, ఫార్మసి స్టోర్ రిజిస్టర్లను పరిశీలించారు. ఏమైనా మందులు కావాలంటే ముందుగానే తెలియజేయాలని సూచించారు. అక్కడే ఉన్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సిబ్బంది మంచిగా వైద్యం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిషా, ల్యాబ్ టెక్నీషియన్ రేవతి, స్టాఫ్ నర్స్ రమాదేవి, సిబ్బంది ఉన్నారు.

# భూ భారతి సదస్సును సందర్శించిన జిల్లా కలెక్టర్



**మర్రిగూడ, జూన్ 10 (జనం సాక్షి) :** మర్రిగూడ మండలంలో మంగళవారం కుదాబక్షపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి సదస్సును జిల్లా కలెక్టర్ ఇలా సందర్శించారు, ఈ సందర్భంగా ప్రజలతో సమస్యలపై అడుగా గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు బూడిద సురేష్ మాట్లాడుతూ గ్రామంలో సుమారు 600 ఎకరాలకు గతంలో పట్టాలు ఇచ్చారు కానీ పాస్ బుక్కులు మంజూరు చేయలేదు, వెంటనే సీలింగ్ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు, దేనికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సాగుకు యోగ్యమైనవి ఉంటే సర్వే చేసి పాసుపుస్తకములు జారీచేస్తామని తెలియజేశారు, అదేవిధంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి నుండి గ్రామ సభలు మండలంలో ముగిసిన , రాని వారు తహశీల్దారు కార్యాలయంలో ఈనెల 20 తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు, ఎవరైనా వారి భూములలో కట్టడాలు , వ్యవసాయానికి యోగ్యంకాని భూమి ఉన్నట్లయితే వాటిని రైతులే స్వచ్ఛందంగా నాలా చేసుకోవాలని, లేనిచో వారికి భారీగా ఫైన్ వేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మర్రిగూడ తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఆర్ ఐ జహూర్ ,శ్రీను నాయకు మరియు ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటి చెట్లను పెంచాలి

- ఐఏఎస్ అధికారి టికె శ్రీదేవి
- చిలుకూరిలో డ్రై రిసార్ట్స్ కలెక్షన్స్ సెంటర్ డిఆర్సిసి ప్రారంభోత్సవం



**మొయినాబాద్, జూన్ 10 (జనం సాక్షి) :** రేపటి భావితరాలకు మొక్కలు నాటి చట్టం పెంచే బాధ్యత మన అందరిపై ఉందని ఐఏఎస్ అధికారి టి కే శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారము మండల పరిధిలోని చిలుకూరు మున్సిపల్ పరిధిలో డ్రై రిసార్ట్స్ కలెక్షన్ సెంటర్ డిఆర్సిసి సంస్థను ఆమె ప్రారంభించారు ఈ ప్రణాలిక 100 రోజులపాటు సాగానుంది ఈ సందర్భంగా ప్రణాళికను ప్రారంభించిన ఆమె పరిసర ప్రాంతాలలో మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కాజా మొయిజుద్దీన్ తో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రై రిసార్ట్స్ కలెక్షన్ సెంటర్ ను అధికారులు నిత్యం పర్యవేక్షించి పరిశీలించాలని సూచించారు తడి చెత్త పొడి చెత్త పారిశుద్ధ కార్యక్రమం ప్రజలకు ఎంత అవసరమన్నారు దీనివలన ప్రజలకు ఎలాంటి రోగాలు సమకూర్చే అవకాశం ఉండదన్నారు అదేవిధంగా సమీపిస్తున్న వనమోత్సవ కార్యక్రమం హరిత కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని తమవంతు కృషిగా మొక్క నాటి చెట్లను పెంచితే భావితరాలకు నీడను ఇచ్చిన వాళ్ళవుతామని తెలియజేశారు. పురపాలక సంఘం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ఇలాంటి డ్రై రిసార్ట్స్ కలెక్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం అభినందించారు నూతనంగా ఏర్పడిన మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం పరిసరాలు పరిశుభ్రత ఎంతో అవసరమని తెలియజేశారు మున్సిపల్ పరిధిలోని ఇండ్లలో చెత్తను తడి పొడిగా వేరుచేసి సిబ్బంది తీసుకొచ్చే విధంగా అధికారులు గురువినీలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు ప్లాస్టిక్ వాడడంపై నిషేదించే విధంగా చూడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కాజా మొహజ్జదిన్. మున్సిపల్ అధికారులు జమిల్ సంధ్యారాణి వెంకటేష్ వెంకటేశ్వర్ రెడ్డి సుదర్శన్ శ్రీనివాస్ శ్రావణ్ కుమార్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు భయపడే ప్రసక్తే లేదు

- చిల్లర దందాలకు పాల్పడే వ్యక్తిని కాను
- ప్రతిపక్షంతో చెయ్యి కలిపి నాపై కావాలని కుట్ర
- వీడియో మార్కింగ్ చేసి బ్లాక్ మెయిల్
- చట్టపరంగా విచారణ జరిపి దోషులెవరో తేల్చాలి
- తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే మందుల సామేలు



**తుంగతుర్తి జూన్ 10 (జనం సాక్షి) :** ప్రతిపక్షంతో చేతులు కలిపి తనపై కుట్రలు చేసి తనను ప్రజలలో అప్రతిష్ట పాలు చేసేందుకు జరుగుతున్న బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడే ప్రసక్తి లేదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మంగళవారం తుంగతుర్తి లో జరిగిన భూసదస్సుకు కార్యక్రమానికి హాజరైన అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో తనపై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారంపై విచారణ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకుల కుట్రలో భాగంగా నాపై కావాలనే వీడియోలు తీసి ఎడిటింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. దళిత ఎమ్మెల్యే అయిన నేను నిత్యం ప్రజల కోసం శ్రమిస్తూ వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్న నన్ను నాపై ప్రజల్లో పెరుగుతున్న ప్రజాధరణ ను చూసి ఓర్వలేక బ్లాక్ మెయిల్ చేయాలని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కుట్రలో భాగంగా కొంతమంది ఇంటికి వస్తే కూర్చోబెట్టి అతిథి మర్యాదలు చేశానని నాకే తెలియకుండా సీక్రెట్‌గా వీడియోలు తీసి నియోజకవర్గంలో తనను అప్రతిష్ట పాలు చేసేందుకు కుట్రలు పన్నారని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న తనను నాపై పెరుగుతున్న అభిమానాన్ని ప్రజాదరణను తట్టుకోలేక అసత్య ఆరోపణలు చేస్తూ నా ఇంటికొచ్చి వీడియో మార్ఫింగ్ చేసి నన్ను ప్లాన్ ప్రకారం కుట్రలో ఇరికించాలని చూశారని అన్నారు వీడియో తీస్తున్నవారు తీన్మార్ మల్లన్న స్టూడియోలో కూర్చున్నారని అన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో మాదిగ జాతికి ఒక మంత్రి పదవి కావాలని దళిత ఎమ్మెల్యేలను అందరిని ఒక తాటి పైకి తీసుకొచ్చి దళిత మంత్రి పదవిని ఇచ్చిన దానిలో తన పాత్ర ఉందని అన్నారు. నాపై తప్పుడు వీడియోలు సృష్టించిన వారిపై కేసు నమోదు చేసి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి తుంగతుర్తి సింగిల్ విండో డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఎల్సోజి నరేష్, ఆలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, సుంకరి జనార్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, దాసరి శీను, కలకోట్ల మల్లేష్, కొండరాజు, మంగళపల్లి నాగరాజు, కటకం సూరయ్య, వీరబోయిన రాములు, ముత్యాల వెంకన్న , మల్లెపాక సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో, రాష్ట్రంలో నియంతృత్వ పాలన

- సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం



**హుజూర్‌నగర్, జూన్ 10 (జనం సాక్షి) :** దేశంలో, రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తుందని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ పహాల్గామ ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వ వైఫల్య కారణంగానే దాడి జరిగిందినేది స్పష్టంగా అర్థమవుతుంది. పహాల్గామ ఉగ్రదాడి జరుగుతుందని ఇంటిలిజెంట్ ద్వారా ప్రభుత్వానికి ముందే తెలుసు దాడి జరుగుతుందని 26న నరేంద్ర మోడీ పర్యటన రద్దు చేసుకున్నారు. దాడి జరుగుతుందని తెలిసి కూడా పర్యాటకులను ఎందుకు అనుమతించారు. దాడి జరిగిన నాలుగు రోజుల తర్వాత ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడం జరిగింది. పాకిస్తాన్‌తో జరిగిన దాడులలో జరిగిన నష్టాన్ని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, పోలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, భూక్య పాండు నాయక్, షేక్ యాకూబ్, వి. సైదులు, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం.శీను, రేపాకుల మురళీ, మాలోత్ బాలు నాయక్ లు పాల్గొన్నారు.

# నూతన ట్రైబల్ మ్యూజియం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, జూన్ 10 (జనం సాక్షి) :** హైదరాబాద్ గిరిజన భవన్‌లో మంత్రులు సీతక్క, శాసనసభ డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామ చందర్ నాయక్ తో కలిసి నూతన ట్రైబల్ మ్యూజిఎంను ప్రారంభించిన అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ. హైదరాబాద్ గిరిజన భవన్‌లో గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ,జీవనశైలిని పరిరక్షించడానికి, సంక్షేమ కార్యక్రమాలను అందించడానికి నిర్మించిన గిరిజన భవనంలో మ్యూజియాలు, శిక్షణా కేంద్రాలు, సమావేశ మందిరాల ప్రారంభించారు. హైదరాబాద్‌లో గిరిజనుల సంక్షేమం, సంస్కృతి పరిరక్షణకు గాను ఆదివాసీ భవన్, సేవాలాల్ బంజారా భవన్‌లను నిర్మించారు. ఇవేకాక గిరిజన సంస్కృతి ఉన్న 10 గిరిజన జాతుల దేవాలయాలను నిర్మిస్తున్నారు. ఇందులో లంబాడ, ఎరుకల, కొండరెడ్డి, చెంచు, తోటి, కోలామ్, కోయ, నాయక్ పోడు, పర్ధాన్, గోండు జాతుల దేవాలయాలను గుడిసెల రూపంలో ఏర్పాటు చేశారు అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ట్రైబల్ మినిస్టర్, ట్రైబల్ ఎంపీ, ట్రైబల్ ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలు చైర్మన్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు, అనంతరం తెలంగాణ శాసన సభ ఉప సభాపతిగా నియమితులైన డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచందర్ నాయక్‌కి పుష్పగుచ్ఛం ఇచ్చి ఎమ్మెల్యే జారే.

# 28 దేవాలయాల్లో ఘనంగా బోనాల నిర్వహణ

- ఆషాడ మాస బోనాల నిర్వహణపై మంత్రుల సమీక్ష

**హైదరాబాద్, జూన్ 10 (జనం సాక్షి) :** ఆషాఢ మాస బోనాల ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. మొత్తం 28 దేవాలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని మంత్రి కొండా సురేఖ గారు సూచించారు. బోనాల నిర్వహణకు బడ్జెట్ లోటు కూడా లేదని, ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. మరిన్ని నిధులు అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయిస్తామని, ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని వెల్లడించారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇబ్బంది పడ్డారని, ఈసారి అలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని పద్భందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

### జూన్ 26న తొలి బోనం

ఇక ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలి. జూన్ 26న తొలి బోనం గోల్కొండలో ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత బల్కంపేట, ఉజ్జయిని మహంకాళీ, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. రంగం, తొట్టెల ఊరేగింపు కూడా ఉంటుంది. అందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

### పండుగలకు ముందు అన్ని చెక్స్ క్లియర్

దేవాలయాలకు ఇచ్చే చెక్స్ రెవెన్యూ, ఎండోమెంట్ కోఆర్డినేట్ చేసుకొని పండుగలకు ముందే పూర్తి చేయాలని, అధికారులు ఉద్యోగం లాగ కాకుండా సేవ చేస్తున్నామనే దృక్పథంతో పని చేయాలని మంత్రులు సూచించారు. శాంతి, భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని, అధికారులు ఎక్కడా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో జరిగిన ఈ ఆషాడమాస బోనాల రివ్యూ మీటింగ్‌లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీల చైర్మన్లు, సభ్యులతోనూ సమావేశం కొనసాగింది. ఆలయాల్లో నెలకొన్న



సమస్యలపై అందరి అభిప్రాయాలు సేకరిస్తూ బోనాల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసేందుకు మంత్రి కొండా సురేఖ గారు వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సమన్వయ సమీక్షా సమావేశంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డీజీపీ జితేందర్, ఎండోమెంట్ డైరెక్టర్ వెంకట రావు, సిపి సివి ఆనంద్, జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.




# టీవీఎస్ కొత్త మోటార్ సైకిల్ ఆవిష్కరణ..



టీవీఎస్ సంస్థ అపాచీ కొత్త మోడల్‌ను ఆవిష్కరించింది. తాజాగా 2025 అపాచీ ఆర్‌టీఆర్ 200 4వీను విడుదల చేసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఓబీడీ2బీ ఉద్గార ప్రమాణాలతో ఈ మోడల్‌ను లాంచ్ చేసినట్లు కంపెనీ తెలిపింది. ఈ వాహనం ధర రూ. 1,53,990(ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించినట్లు పేర్కొంది. వేరియంట్ల వారీగా ధరల్లో హెచ్చుతగ్గులుంటాయని చెప్పింది. ఈ అపాచీ మోడల్‌లో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించినట్లు కంపెనీ తెలిపింది. అద్భుతమైన పనితీరు కోసం భద్రతా ఫీచర్లను సైతం మెరుగుపరిచినట్లు చెప్పింది. ఫీచర్లు కింది విధంగా ఉన్నాయి. ఓబీడీ2బీ కాంప్లయన్స్: కఠినమైన ఉద్గార నిబంధనలకు అనుగుణంగా ఉంటుంది. 37ఎంఎం అప్‌సైడ్ డౌన్ ఫ్రంట్ సస్పెన్షన్: హ్యాండ్లింగ్, స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుంది. హైడ్రోఫార్మింగ్ హ్యాండిల్ బార్: నియంత్రణను మెరుగుపరుస్తుంది. వైబ్రేషన్‌ను తగ్గిస్తుంది. డ్యూయల్ ఛానల్ ఏబీఎస్: బ్రేకింగ్ భద్రతను అందిస్తుంది. 3 రైడ్ మోడ్స్: అర్బన్, స్పోర్ట్, రెయిన్. స్లిప్పర్ క్లచ్: స్మూత్ గేర్ షిఫ్ట్‌ల కోసం ఉపయోగపడుతుంది.

## 'మ్యాగ్నెట్ల' కొరత ప్రభావం శూన్యం

- **మారుతీ సుజుకీ ఇండియా ఛైర్మన్ ఆర్‌సీ భార్గవ**

జనంసాక్షి:ప్రస్తుతానికి తమ వాహనాల ఉత్పత్తిపై రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ కొరత ప్రభావమేమీ లేదని మారుతీ సుజుకీ ఇండియా ఛైర్మన్ ఆర్‌సీ భార్గవ తెలిపారు. ఉత్పత్తి కార్యకలాపాలన్నీ ప్రణాళికలకు అనుగుణంగా యథాప్రకారమే కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు. రేర్ ఎర్త్ మ్యాగ్నెట్లను దిగుమతి చేసుకునేందుకు చైనా ప్రభుత్వం లైసెన్సులు ఇస్తే రాబోయే నెలల్లో కూడా తయారీకి ఎలాంటి సమస్య ఉండబోదని వివరించారు. పరిశ్రమ వర్గాల ప్రకారం పలు దేశీ సరఫరా సంస్థలు రేర్ ఎర్త్ మ్యాగ్నెట్ల దిగుమతికి చైనా ప్రభుత్వ అనుమతి కోసం ప్రయత్నిస్తున్నాయి. అయితే, ఇప్పటివరకు రాకపోవడంతో ఈ విషయంలో సాయం అందించాలంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.


# ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్‌పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో సూచీలు మోస్తరు స్థాయిలో కదలాడాయి. చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్, రియల్టీ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఐటీ స్టాక్స్ రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 82,643.73 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,445.21) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా 82,240.40- 82,680.79 పాయింట్ల మధ్య ఓ మోస్తరు శ్రేణిలో కదలాడింది. చివరికి 53.49 పాయింట్ల నష్టంతో 82,391.72 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఒక పాయింట్ లాభంతో 25,104.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.62గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో మగిశాయి. ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.33 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,350 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కెంట్ ఆర్వో సహా 4 ఐపీఓలకు సెబీ అనుమతి**

మార్కెట్‌లో ఐపీఓలు క్యూకట్టబోతున్నాయి. మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు మరో నాలుగు కంపెనీలకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో వాటర్ ప్యూరిఫయర్ తయారీ సంస్థ కెంట్ ఆర్వో సిస్టమ్స్‌బీ కరంతర ఇంజనీరింగ్‌బీ ట్రాన్స్‌ఫార్మర్ భాగాలు తయారు చేసే మంగళ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్‌బీ వైండింగ్, కండక్టివిటీ ఉత్పత్తుల తయారీ సంస్థ విద్యా వైర్స్ ఉన్నాయి. ఈ నాలుగు కంపెనీలు కలిపి రూ.2,500 కోట్ల పైగా నిధులు సమీకరించనున్నాయి. ఈ కంపెనీలు 2025 జనవరిలో తమ ప్రాథమిక ఐపీఓ పత్రాలను దాఖలు చేయగా.. జూన్ 3 నుంచి 6 మధ్య సెబీ అనుమతులు మంజూరు చేసింది. కెంట్ ఆర్వో సిస్టమ్స్ తొలి పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో జరగనుంది. మొత్తం కోటి ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు జారీ చేయనున్నారు. అంటే ఐపీఓ నుంచి ఒక్క రూపాయి కూడా కంపెనీకి రాదన్నమాట. కరంతర ఇంజనీరింగ్ రూ. 1,350 కోట్ల తాజా షేర్లను జారీ చేయనుంది. అలాగే రూ. 400 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో విక్రయించనుంది. కరంతర ఇంజనీరింగ్ రూ. 1,350 కోట్ల తాజా షేర్లను జారీ చేయనుంది. అలాగే రూ. 400 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో విక్రయించనుంది. మంగళ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ రూ. 450 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేయనుంది. ఈ నిధులను వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు, రాజస్థాన్‌లోని సీకార్ యూనిట్ విస్తరణకు, జైపుర్‌లోని ప్రధాన కార్యాలయంలో గిడ్డంగి సామర్థ్యం పెంపు తదితరాలకు కంపెనీ వినియోగించనుంది. విద్యా వైర్స్ రూ. 320 కోట్ల తాజా షేర్లను జారీ చేయనుంది. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా మరో కోటి షేర్లను విక్రయించనుంది. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను అనుబంధ సంస్థల్లో పెట్టుబడులు, మూలధన అవసరాలు, అప్పుల చెల్లింపులు, కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది.




# పసిడి ప్రియులకు ఊరట!



జనంసాక్షి:ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడి దారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధర ఇటీవలి కాలంలో క్రమంగా తగ్గుముఖం పడుతోంది. మంగళవారం పసిడి ధరలు కొంత తగ్గి కొనుగోలుదారులకు ఊరట కల్పించింది. వివిధ ప్రాంతాల్లో ఈ రోజు గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలు సుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.89,450 (22 క్యారెట్స్), రూ.97,580 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా రూ.100, రూ.110 తగ్గింది. చెన్నైలో మంగళవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.100, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.110 తగ్గింది. దీంతో గోల్డ్ రేటు రూ.89,450 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ.97,580 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది. దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే తగ్గింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.100 దిగి రూ.89,600కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ.110 తగ్గి రూ.97,730 వద్దకు చేరింది. వెండి ధరలు:బంగారం ధరల మాదిరిగా కాకుండా సోమవారంతో పోలిస్తే మంగళవారం వెండి ధరలు పెరిగాయి. క్రితం ముగింపు ధరలతో పోలిస్తే మంగళవారం కేజీ వెండి ధర రూ.1,000 పెరిగింది. దాంతో కేజీ వెండి రేటు రూ.1,19,000 వద్దకు చేరింది.

# యాపిల్ ఐఓఎస్ 19 నుంచి నేరుగా 26..కు



టెక్నాలజీ దిగ్గజం యాపిల్ తాజాగా నిర్వహించిన 'వరల్డ్ వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్' లో పలు కొత్త అప్‌డేట్‌లను ప్రకటించింది. అందరూ ఎదురుచూసిన ఐఓఎస్ 19కి బదులు ఈ ఈవెంట్‌లో ఐఓఎస్ 26 ను విడుదల చేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. దీంతో నెటిజన్లలో కొత్త చర్చ మొదలైంది. అసలు యాపిల్ ఎందుకిలా చేసింది? దీని వెనుక కారణం ఏంటి? అని తెగ వెతికేస్తున్నారు .సాధారణంగా ఐఓఎస్ 18 తర్వాత సీక్వెన్స్ ప్రకారం ఐఓఎస్ 19 తీసుకొస్తారని అందరూ ఊహించారు. అయితే ఐఓఎస్ 26ని నేరుగా విడుదల చేసింది. ఇందులో 'లిక్విడ్ గ్లాస్' అనే కొత్త విజువల్ డిజైన్‌ను పరిచయం చేసింది. ఐఫోన్ 11, దాని తర్వాత వచ్చిన కొత్త మోడళ్లకు ఐఓఎస్ 26 అప్‌డేట్ ఇవ్వనున్నట్లు కంపెనీ పేర్కొంది. అంతే కాదు యాపిల్ తీసుకురాబోయే ఐప్యాడ్‌ఓఎస్, మ్యాక్‌ఓఎస్, వాచ్‌ఓఎస్‌లు కూడా సీక్వెన్స్ నంబర్లకు బదులు 26 పేరుతో వస్తాయి. ప్రస్తుతం ఆయా ఓఎస్ వెర్షన్లకు వేర్వేరు నంబర్లు కొనసాగుతున్నాయి. వీటన్నింటినీ ఒకే నంబర్‌తో అనుసంధానం చేయాలని చూస్తోంది. అంటే ఇకపై యాపిల్ విడుదల చేసే ఆపరేటింగ్ సిస్టమ్‌లన్నింటికీ ఒకే సిరీస్ ఉంటుంది.

**2025లో ఐఓఎస్ 26 ఎందుకు?**

కార్ల తయారీ సంస్థలు రానున్న సంవత్సరం పేరుతో కొత్త మోడల్ కార్లను ప్రస్తుత ఏడాదిలో విడుదల చేస్తుంటాయి. 2025లోనే 2026 మోడల్ పేరిట కార్లను తీసుకొస్తుంటాయి. అచ్చం అదే పద్ధతినే యాపిల్ ఫాలో అయింది. యాపిల్ ఐఓఎస్ 26ను డబ్ల్యూడబ్ల్యూడీసీలో ఆవిష్కరించింది. అయినప్పటికీ ఈ ఏడాది సెప్టెంబర్‌లో తదుపరి ఐఫోన్ లాంచ్‌తో ఈ ఆపరేటింగ్ సిస్టమ్ అందుబాటులోకి వస్తుంది. ఈ సాఫ్ట్‌వేర్‌ను వినియోగదారులు ఎక్కువగా వచ్చే ఏడాదిలోనే ఉపయోగిస్తారు. కాబట్టి ఆపరేటింగ్ సిస్టమ్‌కు ఐఓఎస్ 26 అని పేరు పెట్టింది.

# చైనా పప్పులేం ఉడకవు..

## భారత్‌లోని ఫ్యాక్స్‌కాన్ కంపెనీలకు కీలక సిబ్బందిని పంపించడంలో డ్రాగన్ అడ్డుపుల్ల



భౌగోళిక రాజకీయ అడ్డంకులు ఉన్నప్పటికీ యాపిల్ దాని ప్రధాన తయారీ భాగస్వామి ఫాక్స్‌కాన్ భారతదేశంలో 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ముందుకు సాగుతోంది. చైనాకు వెలుపల ఉత్పత్తిని వైవిధ్యపరచడానికి యాపిల్ దీర్ఘకాలిక వ్యూహానికి అనుగుణంగా ఈ చర్యలు చేపడుతోంది. అయితే యాపిల్ భారత్‌లో తయారీ విస్తరణపై డొనాల్డ్ ట్రంప్ వ్యతిరేకతను హైలైట్ చేస్తూ కీలక సిబ్బంది బదిలీలకు చైనా అడ్డుకట్ట వేస్తోంది. యాపిల్ భారత్‌లో విస్తరణ ప్రపంచ సరఫరా గొలుసులకు కీలకంగా మారింది. ముఖ్యంగా కొవిడ్ -19 కాలంలో, పెరుగుతున్న యూఎస్-చైనా ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ విస్తరణ ఎంతో కలిసివస్తోంది. దాంతో కొన్ని సంవత్సరాలుగా యాపిల్ దేశంలో తన ఐఫోన్ తయారీని క్రమంగా పెంచుతోంది. 2024లో ఎగుమతులు 17 బిలియన్ డాలర్లకు పెరిగాయి. మొదటిసారి ఇవి దేశ ఫార్మాస్యూటికల్ ఎగుమతులను అధిగమించాయి. ఇది మొత్తం ఐఫోన్ ఉత్పత్తిలో దాదాపు 7% వాటాను కలిగి ఉంది. ఈ సంఖ్య 2026 నాటికి 25%కు పెరుగుతుందని భావిస్తున్నారు.

**చైనా హైలైట్ చేస్తున్న కీలక అంశాలు:**ట్రంప్ ప్రతిఘటన..:యాపిల్ సీఈఓ టిమ్‌కుక్‌ను భారత్‌లో ఉత్పత్తి విస్తరణ ప్రణాళికలు చేపట్టవద్దని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక్షంగానే హెచ్చరించారు. చైనాపై ఆధారపడటాన్ని తగ్గించడం, భౌగోళిక ప్రమాదాలను నిర్వహించడం లక్ష్యంగా అమెరికాకు వెళ్లే ఐఫోన్ ఉత్పత్తిని భారతదేశానికి తరలించే యాపిల్ ప్రణాళికకు ఇది విరుద్ధంగా ఉంది. చైనా పుష్ బ్యాక్..:చాలాకాలంగా యాపిల్ సరఫరా గొలుసుకు కేంద్రంగా ఉన్న చైనా కీలక ఇంజినీర్లను భారతదేశానికి మకాం మార్చకుండా నిరోధిస్తోంది. ఇది చైనా వెలుపల దాని అధునాతన తయారీ ప్రక్రియలను ప్రతిబింబించే యాపిల్ సామర్థ్యాన్ని పరిమితం చేస్తోంది. ముఖ్యంగా ఉత్పత్తిలో నాణ్యత నియంత్రణ, సామర్థ్యాన్ని నిర్ధారించడంలో టాలెంట్ అడ్డంకి ఆపరేషనల్ సవాళ్లను కలిగిస్తుంది. ఫాక్స్‌కాన్ దూకుడు:ఈ అడ్డంకులు ఉన్నప్పటికీ ఫాక్స్‌కాన్ ఇప్పటి వరకు భారత్‌లో భారీ పెట్టుబడులతో ముందుకు సాగుతోంది. 30,000 మంది కార్మికులకు ఉపాధి కల్పించేలా భారీ క్యాంపస్‌ను నిర్మిస్తోంది. హైటెక్ తయారీని ఆకర్షించడానికి ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం కింద ప్రోత్సాహకాలను అందిస్తూ భారత ప్రభుత్వం విస్తరణకు చురుకుగా మద్దతు ఇస్తోంది.



# వేగంగా హాస్టళ్ల మూసివేత

బెంగళూరులో పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహాల మూసివేత వేగంగా జరుగుతోంది. నగరంలోని టెక్ కారిడార్లలో వీటిని మరింత ఎక్కువగా క్లోజ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన కఠినమైన కొత్త పౌర నిబంధనలు, టెక్ కంపెనీలు తమ సిబ్బందికి లేఆఫ్స్ ప్రకటిస్తుండడం ఇందుకు ప్రధాన కారణంగా ఉన్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు .బెంగళూరులోని మహదేవపుర, మారతహళ్లి వంటి ప్రాంతాల్లో పీజీలు 25 శాతం వరకు ఆదాయాన్ని కోల్పోతున్నాయి. ప్రతిరోజూ రెండు పీజీలు మూతపడుతున్నాయని సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. ఈ వ్యవహారాన్ని గమనించిన ఇన్వెస్ట్‌మెంట్ అనలిస్ట్ హార్దిక్ జోషి ఈ అంశంపై తన లింక్డ్‌ఇన్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'ఇది వేలాది మందిని ప్రభావితం చేసే నిశ్శబ్ద సంక్షోభం' రాసుకొచ్చారు. గత ఏడాది బీబీఎంపీ చట్టం 2020లోని సెక్షన్ 305 కింద బృహత్ బెంగళూరు మహానగర పాలికె (బీబీఎంపీ) ప్రవేశపెట్టిన పలు నిబంధనలతోనే ఇలా పీజీలు మూతపడుతున్నట్లు కొందరు చెబుతున్నారు. ఈ చట్టంలో కొత్తగా తీసుకొచ్చిన నిబంధనల ప్రకారం.. పీజీ ఆపరేటర్లు ట్రేడ్ లైసెన్సులు పొందాలి. పరిశుభ్రత, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలను పాటించాలి. పీజీలో ఉంటున్న ప్రతి వారికి కనీసం 70 చదరపు అడుగుల నివాస స్థలాన్ని కేటాయించాలి. 40 అడుగుల కంటే తక్కువ ఎత్తులో ఉన్న రోడ్లపై ఉన్న పీజీలను ఇకపై ఆపరేట్ చేయడానికి అనుమతి లేదు. టౌన్ ప్లానింగ్, లైసెన్సింగ్ ఉల్లంఘనలకు సంబంధించి ఒక్క మహదేవపుర జోన్‌లోనే ఏప్రిల్‌లో 100కు పైగా పీజీ కిచెన్లను సీజ్ చేశారు. విస్తృత ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ఆపరేటర్లు అన్ని సాధారణ ప్రాంతాలను కవర్ చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ప్రతి నివాసికి రోజుకు కనీసం 135 లీటర్ల నీటి సరఫరా జరిగేలా చూడాలని, భోజనం వడ్డిస్తే ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు పొందాలని సూచించారు. బెంగళూరు పీజీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి సుఖీ సియో మాట్లాడుతూ నగరంలో 12,000 పీజీలకు గాను 2,500 మాత్రమే అధికారికంగా రిజిస్టర్ అయ్యాయని తెలిపారు. ఇప్పటికీ 10 వేలకు పైగా అనుమతులు లేకుండా అక్రమంగా నడుస్తున్నాయని చెప్పారు. నిబంధనలు పాటించని వారిపై బీబీఎంపీ ఎప్పుడైనా దాడులు నిర్వహించవచ్చని స్పష్టం చేశారు. చాలా టెక్ కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. దాంతో స్థానికంగా పీజీల్లో ఉంటున్నవారు ఖాళీ చేస్తున్నారు. ఇది కూడా ఒకింత పీజీలు తగ్గేందుకు కారణంగా నిలుస్తుంది.

# అఫ్గాన్ నుంచి యూఎస్ దళాలు వైదొలగడం వల్లే ఉగ్రవాదం వ్యాప్తి

**అమెరికా పర్యటనలో పాక్ ఆరోపణలు**

**వాషింగ్టన్(జనంసాక్షి):**ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన భారత అఖిలపక్షం తరహాలో పాక్ కూడా తన విదేశాం గశాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఆధ్వర్యంలో ఓ ఎంపీల బృందాన్ని ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. భుట్టో బృందం ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తోంది. ఈ నేపథ్యంలో ఉగ్రవాదానికి అఫ్గానే కారణమనేలా ఆయన మాట్లాడుతూ.. పరోక్షంగా అగ్రరాజ్యాన్నీ నిందించారు. అమెరికా దళాలు కాబూల్ నిష్క్రమణ సమయంలో అఫ్గాన్‌లో వదిలిపెట్టిన మిలిటరీ ఆయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లాయని ఆయన పేర్కొన్నారు. అమెరికా తయారుచేసిన ఎం117 సాయుధ వాహనాలు, ఎం-17 హెలికాప్టర్లు, ఎం4 అసాల్ట్ తుపాకులు, 2.5 లక్షలకుపైగా రైఫిళ్లు, చీకట్లో వీక్షణకు ఉపయోగించే 18వేల నైట్ విజన్ గాగుల్స్ వంటి అధునాతనమైన ఆయుధాలతో ముష్కరులు దాడులకు పాల్పడుతుండడంతో వారిని ఎదుర్కోవడం తమ దేశంలోని పోలీసులకు పెద్ద సమస్యగా మారిందని అన్నారు. ఆ ఆయుధాలు వారి వద్ద ఉండడం వల్లే ప్రస్తుతం పాక్ ఇబ్బందులు పడుతోందని వ్యాఖ్యానించారు.

# జపాన్‌ను వెనక్కి నెడుతున్నామని సంతృప్తి చెందొద్దు

- **డబ్ల్యూఈఎఫ్ మాజీ ఎండీ క్లౌడే స్మద్జా**




భారత్ జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నందుకు సంతృప్తి చెందొద్దని.. తలసరి ఆదాయం పరంగా జపాన్‌తో పోల్చి చూస్తే భారత్ ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉన్నట్టు ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) మాజీ ఎండీ క్లౌడే స్మద్జా వ్యాఖ్యానించారు. ఐఎంఎఫ్ 2025 ఏప్రిల్ డేటా ప్రకారం భారత్‌లో తలసరి ఆదాయం 2,878 డాలర్లు. జపాన్ తలసరి ఆదాయం 33,956 డాలర్లలో పోల్చి చూస్తే కేవలం 8.5 శాతమే కావడం గమనార్హం. భారత్ తలసరి ఆదాయం కంటే జపాన్‌లో తలసరి ఆదాయం 11.8 రెట్లు అధికంగా ఉన్నట్టు తెలుస్తోంది. 'భారత్ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో నాలుగో స్థానానికి చేరుకోవడం సాధించిన ప్రగతికి సంబంధించి మంచి సంకేతమే. కానీ, ఈ విషయంలో సంతృప్తి చెందడానికి ఎలాంటి కారణం కనిపించడం లేదు' అని పేర్కొన్నారు. ఆర్థికంగా భారత్ కొత్త స్థానానికి చేరుకోవడం అన్నది.. సంస్కరణలను వేగవంతం చేయడానికి.. అభివృద్ధి ఫలాలు కేవలం పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని మధ్యతరగతి వర్గాలకే పరిమితం కాకుండా పౌరులు అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు ప్రేరణ కావాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా సాంకేతిక పోటీలో భారత్ కీలకమైన కూడలిలో ఉన్నట్టు తెలియజేస్తూ.. బిగ్ డేటా పరంగా ఆధిక్యత ప్రదర్శిస్తున్నట్టు స్మద్జా తెలిపారు. ఈ స్థానాన్ని తప్పకుండా కాపాడుకోవడంతోపాటు.. అంతర్జాతీయంగా టెక్నాలజీ, ఆవిష్కరణల్లో అగ్రస్థానానికి చేరుకోవడానికి దీన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

# రిచ్ మరింత 'రిచ్'.. పూర్ మరింత 'పూర్'

**అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ త్వరలో ముందడుగు జపాన్‌ను వెనక్కి నెట్టి నాలుగో స్థానానికి చేరే అవకాశం**

ప్రపంచంలోనే యూఎస్, చైనా, జర్మనీ, జపాన్ తర్వాత ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ దూసుకుపోతోంది. త్వరలో జపాన్‌ను సైతం వెనక్కి నెట్టి నాలుగో స్థానానికి చేరుకుంటోందనే అంచనాలు వెలువడుతున్నాయి. కానీ ప్రజల ఆదాయాలు, వారి సంపద మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. గతంలో ఇటీవల హురున్ ఇండియా దేశంలోని అత్యంత సంపన్నుల జాబితాను విడుదల చేసింది. రూ. 1,000 కోట్ల సంపద కలిగిన వారిని పరిగణనలోకి తీసుకుని దీన్ని రూపొందించారు. దాని ప్రకారం దేశంలోని కుబేరుల సంఖ్య ఏడికేడు పెరుగుతోంది. మొత్తం దేశంలో అత్యధిక సంపన్నుల సంఖ్య 1,539కు పైగానే ఉంది. వీరి వద్ద రూ. 159 లక్షల కోట్ల కంటే ఎక్కువే సంపద మూలుగుతుంది. ఏడాది ప్రాతిపదికన వీరి ఆస్తులు 46 శాతం వృద్ధి చెందుతున్నాయి. ఇలా కొద్ది మంది వద్దే రూ. లక్షల కోట్లు పోగవ్వడం సామాజిక అంశాతికి దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది ఇంటిముందు మురికి కాలువ పారుతుంటే టెక్నికల్‌గా ప్రపంచంలోనే టాప్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ దూసుకుపోతుందని చంకలు చరుచుకోవడం సరికాదని కొందరు అభిప్రాయపడుతున్నారు. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు బ్రిటిష్ కాలంలో కంటే ఇప్పుడు ఎక్కువయ్యాయి. కొన్ని నివేదికల ప్రకారం దేశంలోని ఒక శాతం జనాభా చేతుల్లోకి 40.1 శాతం సంపద మూలుగుతోంది. వివిధ వర్గాల ఆదాయ సంపదల్లో అసమానతలు ఉన్నప్పటికీ,




అందరి వాస్తవ ఆదాయాలు క్రమంగా పెరుగుతున్నాయి. అయితే ప్రజల ఆదాయాలతో పాటే వాటి మధ్య అంతరాలు అధికమవుతున్నాయి. అందుకు 1991లో చేపట్టిన ఆర్థిక సంస్కరణలే కారణమని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వీటిని అమలు చేయకముందు వరకు దేశ జీడీపీ మూడు శాతం వద్దే ఆగిపోయింది. ఈ సంస్కరణల తర్వాత జీడీపీ 6-8 శాతం పెరిగింది. అయినా గరిష్ఠ సంపద తక్కువ మంది చేతుల్లోకే వెళుతుంది. భారత్‌తోపాటు అనేక దేశాల్లో ఈ ఆర్థిక అసమానతలకు సంబంధించిన సమస్యలు ఎక్కువవుతున్నాయి. ఇవి మరింత పెరిగితే సామాజిక అశాంతి నెలకుంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఈ అంతరాలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అత్యంత ధనవంతులపై విధించే పన్నులు పెంచాలని చెబుతున్నారు. కుబేరులకు వారసత్వంగా వచ్చే సంపదపై పన్ను విధించాలంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు, పారిశ్రామికవేత్తలు, ప్రముఖులు.. ఇందుకు సహకరించాలని కోరుతున్నారు. దురదృష్టవశాత్తు పార్టీలకు అతీతంగా ప్రభుత్వాలను పరోక్షంగా నడిపించేది ధనవంతులే. దాంతో చట్ట సభల్లో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ధైర్యం చేయడానికి ప్రజా ప్రతినిధులు సహకరించడం లేదు. కానీ ఆర్థిక అసమానతల వల్ల భవిష్యత్తులో రాబోయే సామాజిక అశాంతిని దృష్టిలో ఉంచుకుని ఈమేరకు పటిష్ట చర్యలు తీసుకోవాల్సి ఉంది. భారతదేశం 2027 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షిస్తుంది. అయితే ఇలా కుబేరుల సంఖ్య పెంచుకుంటూ, వారి సంపదను లెక్కల్లో చూపుతూ ఈ ఘనత సాధించడంలో అర్థం లేదు. సామాజిక శైలి, సమగ్ర జీవన ప్రమాణాల్లో మార్పు వస్తూ సంపద సృష్టించగలితేనే మేలు జరుగుతుంది. ఈమేరకు విధానాలను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉంది. అటువంటి ప్రయత్నాలు చేయకపోతే కొందరి చేతిల్లోనే సంపద చేరి దేశంలో సామాజిక అశాంతి పెరిగే ప్రమాదం ఉంది.

# 28 దేవాలయాల్లో ఘనంగా బోనాల నిర్వహణ

- ఆషాడ మాస బోనాల నిర్వహణపై మంత్రుల సమీక్ష
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు




**హైదరాబాద్, జూన్ 10 (జనం సాక్షి) :** ఆషాఢ మాస బోనాల ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. మొత్తం 28 దేవాలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని మంత్రి కొండా సురేఖ గారు సూచించారు. బోనాల నిర్వహణకు బడ్జెట్ లోటు కూడా లేదని, ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. మరిన్ని నిధులు అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయిస్తామని, ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని వెల్లడించారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇబ్బంది పడ్డారని, ఈసారి అలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని పద్భందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**జూన్ 26న తొలి బోనం**

ఇక ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలి. జూన్ 26న తొలి బోనం గోల్కొండలో ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత బల్కంపేట, ఉజ్జయిని మహంకాళీ, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. రంగం, తొట్టెల ఊరేగింపు కూడా ఉంటుంది. అందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

**పండుగలకు ముందు అన్ని చెక్స్ క్లియర్**

దేవాలయాలకు ఇచ్చే చెక్స్ రెవెన్యూ, ఎండోమెంట్ కోఆర్డినేట్ చేసుకొని పండుగలకు ముందే పూర్తి చేయాలని, అధికారులు ఉద్యోగం లాగ కాకుండా సేవ చేస్తున్నామనే దృక్పథంతో పని చేయాలని మంత్రులు సూచించారు. శాంతి, భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని, అధికారులు ఎక్కడా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో జరిగిన ఈ ఆషాడమాస బోనాల రివ్యూ మీటింగ్‌లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీల చైర్మన్లు, సభ్యులతోనూ సమావేశం కొనసాగింది. ఆలయాల్లో నెలకొన్న సమస్యలపై అందరి అభిప్రాయాలు సేకరిస్తూ బోనాల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసేందుకు మంత్రి కొండా సురేఖ గారు వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సమన్వయ సమీక్షా సమావేశంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డీజీపీ జితేందర్, ఎండోమెంట్ డైరెక్టర్ వెంకట రావు, సిపి సివి ఆనంద్, జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# వానాకాలం వరి సాగు ఆలస్యం చేయవద్దు





- అన్నదాతలకు అధునాతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- ఉపకులపతి జానయ్య, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**ఖానాపురం, జూన్ 10(జనం సాక్షి) :** రైతులకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానం అందించి, వారి సంక్షేమాన్ని కాపాడేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు. ఈ మేరకు ఖానాపూర్ మండలంలోని రైతు వేదిక వద్ద "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, రైతులకు అవగాహన కల్పించారు.

ఉపకులపతి జానయ్య మాట్లాడుతూ, రైతులకు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. 2040 నాటికి రాష్ట్ర వ్యవసాయ సంపదను 250 లక్షల కోట్లకు చేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని, ఎగుమతికి అనువైన వరి రకాలను ఎంచుకోవాలని, నాణ్యమైన విత్తనాలను రైతులే తయారు చేసుకోవాలని సూచించారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు వరి, పప్పు దినుసుల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు వివరించారు. అధిక యూరియా, ఎరువులు, పురుగు మందుల వినియోగం వల్ల నేల, భూగర్భ జలాల కలుషితం అవుతాయని, సమతుల్య వినియోగం అవసరమని హెచ్చరించారు.

జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ, వరి సాగు ఆలస్యం వల్ల అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలతో రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సకాలంలో నాట్లు వేసి, పంట కోతలు, అమ్మకాలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తున్నారని, వీటిని ఆచరణలో పెట్టాలని కోరారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రైతులను ఉద్దేశించి, వానాకాలం, యాసంగి సీజన్లకు అనువైన వరి రకాలను శాస్త్రవేత్తల సూచనల మేరకు సాగు చేయాలని, ప్రకృతి వైపరీత్యాల నుంచి నష్టాలను తగ్గించుకోవాలని సలహా ఇచ్చారు. రసాయన ఎరువులు, పురుగు మందుల అతివినియోగం వల్ల నేల సారం కోల్పోయి, దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**పాకాల సరస్సు నీటి విడుదలకు ఏర్పాట్లు**

రైతుల అభ్యర్థన మేరకు పాకాల సరస్సు నుంచి సాగు నీటిని ముందుగా విడుదల చేయాలని కోరగా, నీటిపారుదల ఇంజనీర్ ఒక టీఎంసీ నీరు నిల్వ ఉందని తెలిపారు. జూలై 1 నుంచి నీటి విడుదలకు సన్నాహాలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**అటవీ మొక్కల సాగు సూచన**

మఖ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త శ్రీధర్, రైతుల ఆర్థిక బలోపేతం కోసం శ్రీగంధం, టేకు, మలబార్ వేప వంటి అటవీ మృక్షలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధ్ర అధకారి కె. అనురాధ, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్ ఉమా రెడ్డి, వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న, నీటిపారుదల ఈఈ, సహాయ వ్యాధ్ర సంచాకకులు కె. దామోదర్ రెడ్డి, కెవికె శాస్తవవవవత రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఖానాపూర్ మండల వ్యాధ్ర అధకారి శ్రీనివాస్, వ్యాధ్ర విస్తేర్ణ అధకారి ఆశదీప్, సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల బారినపడి రైతన్న మోసపోవద్దు

- నకిలీ విత్తనాలు, పురుగు మందులపై విక్రయాలపై సమాచారం ఇవ్వండి
- రైతులను మోసం చేస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తాం : పోలీస్ శాఖ



**ఏటూరు నాగారంజూన్ 10 (జనం సాక్షి):** నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలను అరికట్టేందుకు ఏటూర్ నాగారం పోలీస్ శాఖ కఠిన చర్యలకు సిద్ధమైంది. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు లేదా పురుగు మందులు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని సీఐ అనుముల శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్, ఎస్సై తాజుద్దీన్ హెచ్చరించారు. వానాకాలం సాగు ప్రారంభమైన నేపథ్యంలో, రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ (ఐపీఎస్) మరియు ఏటూర్ నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ (ఐపీఎస్) ఆదేశాల మేరకు, నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘా పటిష్ఠం చేసినట్లు వెల్లడించారు. మంగళవారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారులు, పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాల గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా 100 నంబర్‌కు సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు హామీ ఇచ్చారు. తక్కువ ధరకు లభిస్తున్నాయని నమ్మి నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని రైతులను కోరారు.

ఇటీవల వరంగల్ జిల్లాలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్న రెండు ముఠాలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠాల నుంచి రూ.63.62 లక్షల విలువైన 166 కిలోల నకిలీ విత్తనాలు, 800 లీటర్ల కాలం చెల్లిన గడ్డి మందులు, నకిలీ పురుగు మందుల తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన మాచబోయిన తిరుపతి, గీసుకొండ మండలం ఎల్కుర్తి హవేలీకి చెందిన బైరిరెడ్డి మర్రిరెడ్డి సహా ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఏటూర్ నాగారంలో నిర్వహించిన అవగాహన సదస్సులో సీఐ అనుముల శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్, ఎస్సై తాజుద్దీన్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులను గుర్తించడం, వాటి వల్ల జరిగే నష్టాల గురించి రైతులకు వివరించారు. రైతులు నాణ్యమైన విత్తనాలను ధృవీకరించిన వ్యాపారుల నుంచి మాత్రమే కొనుగోలు చేయాల ని, అనుమానాస్పద విక్రయాలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురా వాలని పోలీసులు కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక గ్రామసభ ద్వారానే జరగాలి: బహుజన సంక్షేమ సంఘం

**శాయంపేట, జూన్ 10 (జనం సాక్షి)** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గ్రామసభ ద్వారా పారదర్శకంగా జరగాలని డిమాండ్ చేస్తూ బహుజన సంక్షేమ సంఘం (బీఎస్ఎస్) ఆధ్వర్యంలో శాయంపేట ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మారపల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ, గ్రామసభ ఆమోదం లేకుండా చాటుమాటుగా లబ్ధిదారుల ఎంపిక జరగడం ప్రజాపాలన స్ఫూర్తికి విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవోని ప్రశ్నించగా, ఈ ఎంపిక ప్రక్రియకు తమకు సంబంధం లేదని, ఇది ప్రభుత్వ నిర్ణయమని అధికారి సమాధానం ఇవ్వడం బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుందని క్రాంతి కుమార్ విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఎస్ఎస్ సభ్యులు ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి, గ్రామసభ ద్వారా పారదర్శక ఎంపిక ప్రక్రియ జరపాలని డిమాండ్ చేశారు. పేదలకు అన్యాయం జరిగితే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలో ఈ నిరసన శాంతియుతంగా ముగిసింది. ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించగా, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్, మారపల్లి విజయ్, మారపల్లి సుధాకర్, మొగ్గం వెంకయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభ ద్వారానే జరగాలని డిమాండ్ చేస్తూ శాయంపేట ఎంపీడీవో కార్యాలయం ముందు బహుజన సంక్షేమ సంఘం నిరసన కార్యక్రమం నిర్వహించింది. బీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మారపల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ, గ్రామసభ ఆమోదం లేకుండా చాటుమాటుగా ఎంపిక జరగడం ప్రజాపాలనకు విరుద్ధమని ఆరోపించారు. పేదలకు న్యాయం చేయాలని, గ్రామసభ ద్వారా పారదర్శక ఎంపిక జరపాలని డిమాండ్ చేశారు. నిరసన శాంతియుతంగా ముగిసి, ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించగా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మొగ్గం సుమన్, మొగ్గం వెంకయ్య పాల్గొన్నారు.

*దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎన్నిక వివాదానికి సంబంధించిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు ముగించింది. గోపీనాథ్ ఎన్నిక చెల్లదంటూ గతంలో వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి.*

## ఉద్యమ నేత కేసీఆర్‌కు నోటీసులు కాంగ్రెస్ కుట్రే

**బిఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



**ఆర్మూర్, జూన్ 10 (జనం సాక్షి):** చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమ యోధుడు కేసీఆర్ కు ఇన్ని వేధింపులా? అని బిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. రాజకీయంగా కేసీఆర్ ను ఎదుర్కొనే దమ్ము లేకనే ఎలాంటి లోపాలు లేని కాళేశ్వరం ప్రాజెక్టు పై విషం కక్కుతూ ఆయనకు నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ కుట్రలో భాగమేనని ఆయన మంగళ వారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. కేసీఆర్‌ను విచారణ కు పిలవడాన్ని తెలంగాణ ప్రజలు బ్లాక్ డేగా పరిగణిస్తున్నారని జీవన్ రెడ్డి తెలిపారు. ఉద్యమ నేత,అభివృద్ధి, సంక్షేమ ప్రధాత కేసీఆర్ తో పెట్టుకున్నోళ్ళు ఎవరైనా మట్టి కొట్టుకుపోతరని ఆయన హెచ్చరించారు. గద్దెనెక్కిన తొలిరోజు నుంచే కక్ష సాధిపుల పర్వానికి తెరలేపిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదన్నారు. తనవి బీజేపీ, టీడీపీ మూలాలని రేవంతే స్వయంగా చెప్పు కున్నారని ఆయన గుర్తు చేశారు. రేవంత్ చదివిన మోడీ,చంద్రబాబు స్కూళ్లకు ఛీటింగ్ తప్ప రేటింగ్ లేదని ఎద్దేవా చేశారు. రేవంత్ కుటిలత్వంపై తెలంగాణ ప్రజల్లో ఆగ్రహ జ్వాలాలు వ్యక్తమవుతున్నాయని ఆయన చెప్పారు. కేసులకు, విచారణలకు భయపడమని,హామీల అమలుకు చివరి వరకు ప్రజల పక్షాన పోరాడుతామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

### రోటా వైరస్ వ్యాక్సిన్ గురించి ఆసుపత్రి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**వరంగల్ ఎంజీఎం, జూన్ 10(జనంసాక్షి):** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన రోటా వైరస్ వ్యాక్సిన్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సూపర్‌వైజర్ అధికారులు, ఫార్మసీ అధికారులు, నర్సింగ్ అధికారులకు శిక్షణ అందించారు. డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ, రోటా వైరస్ వ్యాక్సిన్ నోటి ద్వారా ఇచ్చే టీకా అని, ఒక వాయల్‌లో రెండు డోసులు ఉంటాయని తెలిపారు. ఈ వ్యాక్సిన్‌ను శిశువులకు 6, 10, 14 వారాల వయస్సులో ఇస్తారని వివరించారు. ఈ టీకా తీవ్రమైన విరేచనాలు, వాంతులు, జ్వరం, కడుపు నొప్పి, మూత్ర విసర్జన తగ్గడం, బరువు తగ్గడం వంటి సమస్యలను నివారిస్తుందని పేర్కొన్నారు. వ్యాధి నిరోధక టీకాల నిల్వ మరియు పంపిణీ కోసం రూపొందించిన ఈవిన్ నెట్‌వర్క్ పోర్టల్ గురించి కూడా శిక్షణలో వివరించారు.

## సింగరేణి ఆస్పత్రులలో మందులు లేక ఇబ్బంది పడుతున్న కార్మికులు

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆర్ జి.వన్ బ్రాంచ్ కమిటీ సమావేశం ఆరేపల్లి రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం రక్త మాంసాలను చెమటగా మార్చి ఉద్యోగ విరమణ పొందిన ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులకు రోజువారి బీపీ షుగర్ కు సంబంధించిన మందులు అందించడంలో సింగరేణి యజమాన్యం పూర్తిగా విఫలమైందన్నారు, కార్మికులు ప్రతి సంవత్సరం వేల కోట్ల లాభాలు తెస్తున్న కార్మికుల కనీస అవసరాలు తీర్చడంలో ఆరోగ్యం సంబంధించిన విషయంలో ఇంత నిర్లక్ష్యం ఏంటి అని ప్రశ్నించారు, కార్మికుల కష్టార్జిత సొమ్మును ఈ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ తన సంస్థలో పనిచేసిన కార్మికులకు మందులు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు, దిగిపోయిన కార్మికులకు నెలకు రెండు నెలకు మందులు ఇవ్వాల్సింది పోయి పది పదిహేను రోజులకే మందులు ఇస్తూ రిటైర్డ్ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం మందుల కొరత నివారణ చర్యలు యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని ఈ సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు, సింగరేణి వ్యాప్తంగా మందుల కొరత నివారణ చర్యలు వెంటనే చేపట్టకపోతే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు, ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోట నరహరి రావు, ఆసరి మహేష్, సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, పి శ్రీనివాసరావు, నంది నారాయణ, అన్నబోయిన శంకరన్న, వంగల శివరాం రెడ్డి, జనార్దన్ రెడ్డి, తిప్పారపు రాజు, పెద్దపల్లి శశికిరణ్, శ్రావణ్, వి సాగర్, తదితరులు పాల్గొన్నారు,.



## వెల్ఫేర్ బోర్డు ద్వారానే ప్రమాద బీమా, సంక్షేమ పథకాలు ఇవ్వాలి

- ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రమాద భీమ మాత్రమే ఇస్తుంది
- సంక్షేమ పథకాలు రాక కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుంది
- ఇదివరకు ఉన్న పద్ధతిలోనే ప్రమాద బీమా సంక్షేమ పథకాలు వర్తించాలి
- భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం అధ్యక్షులు చిలువేరు స్వామి

**మంథని, (జనంసాక్షి) :** వెల్ఫేర్ బోర్డు ద్వారా లేబర్ కార్డు పొందిన భవన నిర్మాణ కార్మికులకు అందించే ప్రమాద బీమా సంక్షేమ పథకాలు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలన్న నిర్ణయాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా రామగిరి మండల కార్యాలయంలో మాట్లాడుతూ... వెల్ఫేర్ బోర్డు ద్వారా లేబర్ కార్డు పొందిన కార్మికులకు ప్రమాద బీమా మరియు సంక్షేమ పథకాలు వర్తిస్తాయని అన్నారు. తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా జూన్ 4 న ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు దరఖాస్తు చేసుకోవడానికి ఆహ్వానించింది అన్నారు. ప్రమాద బీమా 8 లక్షలు,శాశ్వత వైకల్యం 5లక్షలు, పాక్షికవైకల్యం 4 లక్షలు, సాధారణ మరణం 2 లక్షలు, ఇవ్వాలని షెడ్యూల్లో పేర్కొన్నారని, అందులో మ్యారేజ్ గిఫ్ట్, మిటర్నిటీ బెనిఫిట్, హాస్పటిలైజేషన్ రిలీఫ్,ఇవ్వలేదన్నారు. దీనివలన కార్మికులకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందకపోవచ్చు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ కంపెనీలు పెట్టే నిబంధనలు కార్మికులకు అర్థం కాక వారు అడిగే సర్టిఫికెట్స్ ఇవ్వలేక కార్మికులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం మరో మారు ఆలోచించి ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలన్న నిర్ణయాన్ని విరమించుకోవాలని, ఇదివరకు ఉన్న పద్ధతిలోనే కార్మికులకు ప్రమాద బీమా మరియు సంక్షేమ పథకాలు అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు, ఎస్కే షరీఫ్, బైరి శంకర్, మల్లేష్, శంకర్, రాజయ్య, రమేష్,చంద్రమౌళి,పాల్గొన్నారు.

# ఇంటీరియల్ డెకరేషన్ పేరుతో కుచ్చుటోపి


**హైదరాబాద్ సిటీ, జూన్ 10(జనంసాక్షి):** ఈమధ్య హైదరాబాద్ లో ఇంటీరియల్ డెకరేషన్ కోసం చాలా ఇష్టపడుతున్నారు. వాళ్ల ఇష్టాలను ఆసరాగా చేసుకుని కొంతమంది కొన్ని కంపెనీలను ఏర్పాటు చేసుకొని ఇంటీరియల్ డెకరేషన్ చేయడానికి ముందుకు వస్తున్నారు. దీనికి ఇంటి ఓనర్ దగ్గర ఒప్పందం కుదుర్చుకుని ముందస్తుగా సగం డబ్బులు నుండి ఇంటీరియల్ డెకరేషన్ చేయడానికి తీసుకొని పని చేయకుండానే కంపెనీలు ఎత్తేస్తున్నారు.

**అసలు విషయం ఏమిటంటే...**


హైదరాబాద్ లోని మోడ్యులర్ క్యూ అనే వెబ్సైట్ వారు కనకదుర్గ ఇంటీరియల్ వారితో జతకలిసి బాలనగర్ లో ఒక ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఇంటీరియర్ డెకరేషన్ చేస్తామని చాలామంది దగ్గర డబ్బులు రూ. లక్షల్లో వసూలు చేశారు. 10 నుండి 20 మంది దగ్గర నుండి సుమారు రూ.50 లక్షల నుండి రూ. 60 లక్షల వరకు డబ్బులు వసూలు చేసినట్టు సమాచారం.

అల్వాల్లో నివసిస్తున్న శిరీష అనే బాధితురాలు 2024లో గుండ్ల పోచమ్మ పల్లెలోని తన ఫ్లాట్ ని ఇంటీరియల్ డెకరేషన్ చేసుకోవడానికి ఆన్లైన్లో అనే మోడ్యులర్ క్యూర పేరుతో ఉన్న జయశ్రీ అనే ఆమెను సంప్రదించారు. ముఖాముఖి గా కలవడానికి బాల నగర్ లోని తమ ప్లాంట్ కి పిలిచారు. తమ వర్క్ కు సంబంధించిన మిషనరీ, ఔట్ పుట్ ఎలా ఉండబోతుందని టూడి,త్రీడి డిజైన్స్ తో చూపించారు. అవి వీరికి నచ్చడంతో ఆ కంపెనీ వారితో ఒప్పందం కుదుర్చుకున్నారు. వారు మెటీరియల్ తెచ్చుకోవడానికి,మ్యాన్ పవర్ కోసం ముందుగానే సగం డబ్బులు రూ. 4.14 లక్షలు తీసుకున్నారు. వీరు అక్టోబర్ 2024 లో కనకదుర్గ ఇంటీరియల్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. అప్పటి నుండి చేస్తామని చెప్పడం తప్ప ఎలాంటి పని చేయకపోవడంతో బాలా నగర్ లోని ప్లాంట్ కు వెళ్లారు. కంపెనీ వారు మా మీద మీకు నమ్మకం లేదని మీకు 2 రోజులలో డబ్బులు తిరిగి ఇస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వకపోగా బాధితుల ఫోన్ లు కూడా ఎత్తడం మానేశారు. తీరా ప్లాంట్ ఉన్న ప్రదేశానికి వెళ్లి కనుక్కోగా ఆ ప్లాంట్ కి రెంట్ కి ఓనర్ ని సంప్రదించగా వారు వారంలో ఖాళీ చేస్తామని చెప్పారని బాధితులకు తెలియజేసారు. తాము మోసపోయామని అర్థం అయిన బాధితులు బాల నగర్ పోలీసు స్టేషన్ లో మోడ్యులర్ క్యూ జయశ్రీ మీద, కనకదుర్గ ఇంటీరియల్ మీద శనివారం ఫిర్యాదు చేశారు.




**బాధితురాలు శిరీష, అల్వాల్...**



నేను సాఫ్ట్వేర్ కంపెనీలో పని చేస్తున్నాను. అల్వాల్ నుండి తినితినక ఈ చివర నుండి గచ్చిబౌలి ఆ చివరకు వెళ్లి ఎంతో కష్టపడి ఇంటి కోసం డబ్బులు కూడబెట్టుకుని గుండ్ల పోచంపల్లిలో ఒక కమ్మునిటీ లో ఒక ఫ్లాట్ కొనుక్కున్నాము. మాకు నచ్చినట్టు ఇంటీరియల్ డెకరేషన్ చేయించడానికి ఎన్నో వెబ్సైట్స్ వెతికాము, ఎంతో మందిని సంప్రదించాం. చాలా మంది మమ్మల్ని సంప్రదించారు, వారి డిజైన్స్ చూపించారు. వారందరితో మోడ్యులర్ క్యూ జయశ్రీ డిజైన్స్ నచ్చడంతో బాల నగర్ లోని వారి ప్లాంట్ కి వెళ్ళాము. అప్పుడు మేము ఒప్పందం కుదుర్చుకున్నాము కానీ ఆనాటి నుండి పని చేయకపోగా మా ఫోన్ కాల్స్ కూడా లిఫ్ట్ చేయడం లేదు. డబ్బులు రిటర్న్ ఇస్తామని ఇప్పటి వరకు తిరిగి ఇవ్వలేదు. ఇప్పుడు ఓనర్ ని కలిస్తే వారు ఖాళీ చేస్తున్నారని చెప్తున్నారు. అందుకే వారి బాలా నగర్ లో కంప్లైంట్ చేసాము. నాలాంటి బాధితులు అందరూ బయటకు రావాలి. పోలీసులు కూడా చాలా బాగా సహకరిస్తున్నారు.

**టి. నరసింహ రాజు, ఎస్‌హెచ్‌వో, బాలా నగర్**

బాధితులు మోడ్యులర్ క్యూ కనకదుర్గ ఇంటీరియల్ వారి మీద ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయమై ఇన్విస్టిగేషన్ చేస్తున్నాము.



# బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్

## 18 మంది సభ్యులతో భారత జట్టు

**టీం ఇండియా ప్రాబబుల్ స్క్వాడ్..**
అభిషేక్ శర్మ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సంజూ శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, అవేష్ ఖాన్, రవి, సింఘ్‌దీప్, అశ్వినీ కుమార్, అశ్వినీ కుమార్.

టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అక్కడ బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత, భారత జట్టు వైట్ బాల్ క్రికెట్‌లోకి తిరిగి వస్తుంది. ఆగస్టులో, నీలిరంగు జెర్సీలో ఉన్న జట్టు బంగ్లాదేశ్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ కోసం పొరుగు దేశంలో పర్యటిస్తుంది. ఈ సమయంలో, భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 3 వన్డేలతోపాటు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడద నుంది. టీ20 సిరీస్‌లో ఎవరికి అవకాశం లభిస్తుందో అందరూ గమనిస్తూ ఉన్నారు.అందువల్ల బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ ముఖ్యమైనది. ఆ తర్వాత, భారత జట్టు ఆసియా కప్ ఆడాల్సి ఉంది. ఇది సెప్టెంబర్‌లో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో, ఆసియా కప్‌నకు సన్నాహాలను పరిగణనలోకి తీసుకుంటే, జస్ప్రీత్ బుమ్రా కూడా బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో చోటు దక్కించుకోవచ్చు. బుమ్రాకు తరచుగా అగ్రశ్రేణి జట్లతో జరిగే మ్యాచ్‌లకు విశ్రాంతి ఇస్తారని తెలిసింది. కానీ, ఆసియా ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుంటే, అతనిని ఖచ్చితంగా పరిశీలిస్తారు. అయితే, ఆసియా కప్ నిర్వహణ ఇంకా సందిగ్ధంలో ఉంది. కానీ, టోర్నమెంట్ జరిగితే బుమ్రా ఆడగలడు. జస్ప్రీత్ బుమ్రాతో పాటు, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ కూడా స్థానం దక్కించుకుంటారు. ఎందుకంటే వారిద్దరూ సీనియర్ ఆటగాళ్ళు. వీరితో పాటు, తిలక్ వర్మ కూడా చోటు దక్కించుకుంటాడు . దీంతో పాటు, యువ ఫాస్ట్ బౌలర్ అశ్విని కుమార్‌కు అవకాశం లభిస్తుంది. తరచుగా ఐపీఎల్‌లో బాగా రాణిస్తున్న ఆటగాళ్లకు మాత్రమే అవకాశం లభిస్తుందనే విషయం తెలిసిందే. ఈ కారణంగా, అశ్విని కూడా చోటు సంపాదించుకోవచ్చు. అతనితో పాటు, కరణ్ శర్మ కూడా అవకాశం పొందవచ్చు. ఐపీఎల్‌లో ఆడే ముంబై ఇండియన్స్ జట్టులో మొత్తం ఆరుగురు ఆటగాళ్ళు వీరే. మిగిలిన ఆటగాళ్ల గురించి చెప్పాలంటే, బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ లో కేఎల్ రాహుల్ కూడా తిరిగి జట్టులోకి రావచ్చు. 2025ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను తిరిగి వస్తాడని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో అతను బ్యాటింగ్‌తో మంచి ఫామ్‌ను ప్రదర్శించాడు. అతను చివరిసారిగా 2022లో ఆడటం కనిపించింది.

# నలుగురు ఆటగాళ్లను వదిలేసిన లక్నో



ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తీవ్రంగా నిరాశపరిచింది. పేలవ ఆటతీరుతో ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది. 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే నమోదు చేసి ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. రూ. 27 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చిన రిషభ్ పంత్ దారుణంగా విఫలమయ్యాడు. అతనితో పాటు ఇతర ఆటగాళ్ల వైఫల్యం లక్నో విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ క్రమంలోనే జట్టు బలహీనతలపు అధిగమించడంపై లక్నో సూపర్ జెయింట్స్ ఫోకస్ పెట్టింది. ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు జట్టుకు భారంగా మారిన ఓ ఐదుగురు ఆటగాళ్లను వదిలేసే అవకాశం ఉంది.లక్నో సూపర్ జెయింట్స్ తమ కెప్టెన్ రిషభ్ పంత్‌నే వేలంలోకి వదిలేసే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రిషభ్ పంత్‌ను రూ. 27 కోట్ల ఆల్‌టైమ్ రికార్డ్ ధరకు కొనుగోలు చేసిన లక్నో సూపర్ జెయింట్స్.. అతనికి సారథ్య బాధ్యతలు కూడా అప్పగించింది. కానీ అతను మాత్రం 14 మ్యాచ్‌ల్లో 24.45 సగటు 133.17 స్ట్రైక్‌రేట్‌తో 269 పరుగులు చేసింది. ఇందులో ఓ సెంచరీతో పాటు హాఫ్ సెంచరీ ఉంది. తమ ఆఖరి మ్యాచ్‌లో పంత్ శతకంతో చెలరేగాడు. కానీ ఈ మ్యాచ్‌లోనూ ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. మరోవైపు కెప్టెన్‌గా కూడా రిషభ్ పంత్ విఫలమయ్యాడు. భారీ ధర నేపథ్యంలో అతన్ని వేలంలోకి వదిలేసి తక్కువ ధరకు మళ్లీ తీసుకునే ప్రయత్నం కూడా చేయవచ్చు.ప్రతిభావంతమైన పేసర్ అని, అత్యంత వేగంతో బౌలింగ్ చేయగలిగే సామర్థ్యం ఉందని మాయంక్ యాదవ్‌కు లక్నో సూపర్ జెయింట్స్ గత మూడు సీజన్లుగా అండగా నిలుస్తోంది. అతను మాత్రం జట్టుకు భారంగానే మారాడు. తరుచూ గాయాల బారిన పడుతూ జట్టుకు దూరమవుతున్నాడు. ఎక్స్‌ట్రా పేస్‌ను రాబట్టే విషయంలో ఎక్స్‌ట్రా ఎఫర్ట్ పెడుతూ గాయాల బారిన పడుతున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 11 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకోగా.. అతను రెండు మ్యాచ్‌లు ఆడి రెండు వికెట్లు మాత్రమే తీసి గాయంతో జట్టుకు దూరమ య్యాడు. తరుచూ గాయాల బారిన పడుతున్న మయాంక్ యాదవ్‌కు వచ్చే సీజన్ ముంగిట లక్నో గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది.ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.7.50 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన డేవిడ్ మిల్లర్ సైతం తీవ్రంగా నిరాశ పరిచాడు. 11 మ్యాచ్‌లు ఆడిన అతను 30.60 సగటుతో 153 పరుగులే చేశాడు.అతని అత్యధిక స్కోర్ 27 పరుగులు మాత్రమే. విధ్వంసకర ఫినిషర్‌గా గుర్తింపు పొందిన మిల్లర్.. ఈ సీజన్‌లో తన బాధ్యతను నిర్వర్తించలేకపోయాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో ఆటగాడిని లక్నో తీసుకో వచ్చు.మాయంక్ యాదవ్ తరహాలోనే తరుచూ గాయల బారిన పడి జట్టుకు దూరమవుతున్న మోహ్‌సిన్ ఖాన్‌ను కూడా లక్నో వదిలేసే అవకాశం ఉంది. రూ. 4 కోట్లకు మోహ్‌సిన్ ఖాన్‌ను తీసుకో గా.. అతను సీజన్ ఆరంభానికి ముందే గాయంతో జట్టుకు దూరమయ్యాడు. దాంతో అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్‌ను జట్టులోకి తీసుకున్నారు. గాయాల బెడద నేపథ్యం లో మోహ్‌సిన్ ఖాన్‌కు కూడా లక్నో ఉద్వాసన పలికే ఛాన్స్ ఉంది.

# నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు



వెస్టిండీస్ విధ్వంసక బ్యాటర్ నికోలస్ పూరన్, 29 ఏళ్ల వయస్సులో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి అభిమానులకు షాకిచ్చాడు. మూడు ఫార్మట్ల నుంచి తప్పుకున్న ఈ వికెట్ కీపర్-బ్యాటర్, ఫ్రాంచైజ్ క్రికెట్‌లో మాత్రం కొనసాగుతానని తెలిపాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ రిటైర్మెంట్ ప్రకటించిన కొద్ది రోజుల్లోనే పూరన్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ఈ నిర్ణయం గురించి పేర్కొన్నాడు. ఈ నిర్ణయం కఠినమైనదని, చాలా ఆలోచనల తర్వాత తీసుకున్నానని వెల్లడించాడు. వెస్టిండీస్ తరఫున 61 వన్డేల్లో 1983 రన్స్, 3 సెంచరీలతో సహా, 106 టీ20ల్లో 2275 రన్స్ సాధించాడు. ఇటీవల ఐపీఎల్ 2025లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున 14 మ్యాచ్‌ల్లో సుమారు 200 స్ట్రైక్ రేట్‌తో 524 రన్స్ చేసి సిక్సర్ల వర్షం కురిపించాడు. వెస్టిండీస్ టీ20 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన పూరన్, ఎనిమిది నెలల తర్వాత జరగనున్న టీ20 ప్రపంచకప్ ముందు రిటైర్మెంట్ ప్రకటించడం జట్టుకు పెద్ద ఎదురుదెబ్బగా చెప్పవచ్చు.

# రుతురాజ్ గైక్వాడ్.. ఫామ్‌ను చాటుతాడా?

ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ మరికొన్ని రోజులు అక్కడే ఉండి కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నాడు. ప్రస్తుతం భారత 'ఏ' జట్టుతో ఉన్న గైక్వాడ్, భారత సీనియర్ జట్టుతో నాలుగు రోజుల మ్యాచ్ ఆడిన అనంతరం యార్క్‌షైర్ జట్టు తరఫున కౌంటీ ఛాంపియన్ షిప్‌లో బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని యార్క్‌షైర్ జట్టు మంగళవారం అధికారికంగా ప్రకటించింది. గైక్వాడ్ ఈ టోర్నమెంట్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడనుండగా, ఆ తర్వాత వన్డే కప్‌లోనూ పాల్గొంటాడు. యార్క్‌షైర్ జట్టు గైక్వాడ్‌ను ప్రశంసిస్తూ, "ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రంజీ ట్రోఫీలో మహారాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఈ పుణే బ్యాటర్ అంతర్జాతీయ క్రికెట్‌లో విజయవంతమైన ఆటగాడు. ఆరు వన్డేలు, 23 టీ20లతో అనుభవం ఉన్న ఈ కుడిచేతి వాటం బ్యాటర్, ఓపెనింగ్ నుంచి నాలుగో స్థానం వరకు ఏ పొజిషన్‌లోనైనా ఆడగల సమర్థుడు" అని తెలిపింది. గైక్వాడ్ కూడా ఈ అవకాశంపై ఉత్సాహంగా స్పందిస్తూ, "ఇంగ్లండ్‌లో క్రికెట్ ఆడడం ఎప్పుడూ ఒక గొప్ప అనుభవం. యార్క్‌షైర్ లాంటి ఇంగ్లండ్‌లో అతిపెద్ద క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించడం ఆనందంగా ఉంది. ఈ సీజన్‌లో కౌంటీ ఛాంపియన్‌షిప్, వన్డే కప్‌లలో కీలక మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ట్రోఫీ గెలవడమే మా లక్ష్యం" అని పేర్కొన్నాడు. జూన్ 13-16 మధ్య భారత సీనియర్ జట్టుతో నాలుగు రోజుల మ్యాచ్ ఆడిన తర్వాత గైక్వాడ్ యార్క్‌షైర్ జట్టులో చేరతాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో బొటనవేలు గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరమైన అతడు, ఇటీవల ఫిట్‌నెస్ సాధించి భారత 'ఏ' జట్టుతో ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికయ్యాడు. గైక్వాడ్ గైబీతపడటంతో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) బాధ్యతలను మళ్లీ ఎంఎస్ ధోనీ చేపట్టాడు. అయితే, సీఎస్కే ఆ సమయంలో ప్లే-ఆఫ్స్ అవకాశాలను కోల్పోయినప్పటికీ, ధోనీ నాయకత్వంలో విజయంతో సీజన్‌ను ముగించింది.



## మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లో
# అరుదైన రనౌట్ సంఘటన



**ముంబై:** మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లో జరిగిన ఒక టీ20 మ్యాచ్‌లో అరుదైన రనౌట్ ఘటన చోటుచేసుకుంది. పునేరి బప్పా, రాయిగడ్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో పునేరి జట్టు వికెట్ కీపర్ సూరజ్ షిండే అద్భుతమైన త్రోతో ఈ ఘటనకు కారణమయ్యాడు. షిండే విసిరిన బంతి స్ట్రైకర్ ఎండ్ వికెట్లను తాకిన తర్వాత నాన్-స్ట్రైకర్ ఎండ్ వికెట్లను కూడా కూల్చింది, దీంతో నాన్-స్ట్రైకర్ బ్యాటర్ అనూహ్య రీతిలో రనౌట్ అయ్యాడు. ఈ సంఘటన రెండో ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో జరిగింది.
మొదట బ్యాటింగ్ చేసిన పునేరి బప్పా 202 రన్స్ సాధించింది. భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాయిగడ్ రాయల్స్‌కు తొలి ఓవర్‌లోనే షాక్ తగిలింది. స్ట్రైకర్ బ్యాటర్ సిద్దేశ్ వీర్ బంతిని ఆన్‌సైడ్‌లో ఆడగా, కీపర్ షిండే ఆ బంతిని అందుకుని స్ట్రైకర్ ఎండ్ వైపు విసిరాడు. ఆ బంతి స్ట్రైకర్ ఎండ్ వికెట్లను తాకి, అక్కడి నుంచి నాన్-స్ట్రైకర్ ఎండ్ వైపు వెళ్లి రెండో వికెట్‌ను కూడా కూల్చింది. స్ట్రైకర్ బ్యాటర్ క్రీజ్‌లోకి చేరుకోగా, నాన్-స్ట్రైకర్ హర్ష్ మోగవీర క్రీజ్‌లో అడుగుపెట్టలేకపోయాడు, దీంతో అతను రనౌట్ అయ్యాడు. ఈ అరుదైన రనౌట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో పునేరి బప్పా 99 రన్స్ తేడాతో విజయం సాధించింది. రనౌట్‌కు కారణమైన సూరజ్ షిండే ఈ మ్యాచ్‌లో 12 బంతుల్లో 40 రన్స్ చేసి రాణించాడు. గతంలో 2022 బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో ఆండ్రూ రస్సెల్ కూడా ఇలాంటి రనౌట్‌కు గురైన సంఘటన ఒకటి జరిగింది. క్రికెట్‌లో బంతి రెండు వైపుల వికెట్లను తాకి రనౌట్ జరగడం చాలా అరుదైన ఘటనగా పరిగణించబడుతుంది.

# అశ్విన్‌కు భారీ ఫైన్

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఆఫ్ స్పిన్నర్ రవి చంద్రన్ అశ్విన్‌కు షాక్ తగిలింది. అంపైర్‌పై కోపం ప్రదర్శించినందుకు అతడికి మ్యాచ్ రిఫరీ భారీ జరిమానా విధించారు. ఏంటీ ఐపీఎల్ టోర్నీ ముగిసింది కదా, మరి ఫైన్ ఎలా పడింది అనుకుంటున్నారా మరి ఇది ఏ మ్యాచ్‌లో జరిగిందంటే అశ్విన్ ప్రస్తుతం 2025 తమిళనాడు ప్రీమియర్ లీగ్ టోర్నీలో ఆధుతు న్నాడు. ఇందులో అశ్విన్ దుండిగల్ డ్రాగన్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. టోర్నీలో భాగంగా సోమవారం దుండిగల్ డ్రాగన్స్ - ఐడ్రీమ్ తిరుప్పూర్ తమిజాన్స్ మధ్య మ్యాచ్ జరిగింది. మ్యాచ్?లో సాయి కిషోర్ బంతిని స్వీప్ ఆడబోయిన అశ్విన్‌ను అంపైర్ ఎల్బీడబ్ల్యూగా ఔటిచ్చాడు.5వ ఓవర్లో ఐదో బంతిని అశ్విన్ ప్యాడల్ స్వీప్ ఆడగా, బాల్ ప్యాడ్లను తాకింది. అశ్విన్ సింగిల్ కోసం పరుగెత్తగా, బౌలర్ అప్పీల్ చేశాడు. ఫీల్డ్ అంపైర్ కృతిక వెంటనే ఔటిచ్చింది. లెగ్ స్టంప్ ఆవల బంతి పిచ్ అయినట్లు రిప్లేలో స్పష్టంగా కనిపించింది. అయితే అశ్విన్, శివమ్ సింగ్ తొలి ఓవర్లోనే రెండు రివ్యూలు వాడేయడంతో, సమీక్ష తీసుకోడానికి ఛాన్స్ లేకుండా పోయింది.దీంతో తనను ఔటివ్వడంతో అశ్విన్‌కు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అంపైర్ వద్ద వాదించినా ఫలితం లేకపోయింది. మైదానాన్ని వీడుతూ సహనం కోల్పోయిన అశ్విన్, బ్యాట్‌ను బలంగా తన ప్యాడ్లపై కొట్టుకున్నాడు. బౌండరీ లైన్ దగ్గరికి రాగానే గ్యాలరీలోకి గ్లోవ్‌ను విసిరికొట్టాడు. అశ్విన్ దురుసు ప్రవర్తనపై టీఎన్‌పీఎల్ తాజాగా చర్యలు తీసుకుంది. మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది. ఇందులో 10 శాతం అంపైర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినందుకు, 20 శాతం పరికరాలు ధ్వంసం చేసినందుకు ఫైన్ పడింది.



# చిన్నస్వామి తొక్కిసలాట ఘటన బాధకారం : రాహుల్ ద్రవిడ్

భారత క్రీడా చరిత్రలో రెండో అతిపెద్ద ప్రమాదంగా నిలిచిన చిన్నస్వామి తొక్కిసలాట ఘటన పై రాహుల్ ద్రవిడ్ హృదయవిదారక స్పందన వ్యక్తం చేశాడు. జూన్ 4, 2025న జరిగిన ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఈ క్రికెట్ లెజెండ్ తెలిపాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన ఈ తొక్కిసలాటను దురదృష్టకరమని పేర్కొన్న ద్రవిడ్, తమ అభిమాన జట్టు విజయ పరేడ్‌ను చూసేందుకు వచ్చిన అభిమానులు ప్రాణాలు కోల్పోవడం తన మనసును బాధిస్తోందని చెప్పాడు. బెంగళూరు క్రీడా ప్రేమికుల నగరంగా పేరుగాంచిన విషయాన్ని ద్రవిడ్ గుర్తుచేస్తూ, అక్కడి ప్రజలు క్రికెట్‌తోపాటు ఫుట్‌బాల్, కబడ్డీ వంటి క్రీడలకు కూడా పెద్ద ఎత్తున మద్దతు ఇస్తారని, ముఖ్యంగా ఆర్సీబీకి విపరీతమైన అభిమానుల ఆదరణ ఉందని పేర్కొన్నాడు. ఈ ఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశాడు.

# ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా పాటించాలి : రిటైడ్ జడ్జి కె లక్ష్మణ్



**చేవెళ్ల,జూన్ 10 (జనంసాక్షి) :** ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రిటైడ్ జడ్జి కె. లక్ష్మణ్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిఫ్ కోర్టు ఆవరుణలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ల ఆద్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ... వాహనదారులు తమ ఇష్టంవచ్చిన నట్లు రోడ్లపై వాహనాలు డ్రైవ్ చేస్తే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్ట పరంగా నేరం అవుతుందన్నారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారులు క్రమ తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. మొత్తం 169 కేసులు పరిష్కరించి రూ.3 లక్షల 78 వేల జరిమానా విదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ సిహెచ్ వెంకటేశం, ఏఎస్ఐ చందర్ నాయక్, ట్రాఫిక్ పోలీస్ లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మనకు మంచి రోజులు వస్తాయి

## పలు అభివృధ్ధి పనులకు ప్రారంభోత్సవాలు : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 10 (జనంసాక్షి) :**
వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు కు మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కకపోవడంతో త్వరలోనే మంచి రోజులు వస్తాయని, మీడియాకు అన్ని వివరాలు అందిస్తానన్నారు. వేములవాడలోని మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో రూ మూడు కోట్ల 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు,మురికి కాలువల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది మాసాల్లోనే వేములవాడ నియోజకవర్గానికి రూ 728 కోట్ల నిధులు తీసుకువచ్చనన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి రెండు కళ్ళ లాంటివని, ఆలయంతోపాటు పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.రాష్ట్ర బడ్జెట్లో వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ 150 కోట్లు కేటాయించారని, మూడో బ్రిడ్జి నిర్మాణ పనులు దసరాకు ప్రారంభమవుతాయన్నారు. మూలవాగు నుండి ఆలయం వరకు రోడ్ల విస్తరణ త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు త్వరలోనే అభివృద్ధి పనుల పై పవర్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేస్తానన్నారు. శృంగేరి పీఠాధిపతి ఆదేశాల మేరకే రాజన్న ఆలయ అభివృద్ధి జరుగుతుందని, పట్టణంలోని ప్రముఖులు అర్చకులు జర్నలిస్టుల సలహాలు సూచనలు తీసుకొని అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు.ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మున్సిపల్ ఏఈ నరసింహ స్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాజేష్,సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం, నాగుల విష్ణు, హైమద్ పాషా పాల్గొన్నారు.

# విషం చిమ్ముతున్న మారియా

**వికారాబాద్ జిల్లా బ్యూరో జూన్ 10 (జనం సాక్షి):**
జనం పైకి విషం చిమ్మిన.. దుర్గంధపూరిత వాసన వెదజల్లిన. పశువుల మాంసం కళేబరాలతో ఆయిల్ ఉత్పత్తి చేసిన. ప్రజారోగ్యం పాడైన అధికారులు అటువైపు చూసిన దాఖలాలు లేవు. పరిశ్రమ యాజమాన్యం మాత్రం దర్జాగా అక్రమంగా ఆయిల్ ఉత్పత్తి చేసి మార్కెట్లోకి విడుదల చేస్తుంది. పరిశ్రమ వెదజల్లే కాలుష్యాన్ని తట్టుకోలేక పోతున్నాము బాబోయ్ దానిని మూసివేయండి అంటూ జనం గగ్గోలు పెట్టిన అధికారులు మాత్రం పెడచెవిన పెట్టారు. జనం ఆందోళన చేస్తే తాత్కాలికంగా కొంతకాలం ఉత్పత్తులు నిలిపివేయడం తప్ప శాశ్వతంగా పరిశ్రమను మూసివేసి ప్రజల ప్రాణాలకు హాని జరగకుండా చర్యలు తీసుకున్న పాపానికి పోలేదు. దీంతో ఊరంతా దండోరా వేసి దండుగా కదిలి మారియను ఎదుర్కోవడానికి సిద్ధమయ్యారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా దోర్నాల గ్రామంలో జరిగింది. ధరూర్ మండలం దోర్నాల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మారియా అనే పరిశ్రమలో అక్రమంగా జంతు కళేబరాలు మాంసంతో ఆయిల్ ఉత్పత్తి చేసి అక్రమంగా తరలిస్తున్నట్లు దోర్నాల గ్రామస్తులు ఆరోపించారు. విపరీతమైన దుర్గంధపూరితమైన వాసన కారణంగా పశువులు బెదురుకోవడం. పొలంలో వ్యవసాయం చేస్తామంటే పనిముట్లతో వాసన భరించలేక ఎద్దులు పరారీ కావడం. చిన్నపిల్లలు వయోవృద్ధులు ఆస్మా ఉన్న వ్యక్తులు తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రి రోగాల బారిన పడడంతో విసుకు చెందిన దోర్నాల గ్రామస్తులు ఊరంతా దండోరా వేసి దండుగా మరియా పరిశ్రమ మూసివేయాలని దండెత్తారు. దీంతో గ్రామములో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మారియా పరిశ్రమకు తరలిస్తున్న ఐదు కళేబరాల లారీలను గ్రామస్తులు పట్టుకున్నారు. మరి కొన్ని లారీలు పరిశ్రమ లోపల ఉన్నాయని సమాచారంతో గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో పోలీసులు వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. గత ఐదు సంవత్సరాల నుంచి మారియా పరిశ్రమ యాజమాన్యం జంతు కళేబరాలతో మాంసంతో ఆయిల్ ఉత్పత్తి చేసి అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కోళ్ల పరిశ్రమల కోసం దాన ఉత్పత్తి చేస్తామని చెప్పి యాజమాన్యం పరిమిషన్ తీసుకుందని కానీ అక్రమంగా కుళ్ళిన కళేబరాలతో ఆయిల్ ఉత్పత్తి చేసి మార్కెట్లో విక్రయిస్తున్నారని గ్రామస్తులు అధికారులకు వివరించారు. వెంటనే పరిశ్రమను మూసివేయాలని లారీలను సీజ్ చేసి యాజమాన్య పై చర్యలు తీసుకోవాలని అంతవరకు తాము ఆందోళన విరమించమని గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించారు.జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి వచ్చి విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కాలుష్య బోర్డు అధికారులు కాలుష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని అప్పటివరకు ప్రజలు సహనంతో పాటించాలని గ్రామస్తులకు ఆర్డిఓ పోలీసులు విజ్ఞప్తి చేశారు. కాలుష్యమండలి నివేదిక ఆధారంగా పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని పరిశ్రమలు సీజ్ చేస్తామని అధికారులు ఖచ్చితమైన హామీ ఇవ్వడంతో ప్రజలు ఆందోళన విరమించారు.



- పశువుల కలే బేరాలను తరలిస్తున్న లారీలను పట్టుకున్న గ్రామస్తులు
- పశువుల మాంసంతో ఆయిల్ ఉత్పత్తి గ్రామస్తుల ఆరోపణ
- దుర్గంధ పూరిత వాసనతో ప్రజల ఇక్కట్లు
- పరిశ్రమను మూసివేయాలని రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు
- దోర్నాలలో ఉద్రిక్త పరిస్థితి
- వికారాబాద్ ఆర్‌డిఓ వాసు చంద్ర విచారణ



జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
11 జూన్ 2025

# పండుగ లేదు.. పబ్బం లేదు



## ఫ్యాక్టరీ పోవాలె.. మా పిల్లలు ఇంటికి రావాలె..


**పెట్టిన అన్ని కేసులు ఎత్తివేయాలి**

**ఏరువాక పండుగను స్వచ్ఛందంగా బహిష్కరించిన పెద్దధన్వాడ**

**పెద్ద ధన్వాడలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేంగా పండుగ పబ్బానికి దూరంగా ఉంటామని తీర్మానించుకున్నాయి. ఇథనాల్ పోరాట వ్యతిరేక కమిటీ నాయకుడు కొంకల నర్సింహులు ఇంట్లో పండుగ జరపుకోవడం లేదని తెలిసి గ్రామస్తులంతా ఐక్యంగా స్పందించారు. రైతు వేదిక సమీపంలో సమావేశమై తాము కూడా సంఘీభావంగా పండుగను జరుపుకోబోమని చుట్టూపక్కల గ్రామాలు ముందుకొచ్చాయి.**

రాజోలి, జూన్ 10 (జనంసాక్షి) :

నేడు రైతుల పండగ ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు విత్తనాలు వేయడం కోసం పంటపొలాలు సిద్ధం చేసుకునే పండగ జరుపుకునే పరిస్థితి కనిపించడం లేదు. తమ పిల్లలు, తమ గ్రామం వారు జైలులో ఉండగా తామెలా ఏరువాక పౌర్ణమి చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది చాలా ఘనంగా చేసుకునేటోళ్లమని, ఈ ఇథనాల్ కంపెనీ వచ్చి తమ బతుకులలో చీకటి నింపుతోందని, తమ గ్రామంలో మూకుమ్మడిగా పండగ చేయరాదని నిర్ణయించుకున్నామని రైతులు అన్నారు. కేసులు ఎత్తివేసి, ఇథనాల్ కంపనీ రద్దు అయ్యేదాకా తమ గ్రామంలో ఎలాంటి పండుగ చేసుకోకూడదని గ్రామ రైతులు అందరూ నిర్ణయించుకున్నారు. జైలు నుంచి విడుదలై వచ్చిన రోజు తమకు పండగని, ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దైన రోజు తమకు అసలైన పండగ అని పేర్కొన్నారు.



జోగులాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడ శివారులో ఇథనాల్ కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో పనులు మొదలు పెట్టగా.. రైతులు, స్థానికులు అడ్డుకుంటూ వచ్చారు. పచ్చని పొలాల మధ్య విషపూరితమైన ఫ్యాక్టరీ ఏర్పాటు చేయొద్దని ఆందోళన చేపట్టారు. 8 నెలలుగా పనులను అడ్డుకుంటూ వచ్చారు. కొన్ని నెలల రాజోళి మండల రైతులతో కిందట జిల్లా అధికారులు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించేందుకు యత్నించారు. కానీ స్థానికులు ముక్తకంఠంతో ఫ్యాక్టరీ వద్దని తేల్చిచెప్పారు. తర్వాత అంపూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల హామీతో ప్రజలు నిరసన విరమించారు. అయితే గత సోమవారం అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా కంపెనీ యాజ మాన్యం వాహనాలను, కంటైనర్లను, ప్రైవేటు సిబ్బందిని, గూండాలను దించడంతో రైతుల ఆగ్రహించిన విషయం తెలిసిందే. ప్రయివేటు సెక్యూరిటీ సిబ్బంది రైతులకు దాడి చేయడంతో ఓ మహిళ గాయపడింది. దీంతో రైతులు ఆగ్రహించి సామాగ్రిని ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అనంతరం 12 మందిపై జైలుకు తరలించారు. 40 మందిపై అక్రమ కేసులు పెట్టారు. ఘటనా స్థలంలోని జనంసాక్షి ఎడిటర్ రెహమాన్‌పైనా కేసు బనాయించారు. ఈ నేపథ్యంలో రైతులు ఈ ఎరువాక పండుగను జరుపుకోబోమని ప్రకటించడం అక్కడి ప్రజల పోరాట పటిమకు నిదర్శనం.

# చర్లపల్లి చెరువు అభివృద్ధికి హైడ్రా సహకారం

**హైడ్రాను కోరిన జైళ్ల విభాగం డైరెక్టర్ జనరల్**




**హైదరాబాద్, జూన్ 10 (జనంసాక్షి) :** చర్లపల్లి జైలు ప్రాంతంలో ఉన్న 58 ఎకరాల చెరువును ఆధునీకీకరించడంతో పాటు సుందరంగా తీర్చిదిద్దడంలో హైడ్రా సహకారం కావాలని జైళ్ల విభాగం డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా కోరారు. ఈ మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ని హైడ్రా కార్యాలయంలో కలిసి చర్లపల్లి జైలు ప్రాంతంలో ఉన్న చెరువు వీడియోలను చూపించారు. నగరంలో చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులు చేస్తున్న హైడ్రాను అభినందించి.. చర్లపల్లి ప్రాంతంలో ఉన్న 58 ఎకరాల చర్లపల్లి చెరువును కూడా అభివృద్ధి చేయడంలో హైడ్రా పూర్తి సహకారం అందించాలని కోరారు. హకీంపేట నుంచి ఆరేడు గొలుసుకట్టు చెరువులతో అనుసంధానమైన ఈ చెరువుకు.. మురుగు నీరు కలవకుండా డైవర్ట్ నాలా ఉందని హైడ్రా ఇంజినీరింగ్ అధికారులు చెప్పారు. చెరువు చుట్టూ దాదాపు 3 కిలోమీటర్ల మేర నడక దారి అందుబాటులోకి వస్తుందని అన్నారు. చుట్టూ పాత్‌వే, మినీ పార్కులు, చెట్లు, సీటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు.. సీసీటీవీ కెమేరాలు ఏర్పాటు చేస్తే అందరికీ వినియోగంలోకి వస్తుందన్నారు. చర్లపల్లి పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు సామాజిక బాధ్యత కింద నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నారని సౌమ్య మిశ్రా చెప్పారు. అప్పటికప్పుడే చెరువు అభివృద్ధి బాధ్యతలను హైడ్రా అధికారులకు కమిషనర్ ఏవీ రంగనాథ్ అప్పగించారు. చెరువును త్వరలోనే సందర్శిస్తామని హామీ ఇచ్చారు. నగరంలో మొదటి విడతగా చేపట్టిన 6 చెరువుల అభివృద్ధికి సంబంధించిన వీడియోలను హైడ్రా కమిషనర్ ఈ సందర్భంగా ప్రదర్శించారు. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ, నాలాలు, ప్రభుత్వ, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూముల పరిరక్షణకు హైడ్రా చేస్తున్న కృషిని సౌమ్య మిశ్రా అభినందించారు. హైడ్రాతో పాటు.. జైళ్ల విభాగం అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

**శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి**

**హైదరాబాద్‌కు పేరు తెచ్చేలి బోనాల నిర్వహణ**

**అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష**




**హైదరాబాద్, జూన్ 10 (జనంసాక్షి) :** నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోమెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి గుర్తింపు తీసుకొచ్చే బోనాల ఉత్సవాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. బోనాల పండుగను ఏ అడ్డంకులు లేకుండా నిర్వహించే దుకు జీహెచ్ఎంసీ, శానిటేషన్, రెవెన్యూ, లైటింగ్, వాటర్ ఫెసిలిటీ–, కంట్రోల్ రూమ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. పోలీసు శాఖ లా అండ్ ఆర్డర్ పరంగా అప్రమత్తంగా ఉండాలి. అన్ని శాఖలతో సమన్వయం పెంచి పండుగ వేళ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అధికారులు తమ బాధ్యతను కేవలం ఉద్యోగంగా కాకుండా, భక్తి భావంతో సేవగా భావించి ప్రతి చర్యను శ్రద్ధగా చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

## కొమ్మినేనికి బిగ్ షాక్

**14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు**

**గుంటూరు, జూన్10 (జనంసాక్షి) :** అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాస్‌కు బిగ్ షాక్ తగిలింది. కొమ్మినేనికి రిమాండ్ విధిస్తూ మంగళగిరి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఉదయం కొమ్మినేనిని పోలీసులు మంగళగిరి కోర్టులో హాజరుపర్చగా.. వాదనలు జరిగాయి. అనంతరం ఆయనకు కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. దీంతో కొమ్మినేని శ్రీనివాస్‌ను గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు. అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావును ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో శ్రీనివాస్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు ముగిసిన తరువాత భారీ బందోబస్తు నడుమ కొమ్మినేని మంగళగిరి కోర్టుకు తరలించారు. ఏపీ రాజధానిపై, రాజధాని మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ సాక్షి ఛానల్‌లో జరిగిన డిబేట్‌పై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు నిరసనలు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదయ్యాయి.

## రాహుల్ ఆశయాలను అనుసరిస్తున్న రేవంత్

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

**హైదరాబాద్, జూన్10 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీలో హామీలు ఉండవని.. పనిచేసే వారికే పదవులు దక్కుతాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అలాగే రాహుల్ విధానాలకు అనుగుణంగా సిఎం రేవంత్ పనితీరు ఉందన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకుని వెళుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. హిమాయత్‌నగర్‌లో రూ.60లక్షలతో రోడ్డు పనులను దానం ప్రారంభించారు. అనంతరం ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 150 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులను ఆయన అందజేశారు.

# 51,868 విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద బీమా


**రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం**

**రికార్డ్ స్థాయిలో డిమాండ్ పెరిగినా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసాం**

**రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలి**

**బ్యాంక్ డైరెక్టర్ గా ఎడ్యుకేషన్ లోన్, కిసాన్ కార్డుల జారీ మధుర ఘట్టం**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న 50,868 మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో ఒప్పందం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ ప్రధానమైనది ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాల గురించి వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి తీసుకున్న ఈ ప్రమాద బీమా పథకం వ్యక్తిగతంగా తనకు బాగా తృప్తిని ఇచ్చిందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు రాత్రి, పగలు అని తేడా లేకుండా శ్రమిస్తారు, ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో నిమగ్నమవుతారు అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకువచ్చాం అన్నారు. విద్యుత్ శాఖ రాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇందనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ అని తెలిపారు. లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులందరికీ కుటుంబాలు ఉంటాయి హోదాలు వేరైనా కుటుంబం విషయానికి వచ్చేసరికి ఒకే రకమైన బంధం అనుబంధం, బాధ్యత ఉంటుందని తెలిపారు. ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తలకిందులవుతుంది గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయి, ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని మనసా, వాచా కోరుకుంటున్నా అనుకోకుండా అలా జరిగితే ఆ కుటుంబాలు తలకిందులయ్యే పరిస్థితులు రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ధైర్యాన్ని ఇవ్వడం కోసం ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఈ పథకాన్ని తీసుకువచ్చాం దీనిద్వారా ఉద్యోగుల్లో మనోధైర్యం పెరుగుతుంది ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుంది ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం మా బాధ్యతగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎస్‌బీఐలో ఖాతా తెరిచిన విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమానే కాకుండా పెళ్లి, విద్యాపరమైన ఆర్థిక సహాయం లోను రుణాలు అందించి చేయూతను ఇవ్వనున్నారని తెలిపారు. శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు. ఈ ఖాతా తెరిచిన ఉద్యోగులు అకౌంట్ లో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ సేవలు వినియోగించుకోవచ్చు, ఏటీఎం కార్డ్, చెక్ బుక్ సేవల పైన ఎటువంటి చార్జెస్ ఉండవని తెలిపారు. సహజ మరణం చెందితే పది లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని, ఉద్యోగితోపాటు నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. ఈనాటి చదువులకు రెగ్యులర్గా జీతాలు వచ్చే వారు కూడా ఆ ఖర్చులు భరించలేని స్థాయిలో ఉన్నాయి అని తెలిపారు. తాజా పథకంలో విద్య, వివాహ లోన్తో ఉద్యోగస్తులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగం నుంచి సీఎండి వరకు వర్తించే ఈ పథకాన్ని తీసుకురావడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి తృప్తినిచ్చే కార్యక్రమం అన్నారు. 2023 తో పోలిస్తే 2025 లో పిక్ డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చింది గతంతో పోలిస్తే 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగిన విద్యుత్ సరఫరా లో చిన్న అంతరాయం లేకుండా రాష్ట్ర విద్యుత్ సిబ్బంది చూసుకున్నారని ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా రకరకాల ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రారంభం అయ్యాయి, రీజినల్ రింగ్ రోడ్డు తో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వివిధ క్లస్టర్లతో ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడి కోసం అంత హైదరాబాద్కు తరలి వస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు కేంద్రంగా మారిందని, తెలంగాణ రైజింగ్ రైజింగ్ అంటూ అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ ఉత్పత్తి పెంచడంతోపాటు కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీని సమకూర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో పనిచేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక విద్యుత్ పాలసీ లేకపోవడంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకబడిపోయామని వివరించారు. ఈ లోటును గుర్తించి ప్రభుత్వం ఏర్పడగానే 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చాం, రాష్ట్రంలోని ఓనర్ లోని వాడుకోవడమే కాకుండా దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నాం 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. ఒకవైపు ఉత్పత్తి పెంచుకుంటూనే సరఫరాలో 75% టార్గెట్ కు చేరుకోగానే సరఫరా వ్యవస్థను అప్డేట్ చేసుకుంటూ ముందుకు పోతున్నామని అందుకే అదనంగా రెండు వేల మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా ఈ వేసవిలో విద్యుత్ సరఫరా జరిగిందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ పథకం ద్వారా విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలు ధైర్యంగా, నమ్మకంగా, భరోసాతో ముందుకు పోతాయన్న విశ్వాసాన్ని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలని సిబ్బంది ఈ లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంధన శాఖ సీఎం డి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి మహిళలపై కు వ్యాఖ్యలు

**సుమోటాగా తీసుకున్న జాతీయ మహిళా కమిషన్**

**మూడ్రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని డిజిపికి ఆదేశం**

**న్యూఢిల్లీ, జూన్10 (జనంసాక్షి) :** అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఎన్‌సీడబ్ల్యూ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు కీలకపాత్ర పోషించారని మహిళా కమిషన్ పేర్కొంది. కృష్ణంరాజు వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా తీసుకుని మహిళా కమిషన్ విచారణకు ఆదేశించింది. అలాగే అసభ్య వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమరావతిని 'వేశ్యల రాజధాని'గా సంబోధించడం అనేది రాజధాని ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన మహిళా రైతులను తీవ్రంగా అవమానించడమేనని జాతీయ మహిళా కమిషన్ పేర్కొంది. ఈ అసహ్యకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలను తీవ్రంగా జాతీయ మహిళా కమిషన్ ఖండిస్తోందని ఛైర్‌పర్సన్ విజయా రహట్కర్ అన్నారు. కాగా మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ప్రధాన నిందితుడైన కృష్ణంరాజు మూడు రోజుల కిందటే విజయవాడలోని తన ఇంటికి తాళం వేసి కుటుంబంతోపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు.






Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370